UNIVERSAL LIBRARY
OU_204399
UNIVERSAL LIBRARY

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ

# పాండవప్రవాసము.

నాటకము.

ఇది

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే
రచింపఁబడినది

మూఁడవకూర్పు 2000 ప్రతులు.

కాకినాడ:
స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1915.

కాపీ రైట్ రిజిష్టర్డు]

[వెల 12 అణాలు.

# ఈనాటకమునందువచ్చు ముఖ్యపాత్రలు.

### I వ యంకము.

1 ద్రోణుఁడు
2 పంచపాండవులు
3 ద్రుపదుఁడు

### II వ యంకము

1 బ్రాహ్మణదంపతులు
2 కుంతీదేవి
3 భీముఁడు
4 బకుఁడు
5 హిడింబ

### III వ యంకము.

1 భటుఁడు
2 ద్రుపదుఁడు
3 పురోహితుఁడు
4 ధృష్టద్యుమ్నుఁడు
5 దుర్యోధనుఁడు
6 దుశ్శాసనుఁడు
7 కర్ణుఁడు
8 శ్రీకృష్ణుఁడు
9 బలరాముఁడు
10 ద్రౌపది
11 పంచపాండవులు
12 కుంతి

### IV వ యంకము.

1 విదురుఁడు
2 పంచపాండవులు
3 ధృతరాష్ట్రుఁడు
4 భీష్ముఁడు
5 ద్రోణుఁడు
6 దుర్యోధనుఁడు
7 దుశ్శాసనుఁడు
8 శకుని
9 కర్ణుఁడు
10 వికర్ణుఁడు
11 ప్రాతిగామి
12 ద్రౌపది

### V వ యంకము.

1 అర్జునుఁడు
2 ఊర్వశి
3 దాసి
4 ఇంద్రుఁడు

### VI వ యంకము.

1 ధౌమ్యులు
2 ద్రౌపది
3 సైంధవుఁడు
4 పంచపాండవులు
5 దాసి

### VII వ యంకము.

1 గాయకుఁడు
2 సైరంధ్రి
3 ఉత్తర
4 బృహన్నల
5 ఉత్తరుఁడు
6 గోపాలకుఁడు
7 భీష్ముఁడు
8 ద్రోణుఁడు
9 కృపుఁడు
10 అశ్వత్థామ
11 కర్ణుఁడు
12 దుర్యోధనుఁడు

### VIII వ యంకము.

1 పంచపాండవులు
2 ఉత్తరుఁడు
3 విరటుఁడు
4 రాయబారి
5 సైరంధ్రి

# ఉపోద్ఘాతము.

—:o:—

ఈ పాండవప్రవాసమునందలి కథ, పాండవుల విద్యాభ్యాసము మొదలుకొని విరాటపర్వము తుట్టతుదవఱకును గల యంశములతో నిమిడియున్నది. పూర్వముద్రణమునందలి తప్పులు గొన్ని యిందు సవరింపఁబడినవి కాని మఱికొన్ని యిందునుం గలవు. వానినెల్లఁ జదువరులు జాగరూకులై సవరించుకొనఁ బ్రార్థితులు. ఇందుఁగల ప్రయోగరహస్యములను దెలిసికొనఁజాలక తప్పుగా దలఁతురేని వారు మా సపాశుపతపాండవాశ్వమేధమును జూచినపిమ్మటఁగాని యట్లుతలఁపకుండుటకుఁ బ్రార్థింపఁబడుచున్నారు. కథాంశములు భిన్నభిన్నములైనను గర్తృలొకరే యగుటచేఁ జాలవఱకుఁ బ్రయోగములొకటేవిధముగా నుండునుగాన నిట్లభ్యర్థించితిమి. పరిశీలకులగు కవులకుఁ బరిశీలకులగు విమర్శకులు దొరకుట బంగారమునకుఁ దావి యబ్బుటవంటిదియని మేమెఱుఁగుదుము. కాని నేటివఱకు మా కాభాగ్యము తటస్థించినదికాదు. కాలమహిమనుబట్టి పండితకవులే కర్మమునెఱుఁగని వారలకు జంకవలసివచ్చుచున్నది, "కాకుదంతాః, అని భట్టోజీదీక్షితులుగారు సిద్ధాంతకౌముదిలో నుదాహరణమీయఁగా దానిం జూచియొకఁడు "దీక్షితులకుఁ దెలుఁగురాదు కాకిదంతాలుగాని కాకుదంతాలేమిటి" అని యాక్షేపించెనఁట? ఇప్పటి మావిమర్శకులెల్ల నిట్టివారుగానే కన్పట్టుచున్నారు. మాపుస్తకములు విమర్శింపక యొకరు మమ్ముదయఁదలఁచి వదలిపెట్టినట్లు పత్రికలో లిఖించుకొన్నారు. ఒకరవనేల? వారు శ్రీకాళ్ళకూరి నారాయణపరబ్రహ్మకవిసార్వభౌములుగారు. లేకున్నచో మాగ్రంథములగతియేమగునో సంశయింపవలసినదే. ఏమందురా? ఇంతకుమున్ను బ్రహ్మశ్రీ పేరి కాశీనాథశాస్త్రులవారొకపరి మాగ్రంథమును విమర్శించిరి. వీ రుభయశాస్త్రపారంగతులు, సాహిత్యచక్రవర్తులు. వారివిమర్శనము తుదకేమైనదో వారేనుడువఁగలరు. పిమ్మటఁ బిఠాపురము దర్బారుకవులు వెంకటరామకృష్ణులు విమర్శించిరి. వారివిమర్శనమేమైనదో మా సపాశుపతపాండవాశ్వమేధమే. తెలుపఁగలదు ఇటీవలమఱియొకరెవరో విమర్శించిరి. పేరెందులకుచ్చరింపవలెను. ఆపేరును నావిమర్శనమేమైనదియుఁ మాతృణీకరమునలనఁ దెలిసికొనఁదగు. ఓదుష్కాలమా! ఇకనైనఁ దిరుపతివేంకటేశ్వరుల గ్రంథములను మంచి విమర్శకులపాలుచేయఁ దలఁచుకోలేదా! వారినేల వృథాయాసము పాలుగావించెదవు. వారిగ్రంథముల నేల పెంచెదవు. "నాదయయున్నచో వర్ణమాత్రానభిజ్ఞాతయగు చాఁకలి పుల్లిగాఁడుగూడ కవిసార్వభౌముఁడగు. తిక్కన భారతమంతయు విమర్శించి తప్పులనగలఁ

డు. కావున నీకు నమస్కారము గావింపవలసినదే'' యనుచున్నావా! కానిమ్ము. అట్లే నీకు నమస్కారము గావించుచున్నాము. అనర్గళకవితాప్రవాహమునం దెచ్చటేని యతి మండూకప్లుతి గావించుట మహాకవులకు సహజప్రమాదమని శ్రీనాథాదికవుల గ్రంథములు పరిశీలించినవారికిఁ దెలియకమానదు. అవియుఁ గవులయజ్ఞానవిలసితములనియు 'నేనుమాత్రమూరకున్నానా దేనికో మున్నువ్రాయుచునేయున్నా'నను సామెతగా మేమును దప్పులు పట్టఁగలిగితిమనియు ననుకొనువారికి మావందనములే ప్రత్యుత్తరములు. అట్టివారికియతియుఁ బ్రాసయుఁ దెలియదనుట యజ్ఞానమో దివ్యజ్ఞానమో పండితులే గ్రహింతురుగాత./ఇందుఁ గలిగిన లేఖకాది ప్రమాదములు సవరించుకొను భారము సదయార్ద్రహృదయులగు మాచదువరులకే వదలుచున్నాము.

ఆర్యులారా!

ఈ పాండవప్రవాసమునకు ట్రైనింగు స్కూల్సు లోయరుక్లాసులకు పఠనీయగ్రంథముగా నిర్ణయింపఁబడినదగుటచేఁ దృతీయవారముద్రాపణభాగ్యము తటస్థించినది. ద్వితీయముద్రణమునందలి లేఖకాదిప్రమాదము లిందునఁ గొన్ని సవరింపఁబడినను బ్రస్తుతమునందు మఱికొన్ని ప్రమాదములుండకమానవు గాన వానిని సహృదయులు మన్నింతురుగాత.

ఇట్లు
శతావధానులు
తిరుపతి వేంకటేశ్వరులు.

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవప్రవాసము.

## తిరుపతివేంకటీయము.

## నాటకము.

### ప్రథమాంకము.

( నాంది )

చ. జయ మెదియిచ్చు నెయ్యది యశంబిడు నేది సుఖంబొసంగు న
న్వయ మభివృద్ధి చెందుటకునై మతి గ్రుద్ధినిగాన మేది దా
నయ మొనగూర్చుఁ బాతకుల కట్టిన శ్రోత్రికులకున్, బ్రశస్త మ
ద్వయ మలభారతంబొసఁగుఁ బంచమవేదము మీ కభీష్టముల్.

[ నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించును ]

సూత్ర— భావా ? ఇటురమ్ము.

మారి— ఇదె వచ్చితిని.

సూత్ర— మొన్నటి వ్యాసపూర్ణిమనాఁడు మన మొనరించిన పూజాపురస్కారములకు నలరి భారతగురువుగారు మనకిడిన యాశీర్వచనమును నీవును వింటివిగా ?

మారి— వినకేమి ? " పాండుపుత్రులంబోలె మీరును దుర్జయులై వెలయుదురుగాక " యని ప్రీతిపూర్వకముగ నాశీర్వదించిరి.

సూత్ర— తిరుపతివేంకటేశ్వరులచే రచింపఁబడిన పాండవప్రవాసముం బ్రదర్శింపవలెంచిన మన కీనాఁడు వారి యాశీర్బలమున వెంగును గొదువ రానేరదు. కావునఁ బాత్రముల నాయత్తపఱుపుము.

మారి— చిత్తము ( నిష్క్రమించును )

సూత్ర— పుణ్యమూర్తులగు నోసభాస్తారులారా !

క. ద్రోణాచార్యుల కెనయగు, జాణని మద్గురువరేణ్యు స్మరియించి కడున్
ప్రాణముగ నతనిశిష్యుల, పాణిమి మీకిప్పుడు ప్రత్యక్షముగ నొనరింతున్.

( నిష్క్రమించును ) ( ప్రస్తావన )

[ అంతట ద్రోణుడును పాండవులును బ్రవేశింతురు ]

ధర్మ—చిత్తము తరువాతి సంగతి సెలవిండు.

ద్రోణు—అట్లైన ఘనమును నగ్నివేశ్యానద్ద సహాధ్యాయులమై చదువుచు నీయశ్వినులం
బోలె మెలంగుచుండ నొక్కనాడు ద్రుపదుండు నన్నుం జూచి,

గీ. "ఏను బాంచాలదేశము నేలునప్పు, డరయ్యపడకు నీగుదాచి మిగిలి యుండి
నన్నుపైనఁ బోలె రాజ్యంపు మాన్యవలను, నొంది నాకుఁ గృతాగతి నొసఁగఁగలయు."
అని ప్రార్థించెను.

భీము—అది యుచితమే కదా ?

గీ. ప్రథమునేలుపుల కడుఁ బూజ్యపముులు, గానివారిఁ మీగినంగి మహానుభావు
లగియు నట్టుండు సహాధ్యాయు లధికమిత్రు, లట్టి మిమ్ముఁ బూజింపుటకన్నఁ గలదె?
తరువాతి సంగతి సెలవిండు.

ద్రోణు—పసిగపడి కొంతకాలమునకు నేను కృపాచార్యుని సోదరిని వివాహంబు చే
సికొని పుత్రోత్పత్తి యందుచున్నదై ధనార్జనంబునకై పరశురాము నీకటమ్మున కరుగుట
యు నయ్యవసరమున.

క. "ధనమెల్లఁ బంచియిచ్చితి, నని యాచకులకు నతనీతల మె
ల్లను గీల్చిన కొసంగియు, నను నేటికిఁ జూడ వచ్చినాఁడవు చెపుమా ?
కానిమ్ము మిగిలినదాని కేమి ? "నా శరీరంబును నస్త్రశస్త్రములును నిప్పటికి నిలిచి
యున్నయవి. ఇందు నీ కిష్టమైనయది పరిగ్రహింపు" మనవుఁడు
సంతసించి శస్త్రాస్త్రమ్ము లభ్యసనముని వలనఁ బరిగ్రహించి బాల్యమిత్రుండగు
ద్రుపదుని పాలికిం బోయితి ;

అర్జు—(తనలో) మహా ! ఇట్టియనఘుఁ డొక్క పోటు నీ విద్యనభ్యసింపలేదు. తాతం
బోలె భార్గవునకుఁ గూడ నుశిష్యుని మొదట్లు కొన్ని విశేషములు గ్రహించి
యున్నాఁడు. (ప్రకాశము) చిత్తము. తరువాత ద్రుపదుండు కండకావరమున
మిమ్ము నెఱుఁగక నిష్ఠురోచితంబగు ధనమత్తతం గనఁజేసెను గాఁ
బోలును.

ద్రోణా—అంతమాత్రముతోఁ జాలించిన నా కింత పట్టుపలయే లేకుండును.

నకు—గురువర్యా! ఇఁక నేమిచేసెను?

ద్రోణా—నన్ను జూచి యేకసక్కెముగా,

గీ. "ఏను మూర్ధాభిషిక్తుఁడ నీవు పేద బాఁపనయ్యవు నన కెట్టు పోఁడు మైత్రి?
సరిసగే! శ్రీమన్తు శ్రీమన్తు యాచకుల లకు, గాంగా, గనఁజేసితివి నీగుణంబు చాలిసె"
అని నన్నవమానించెను.

సహ—(కోపముతో)

చ. ఇరువుర మేము నన్న లొక యిర్వురు నల్వుర మేకమై మునా
సురు లని వడ్డమైన నలగాని సహాయులుఁ గాఁగ నిర్చిరే
దుర్గముఁ జేద్దెంబె ద్రుపదు దోర్బలముల్ హరియించి తెచ్చి యో
గురువర! మీకు దక్షిణగఁ గొంకక యిచ్చెద మింతయేటికిన్.

ధర్మ—గురువర్యా! ఇంతకుమున్న ధార్తరాష్ట్రులు యుద్ధసన్నద్ధులై యరిగిరిగదా నా
గల కతండు సాధ్యుండు గాకుండునా!

ద్రోణా—ధర్మనందనా!

ఉ. ద్రుపదుఁ డహోనిసంభవుఁడు శౌర్యమునందున నాకు దీటుగాఁ
డపరిమితాస్త్రశస్త్రనిచయమ్ములఁ బెద్దయు నారితేరిన
ట్టి పరమశూరుఁ డాతని కడింది మగంటిమి కెవ్వఁడోడఁడు? భూ
మిప? మనయర్జునుం డతని మించఁ దదన్యుల కేలఁ దీఁపఁడే?

అర్జు—(సంతోషముతో) దేశికేంద్రా!

చ. కినిసి ఋపక్కిలన్ నడచఁ గాఁ బవనాత్మజుఁ డగ్రమందున న్
కుల్కన గధసమ్మునన్ రిపులఁ గూల్పఁగ నేను గధమ్ము నెక్కి యా
హవమునఁ బార్షతుం గదిసి ప్రాణముతోడన పట్టితెచ్చి మీ
కవమతిఁ జేసినట్టి ఫల మందఁగ దక్షిణగా నొసంగెదన్.

ధర్మ—అర్జునా!

మ. ధనమున్ రాజ్యము నెందుకిచ్చెఁ? దవకున ద్దైవంబు, పూజ్యుల్ తపో
ధనులున్ మాన్యులు నైన యాచకులకున్ దారిద్ర్యబాధానిగం
జను లౌ పంగులు నంధులౌ జనులకున్ సంగత్షణ శ్రేయమునం
మన కాదే? యొకపొట్ట కేమిటికి నిచ్చు న్మేటిసామ్రాజ్యమున్.

కావున నతం డవశ్యమును దండ్యుం డగుట నట్లొనరింతువుగాక.

భీమ—అన్నా! తక్కినవారిమాటెట్టులైనను,

క. పసనాఁటనుండియును నొ, క్క నిమేషము పాయ కొక్క కాయంబై యుం
డిన మిత్రుఁ బాతుర్రి నిటుచే, సిన దుర్మార్గునికి నింక సిరి యెటు నిలుచున్.

నకు—గురువరా! నాకుఁ దెలియమి నడుగుచున్నాఁడను. క్షమించి యీసందియమును దీర్పుము.

మ. బకముం బోలె స్వకుక్షిరక్షణకునై ప్రాజ్యంబు రాజ్యంబుపూ
ను కఠోరాత్మకునిన్ గృతఘ్ను జడునిన్ దుష్టులు దుష్క్రియుఁ జం
పక "ప్రాణంబులతోడఁ దె" మ్మనుచుఁ బంపం బాడియే? వీఁడు భూ
మికి భారం బగుఁగాదె? యెందుకొఱకో మీరిట్లు భాషించుటల్.

ద్రోణు—నాయనా! ఇతఁ డిప్పు డెట్టివాఁడైనను గ్రమముగాఁ గష్టసుఖము లొంటఁ బట్టి పదవ లోకోపకారి కావచ్చును. కావున మన మితనిం జంపఁదగదు. "లేని దాతకన్న నున్న లోభి మేలుఁ" గని కదా? పెద్దలు చెప్పుదురు.

అర్జు—గురువరా! ఇఁక నాలస్య మెందులకు? పోవుదము పదుండు. (అందఱును బరిక్రమింతురు.)

భీము—(దృష్టినిగిడ్చి) అదిగో కాంపిల్యనగరము. కౌరవసైన్యమెల్ల ద్రుపదుని ధాటికి నోడి యెట్లు వెనుకకు వచ్చుచున్నదో!

అర్జు—(ద్రోణధర్మజులకు నమస్కరించి) మీరు సమీపమ్మున నే యుండి చూచుచుండుఁడు. మేము నల్వురమును జని,

క. మత్తాత్ముఁడైన ద్రుపదుని, నెత్తిఱఁగున నేనిఁ బట్టి యిప్పుడ యిటకున్
దెత్తుము తెచ్చినపై మీ, చిత్తం బెటునచ్చు నట్లు సేయఁగవచ్చున్.

(నలువురు నిష్క్రమింతురు.)

ధర్మ—మహాత్మా! ద్రుపదుం డయోనిజుం డని తాము నుడివితిరిగదా, యెట్టిది యది?

ద్రోణు—మున్నితనితండ్రి యగు పృషతుండు తపంబొనర్చుతఱి నొక్కనాఁ డన్నికటమ్మున మేనక యను నచ్చర కుసుమాపచయంబు సలుపుచున్న నద్దానిం గాంచి పరవశుం డగుటయు, నతనికి ధైర్యంబు నిలువదయ్యె. అమోఘవీర్యుం డగునతని తేజం బిట్లు పరిణమించె.

ధర్మ—(దృష్టినిగిడ్చి) అదిగో! సమర మెట్లు ప్రవర్తిల్లుచున్నదో చిత్తగింపుఁడు.

ద్రోణు—(చూచి) వత్సా! నేను ద్రుపదునిం గూర్చి యేమిచెప్పితిని?

చ. అతఁ డెటువంటివారలను నాహవమందున లెక్కసేయఁ డ
ఘ్రితఘాతవిక్రముండు మనపార్థుపయి న్నిగిడించుచున్న యా

శితశరవర్షమే యతనిచేఁ బచించెను సైనసేమి ని
ర్జితు నొనరించి తెచ్చు మనక్రీడి యకుంఠిత విక్రమమ్మునన్.

(తెరలోఁ బెద్దకలకలము.)

ధర్మ—(విని) గురువరా ! ఏమి యీ హాహారవ మింత విపరీతముగా వినవచ్చుచున్నది ?

ద్రోణు—హాహారవమున కేమున్నది ? దుపదుని యరదముపైకి సింగంబువలె లంఘించి మనయర్జునుం డతని నొడిసి పట్టి తనయరదమునకుఁ గట్టుచున్నాఁడు.

ధర్మ—(చూచి) అతిశీఘ్రగమనమ్మున నిచ్చటికే తీసికొనివచ్చుచున్నాఁడు.

[అంత ద్రుపదసహితముగా నర్జునుఁడు ప్రవేశించును.]

అర్జు—(నమస్కరించి) గురువరా ! ఇదిగో దక్షిణ, పరిగ్రహించి యాశీర్వదింపుఁడు.

ద్రోణు—(ద్రుపదుం జూచి ఎకసక్కెముగా)

ఆ. వె. పేదహాఱుఁ డెవఁడో పెద్దరాజెవ్వఁడో, యిప్పుడైన నీకు నెఱుకపడెనె ?
రాజ్య మేలు టుడిగి రాఁజన్నె ? రిత్తల, మైనమన్కిఁ జూడ నోవరెంద్రె.

ద్రుప—(తలవంచుకొని యూరకుండును)

ద్రోణు—అర్జునా ! ఇతని కీబంధనములు విప్పుము.

అర్జు—చిత్తము. (అట్లొనరించును)

ద్రోణు—ఓయి ! పాంచాలభూపాల !

కం. నినుఁ జంటిపిల్లనికి గో, వు నొసంగద వంచుఁ జూడఁబూనితి నీదౌ
ధనగర్వము నా కిచ్చ్యెడ, నొనరించె నఖండ మైనయోగము కంటే.

సమస్తధర్మవేదియు నఖండ ప్రజ్ఞాధురంధరుండును రాజకులైకభూషణుండును నగు భీష్ముండున్నవాఁ డని యెుతలంగి యిన్నం జూడ వచ్చుట నాతప్పిదమే కాని నీతప్పిద మిందు లేశమును లేదు. ఇఁక నీయిచ్చం జనుము.

ద్రుప—(తనలో) అన్నా ! బ్రాహ్మణపరిభావ మెంతదుర్భర మైనది. వీరల కిట్టికీర్తిపంబులనం గదా ! కలిగె. నేనును నట్టితపం బొనరించి యెట్టులేని నితని జయించి యీయవమానముం బాపుకొందుఁగాక. (నిష్క్రమించును.)

ధర్మ—గురువరా !

తే. గీ. కష్టపడి కట్టి తెప్పించి కడకునింత, వైళమే యాతనిని విడువంగవలెనె
వృద్ధరాజులకేని జూపింపవలదె ?, యింతమెత్తని హృదయ మేమెందుఁ జూడ,

ద్రోణు—తండ్రీ ధర్మనందన !

కం. అవనీసురులకుఁ గోపము, దవులంగాఁ జనదొకటఁ దవిలిన నొకజా
మాధిగఁ బోలె నటుగా, క వివేకపుఁగోప మొందు నతఁ డంత్యజుఁడౌ.

అర్జు—అరుగో, అన్నయ్యయు, గవలును మనసైన్యమ్ములును నిటువచ్చుచున్నవి.
ఇఁక మనము గూడ వారిం గలసికొని పురమ్మున కరుగుదము. (నిష్క్రమింతురు)

గద్య

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బగు పాండవప్రవాసమ్మునఁ
ప్రథమాంకము.

# పాండవప్రవాసము.

## ద్వితీయాంకము.

[అంత నిర్ధనబ్రాహ్మణదంపతులు ప్రవేశింతురు]

భార్య—నాథా! నేనుండఁగా మీ రాయసురుని కాహారం బగుట న్యాయము కాదు. అందులకై నే నరిగెద. నామనవి విని నన్ననుగ్రహింపుఁడు.

భర్త—(విచారముతో)

తే. గీ. అగ్ని సాక్షిగఁ బెండిలి యైనయట్టి, పరమసాధ్విని సంతానవతిని నిన్ను
ననురకాహారముగఁ బంపి యవ్వల నరక, మనుభవించుటకన్న నియ్యదియె మేలు.

భార్య—నాథా! మీ రట్లు సంశయింపవలదు. భార్య సంతానార్థముగా నేర్పడినది. అట్టిఫలము నావలన నిదివఱకే కలిగినది. నన్ను వానికై యర్పించి కొమరునిం గొమార్తెను రక్షించుకొనుఁడు.

భర్త—అకటా! నే నీపలుకులు వినఁజాలను. ఓహో! దైవమా!

గీ. పరుల భక్షించునట్టి దుర్గణుని హిడింబు, సమయఁగాఁజేసెనట కడాశౌర్యధుర్యుఁ
డెవ్వఁడో యొక్కరుఁడు లోకైకవీరుఁ, డతని నివ్వానిఁజంప నీవనుపరాద?

భార్య—ఆహా! ఆమహానుభావునిఁ గన్నతల్లి యెంతపుణ్యాత్మురాలో కదా! ఎల్లకాలము నామె కడుపు చల్లనై వర్ధిల్లుఁగాక.

[బ్రాహ్మణస్త్రీవేషముతోఁ గుంతి ప్రవేశించును]

కుంతి—అమ్మా! మీ రెందులకో యిట్లు విచారించుచున్నారు. వినఁగా వినఁగా మీయాపద తెలియఁగ నాకు స్పష్టపడినది. మీదంపతులుఁగాని మీకొమరుఁడుగాని కొమరితగాని యామ్రుక్కడిరక్కసుని కాహారముగఁ బోనక్కఱలేదు. నాయైదుగురుకొమరులలో నొక్కరుని బంపెద. మీరు స్వస్థతం జెందుఁడు.

భర్త—అక్కటా! ఎంతమాట వినవలసివచ్చినది.

గీ. అన్నవస్త్రమ్ములకు లేక యూఁదఁగుచు, నతిథులై మద్గృహమ్మున నడఁగియున్న
మీకు నపకృతిఁ గల్పించి మేను పెంచి, బ్రతుకుదునె యపకీర్తికి భాజనముగ.

కుంతి—మాకది యపకారంబుకాదు. ఉపకారమే, ఏమంటిరో? నాకొమరుఁడందారక్కసునం జంపి యిహపరంబులఁ బ్రతిష్ఠయుఁ బరమందుఁ బుణ్యమును నార్జించువాఁడే కాని వానిచేఁ జిక్కువాఁడు కాఁడు.

భార్య—అమ్మ నీ విట్లాడెదవేమి? ఈ బకాసురుఁడు సామాన్యుఁడనుకొంటివా? వీని కీ రాజు లెవ్వరును ఎదురింపలేకయే కద ప్రతిదినము నొక్కమానిసిని రెండెనుబోతులను, ఒక బండియన్నమును నియతముగా నిచ్చుట కేర్పఱచుకొనిరి. వీనిం జంప నొరులకు వశముగాదు. ఎవ్వఁడో అఘటోత్కచజనకునివంటి మహానుభావుఁడు పుణ్యము కట్టికొనవలెను.

కుంతి—అట్టివాఁడే నాకొమరుఁడును నొకఁడున్నాఁడు, మీ కది యెఱుఁగరు ఎందులకు? మీ రూరకొనుఁడు. నే నీపని నెఱవేర్పించెదను.

భార్య—అమ్మా! నీకు నిజముగ నాపద రాకుండ నవ్వక్కియున్నచో నట్లొనరింపుము లేనిచో మాకొఱకు నీవు పుత్రశోక మనుభవింపకుము.

కుంతి—నా కట్టియిక్కట్టు లేశము లేదు. వానికిం జని యెడ తెలియఁగక దుఃఖింప మీసంతానము నొదార్పుఁడు లెండు. అదె నాకొమరుఁడు భిక్షాశనంబు గొని వచ్చుచున్నాఁడు నే నతనితోఁ జెప్పి వానిం జంపించెద.

(ఇరువురును నిష్క్రమింతురు)

[అంత భీముఁడు సంకజోలితోఁ బ్రవేశించును]

భీము—(జోలిసంకఁ జూచుకొని తనలో)

. ఆఁకట నాకుం గడు పెంతో కట కటకలఁబడెడు నొకకబళంబే
నీ కాదు భిక్షాపుం గూ, ఛీ కాసంతయును, గొట్టు లిడిన మేగున్!

ఏమో? యీదిన మెక్కడికేగినను లేదనువారే కాని మాధుకరము వైచువారే అరుదు. లాక్షాగృహంబు వెలువడి వచ్చినయది మొదలు నాకుఁ గడుపునిండ నన్నమే లేదు. అక్కడికిని పల్లె ము పేగురమును దెచ్చినయన్నమును నేకరాశిఁ జేసి యందు సగపాలు నాకుఁ బ్రత్యేకము గడువఁ బెట్టుచుండును. ఛీ! ఈ దరిద్రపువృత్తి కన్న నధమవృత్తి వేఱొండు లేదు. (కోపముతోఁ బ్రకాశము) ఔరా! యంధ రాజా! కేవలాంధుఁడవే కాక దుర్గుణాంధుఁడవు గూడ నైతివిగా!

ఉ. కూళతనమ్మునం గొడుకు కోరెడికోర్కెకు సమ్మతించి భూ
పాలుని ధర్మనందను నుపాయముమైఁ బురి వెళ్ళఁగొట్టియుఁ గా
జాలక లక్కయింట నిడి చంపఁగ నగ్గి దగిల్చితే? కటా!
జాలి యొకింత లేద? నరజన్మము నెత్తవె? గొడ్డువాఁడవే.

కుంతి—(సమీపించి తనలో) ఏమో యీవేళ నితఁడు కడుఁగోపముగ నున్నవాఁడు. ఓహో! ఇదియా హేతువు? ఈనాఁడు జోలి నిండుగా నిండలేదు. అక్క-

టా! దైవమా! రాజాధిరాజగు పాండునృపాలునిపుత్త్రుల కట్టియవస్థ కల్పించితివి? (పరికాళము) తండ్రీ! ఎందుకోయి, ఆవృద్ధరాజు నట్లు నిందించుచుంటివి? ఇది యంతయు నాజన్మశత్రుఁడగు నాదుర్యోధనుని దుర్మంత్రమే కాని మఱియొకటి కాదు. నీయన్నను యువరాజుఁగాఁ జేయుటకు సహింపక, కొడుకు సారెసారెకుఁ దనయొద్ద కరుదెంచి విచారింపఁగాఁ దనయావచ్ఛక్తిని జెప్పి చూచి తుదకు మనకు వారణావతము నివాసముగా నేర్పఱచెను. ఆపై జరిగినలాక్షాగృహదాహప్రయత్న మతఁడు లేశమును నెఱుఁగఁడు. ఇది యంతయు సుయోధనునిపన్నుగడ. ఇంతకు విదురుఁడనియొకమహాత్ముం డుండుటంబట్టిగాని మన మాపురంజనుని మాయలోఁ బడి మ్రగ్గినవారమే. పోనిమ్ము తండ్రీ! ఇఁక వారలం దలఁపకుము. మనకు మంచిదినములు రానున్నవని వ్యాసులవారు చెప్పుట వింటివి కదా?

భీము—అమ్మా! నాఁడు నేనొక్కపని చేయవలసినది సుమీ!

మ. కలియన్ గట్టి సుయోధనాదిశతముం గాలాంతకుండో యనం
బలిమి న్నెత్తిని బెట్టి తెచ్చి జతుసద్మంబందు మున్నగ్ని సం
ధిలఁగాఁ జేసి యొకొక్కనిన్ గ్రమముగా దీపించునావహ్నికిం
బలిగా నిచ్చినచో ననున్ జగము సేబా సంచు శ్లాఘింపదే.

కుంతి— తండ్రీ! శాంతింపుము. ఎన్నటికేని యాసుయోధనునికి మంచిబుద్ధి కలుగకపోవునా? కలిగినచో మీరును మీరు నేకముగా నుండకపోదురా?

భీము—తల్లీ! ఎంత వెఱ్ఱిదానవు?

ఉ. పుట్టినబుద్ధి వాని కిఁకఁ బుల్లలతోడను కాని పోదు నీ
దట్టి యమాయకత్వ మొకొ? యించుకయేని యెఱుంగ వక్కటా!
పెట్టఁగఁజేయఁడే విషము, పెద్దనదిం బడఁద్రోయఁ జేయఁడే
బెట్టిదుఁడై విషాహులను బెట్టి ననుం గఱపింపఁ జేయఁడే.

కుంతి—తండ్రీ! పెద్దవారెప్పుడును పెద్దవారలు కారు. సారెసారెకు నదియే తలపోయకుము. ఈమాట వినుమా. మనవలన మఱియొకటి గృహస్థుని కొకయుపకారము కావలసియున్నదఁటోయి.

భీము— (ఆదరముతో) అది యెట్టిదైనను దప్పక చేయవలసినదే.

కం. మనకుఁ దమయిల్లు వాస, మ్మనకిడి బంధుగులకన్న మోమోటమునం
జన నొసఁగినట్టి యుపా, యననిఋణము దీర్చుకొంటె భాగ్యముకలదే.

అదియేదో చెప్పుము.

కుంతి—నీవు కడుం నాఁకొని యున్నవాఁడవు లోనికిరమ్ము. భోజన మొనరింపుమటఁ దెల్పెదను.

భీము—తల్లీ! యేమట్లంటివి? బ్రాహ్మణకార్యముకన్న నాకు భోజన మెక్కుడా? (స్మృతినభినయించి) ఈపట్టణములోని జనులనందఱిని బకాసురుం డను నొక్క ముక్కడిగక్కసుండు బాధించుచున్నవాఁడని వింటిని. వానిబాధ వీరి కేమైనఁ దటస్థింప లేదు కద! అట్లైనచో (కోపముతో)

మ. ఇపుడే పోయి మదాంధు నచ్చెనటి నాహీనుం గఠోరాచారు న
చ్చపలుం గ్రూరు నరాశిఁ బట్టి తుత్రిటిలో సంగ్రామరంగంబున
న్విపులం గూల్చి "మహానుభావుఁ డెవఁ డీవిప్రాగ్రజుం" డంచు నా
యుపకారమ్మును బౌరు లెన్నుకొనఁగా నుత్సాహినై వచ్చెదన్.

కుంతి—తండ్రీ! వానినే నీవు వధింప వలసినది. వానినిమిత్తము పిండివంటలు మొదలైనవి లోన వండుచున్నారు. తృప్తిగా నవి భుజియించి మఱియుం బొమ్ము.

భీము—అట్లనే యొనర్చెదను (కోపముతో) ఓరీ! ఏకచక్రపురసరోవరకూర్మ బకబక!

ఉ. దేవుఁ డొసంగునంగములఁ దెల్విమెయిం బని చేసి యక్కఁగా
జీవనమున్ బొనర్పక కుచేష్టుఁడవై మదమెక్కి యూరికే
జీవుల బాధపెట్టెదవ? ఛీ! చెడుసోమరిపోఁత? నీ కిదే
చావు తటస్థ మయ్యె నిఁక సాగవు నాయెడ నీప్రతాపముల్.

(అని తల్లితో నిష్క్రమించును) (బకుఁడు ప్రవేశించును)

బకుఁడు—(పరికించి) ఓహో! ఏమి యీనాఁ డింతప్రొద్దయినను నాకాహారము వచ్చినదికాదు? (కోపముతో) ఔరా! పౌరుల కింత యేమఱుపాటా? సరే వీరల నెల్ల నొక్కదినమే భక్షింతుఁ గాక!

తే. గీ. ఒక్కమానిసియును దున్న లొక్క రెండు, బండెడన్నము నాకొక్క పంటిక్రింది
కైన నచ్చునె? పోనిమ్మటంచునొప్పు, కొన్న నదిగూడఁ గ్రమముగానున్నదయ్యొ.

ఓరీ! ఏకచక్రపురవాసులారా!

శా. చేతస్సాకరయి యింతస్వల్పమున కాసించెన్ బకం డంచు మీ
చేతమ్ముల్ దలపోయఁ బోలు నవురా? జీమూతసంఘాత ని
ర్ఘాతవ్రాతకఠోర నస్మోఱుఁగరే? కాలంబు దాపయ్యెనే?
గోతం గూలితి రేదురంత్యుఁ డిటు మీకు న్గాసె దుర్బోధముల్?

ఔరా? విరుద్ధము, ఏమీ పోగదు? భ్రుకుటివిక్షేపమాత్రవిత్రస్తీకృతత్రియంబకుం డగు బకుండే మా యీ మతికి భాజనమయ్యెఁగా! (యోజించి) ఈతప్పు నాకరుణది కాని మీదికాదు.

ఉ. ఏడుచుచున్నవార లిటు లేకముఖంబుగ వచ్చియుండు మో
మోడి యనుగ్రహించుటవియు దోసఁగయ్యెనె? నేను వాఁకటన్
వ్రాఁడుచునుండ మీరలు సమగ్రముగా భుజియించివచ్చి న
న్నూడఁగ వేఁడుకయ్యెనె? నృసూదనుఁ డీబకుఁ డం చెఱుఁగరే.

ఇంతకు మీరేమిచేసినరు! కలియుగం బాసన్నమవుటచే మీకిట్టి దుర్బుద్ధులు పుట్టుచున్నవి. కానిచో,

ఉ. ఎప్పటినుండి నాకు బలి యిట్లిడుచుండిరి నేఁడె పుట్టెనే?
తప్పునె యింతమాత్రమున, దానవజాతి యటన్న నింతగా
నెప్పుడు నెల్లిదం బగుట నిప్పటి కేవినలేదు నేఁటికి
న్నప్పుడఁగూడి క్రొత్తలగు మున్నరికంబులు మీకుఁ జొప్పడెన్.

(చెవియొగ్గి) ఏగో ధ్వని వినవచ్చుచున్నది (చూచి) బండియాలెం బొడకట్టుచున్నది. (కొంచెము నడచి)అవును నానిమిత్తమై వచ్చెడి యన్నపుబండియే, కానిమ్ము నేఁడింతటితో శాంతింపను. ఈయాలస్యమునకుం దగిన ప్రాయశ్చిత్తము చేసితీరెదను. (దృష్టినిగిడ్చి) ఏమిరా! బండి నక్కడనే నిల్పి యూరకున్నావు? ఈయాలస్యమునకుఁ గారణము నీవా? పురజనులా? (తనలో) వీఁడెవఁడో బెల్లము గొట్టిన రాయివలె నెందులకును సమాధానము చెప్పఁడు (కొండొక నడచి చూచి) కడుఁ బొగరుఁబోతుగాఁ దోఁచుచున్నాఁడు! బండిలోఁ గూర్చుండి యందుఁ గల భక్ష్యములన్నియుఁ దినుచున్నాఁడు. ఏమో కాని యీదినమంతయు మార్పుగానే కనపట్టుచున్నది. (ప్రకాశము) ఓరీ! తిండిపోతా! నన్నెఱుఁగుదువురా? నాకై తెచ్చిన పదార్థము లుచ్ఛిష్టములు చేయుచుంటివా? ఇదిగోఁ జచ్చితివి.

(తెరలో)

ఈపదార్థములు నేను దినుటవలన నీకొకనష్టములేదు. ఏమంటివా? నేనుఁగూడ నీకాహారమగువాఁడనే కదా?

బకు—(తనలో) ఓహో! వీఁడెవఁడో పురజనుల ప్రేరణచే నాతోఁ బోరవచ్చినవాఁడు కాని నా కాహారార్థమై వచ్చినవాఁడు కాఁడు, అట్టివాఁడే కాకున్న నీధైర్యమె

క్కడిదీ? ఏమీ? ఈకంఠధ్వని! కడు గంభీరముగా నున్నదే? కానీ వీనిం జంపలేక పోదునా? (పరికాశము) ఓరీ! కపటాత్మా! నీచందంబు నేను గుర్తించితిని. నీవు నన్ను జయింపవచ్చితివిగా? అట్లయిన బండిదిగి యిటురమ్ము.

క. భీమున్నను యమపురికిం, బోవిడలం గొట్టి దేహమును రక్తముతోఁ
బ్రేవులతో నిమిషములో, నావంతయు మిగులకుండ నాహారింతున్.

భీము—(ప్రవేశించి)

తే. గీ. కొంగవలె దొంగతిండిని గోరనేల? తులువ? జీవింపరాదె? యేవలననైన
బుద్ధిగలిగెద వేనియుఁ బొమ్ము విడుతుఁ, గానిచో నేఁడు బంపింతుఁ గాలుపురికి.

బకు—ఓరీ! వదరుఁబోతా! "గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించిన" దన్నట్లు నాకు నీవు ధర్మపన్నములు గూడఁ జెప్పఁబూనితివిగా? అవును చెప్పకేమి?

ఉ. చూచినతోడనే కదిసి సున్నముగా నలుగంగఁగొట్టి లో
వైచుట మానినందు కిటువచ్చుచునున్నవి చిల్కపల్కు లో
రీ! చిరకాలభుక్తమగు నీబలి మాన్పఁగ నీవకాదు కా
నీ చతురాననప్రముఖులేనియుఁ జాలుదురా? దురాత్మకా.

దీనికేమిగాని నిన్నుం జూచిన నాకుఁ బరమానందం బగుచున్నది. ఏమంటివా? నేను బుట్టి బుద్ధిరెఱింగినది మొదలిప్పటికీమాత్రము ధైర్యముగా నాతో మాటలాడినవానిఁ జూడలేదు. అందులకే నిన్నింతవఱకు పేక్షించితిని. ఇఁక నుపేక్షింపను.

భీము—ఓరీ! మూర్ఖాగ్రేసరుఁడా! ఈప్రగల్భము లేమిగాని నే నొక్కటి చెప్పెద నాలింపుము.

ఉ. నీవలెనే పొగర్మిగిలి నిక్కి సమున్ జెనకంగ వచ్చె నాఁ
డావనిలో హిడింబుఁ డను నామిషఖాది, తృటిన్ వధించి దు
ర్భావుని వాని నయ్యమపురంబున కంపితి వానికన్నమున్
జీవగలాఁడవే? యతని చెల్లెలి నేనియుఁ బోలనేర్తువే.

(అంత హిడింబ ప్రవేశించును)

హిడిం—(నమస్కరించి) ఆర్యపుత్రా! జయము, జయము. ఇతఁడు మీ రంత చులుకనగాఁ జూడఁదగినవాఁడు కాఁడు. మాయన్నయు, నితఁడును, వీనితమ్ముండు కిమ్మీరుండును, జరాసంధుఁడును, కీచకుఁడును, దుర్యోధన దుశ్శాసనాదులును, నించుమించుగ సమానులు. కాని యిందులో నొక్కఁడొక్కరిచే మృతినొందునో

తక్కినవారందఱును నాయనచేతనే చత్తురని వినియుంటిని. కావున మీ కితఁడు సుకరముగనే జయింపఁబడఁగినవాఁడు కాఁడమ్మను.

బకు—ఓసీ! పరమదుర్మార్గురాలా! కామమోహితవై యన్నం జంపించి యీ నగాధముం గట్టుకొని యింతం బోక వీనికి సంతతిం గూడఁ గని రాక్షసకులమున కపకీర్తి తెచ్చితివే? ఛీ! నీ మొగము చూడఁగూడదు దూరముగాఁ బొమ్ము. నీవు చూచుచుండఁగనే నీమగనిం జంపుదును. చూడుము. (భీమునివంకఁ దిరిగి) ఓరీ! నరపశువా! హిడింబుం జంపితినని గర్వించుచుంటివిగా? అది నీ ప్రయోజకత్వముగాదు వినుము.

తే. గీ. తనదు చెల్లెలు నిన్నుఁ గోరినకతమునఁ, దాని మేల్మిక్కిలిగ నెదఁదలఁచు కతన
నిన్నుఁ జంపఁగ లేఁడాయె నీచ! కాక, యున్న నీ వేడ? మా హిడింబన్న యేడ?

భీము—(తనలో) ఓహో! సమయమునకు నాప్రియురాలు కూడ నాకు సహాయురాలుగ వచ్చినదే! (స్మృతినభినయించి) అవును నాఁడు "నన్నెప్పుడు మీరు దలఁచిన నప్పుడే వత్తు" ననికదా? చెప్పినది. ఈమె యిదివఱకనేకపర్యాయములు వచ్చి యుపకారము చేసెను. (ప్రకాశముగా) దేవీ! నీవు కడు సత్యసంధురాలవు. నీవొనరించిన యుపకారమును మాతల్లి తఱుమఁగఁ దలంచుచునే యుండును. నేనిద్దురాత్ముని వధియించుదనుక నీవిక్కడనే యుండి చూచుచుండుము.

బకు—(నవ్వి) ఓరీ! మానవాధమా! ఎట్టి చూచుటయే కాదురా! నీవంటి యసమర్థుఁడగు నరాధముఁడను గాకపోఁ బట్టిగాని లేనిచో నిన్నిఁక వధియింపనే గలదురా

ఉ. ఎందఱిఁ జంపె నీయతివ, యెందఱిరక్తము గ్రోలె మున్ను, దా
నెందఱిక్రొవ్వు మ్రింగె మఱి యెందఱిమాంసము లారగించె నేఁ
డందఱు మాదృశుల్ శిరము లక్కట! యొక్కట వంచుకొంగ ని
న్నుం దగులొంది యన్యాయమునున్ జెడఁగొట్టెను దానునున్ జెడెన్.

(హిడింబదిక్కు) ఓసీ! తెలివితక్కువదానా! జరిగినదేమో జరిగినది యిప్పుడేని నామాటవిని బుద్ధి తెచ్చుకొని వీనింజంపి నీయున్నతు వచ్చిన యపప్రతిష్ఠను బోఁగొట్టుకొనుము. నీకు వచ్చినభయము లేదు. నేను బైనుండి చూచుచుండెదను.

శా. వీనిం జంపిన "భర్తయొవ్వఁ" డనుమన్ వీక్షింపఁగాఁ బోకు మీ
వీ నీచుక్ వరియించుటే మొదటితప్పీపాటికేనిక్ మృతుం
గా నుంకింపమి గొప్పతప్పిటు మొదల్ గావింపు మావైని నే
నే నిన్నున్ వరియింతు దానవకులం బేలింతు నీచేతనే.

భీము—(కోపముతో నొకచేత దవుడలును నొకచేతఁ గంఠమును నొక్కి) ఓరీ! వాచాటా? ఏమని పేలితివి? ఇదుగోఁ జచ్చితివిరా. (గెంటుకొనిపోవును)

(తెరలో)

బకు—ఓరీ! నరాధమా! ఈగుద్దు కాచుకొనుము.

హిడిం—అక్కటా! నాధుని కంఠగుద్దు తగిలినది! (చూచి) అయ్యో! మూర్ఛిల్లినట్లున్నాడే! (పరికించి) లేచు లేచి యేమో అనుచున్నాఁడు. (తనలో)

తే. గీ. నీకును హిడింబునకుఁ గలనేర్పుతారతమ్యముల్ జూడఁగామదిఁదలఁచియొక్క
గుద్దు నవకాశమిచ్చితిఁ గూరక? నీచ? యింకఁజూతుము నీబ్రదుకేమియగునో?

హిడిం—మరల బకుఁ డేమో యనుచున్నాఁడు. (తెరలో)

ఓరీ! వాచాటా! పృథాగర్భటోపా! క్రిందఁబడ్డను మీఁదివాఁడనే యనుచుంటివిగా? ఇదిగో, ఈసారి యీకాలితాఁకుతోఁ గూలెదవులే.

హిడిం—(సంతోషముతో) బలే! నాథా! మంచిపని చేయుచున్నావు. అట్లనే రెండు కాళ్ళను బట్టుకొని త్రిప్పుచుఁ దీసికొని పోయి యాసాలవృక్ష స్కంధమునఁ బెట్టి తల పగులఁ గొట్టుదువుగాక. (తెరలో)

ఉ. కన్నుల నేకచక్రపురి కేరి ముదంబుధి మున్గుఁగాక దా
దవ్వుల నున్న నీభటులు దైన్యము గొందురు గాక మీఁద నిం
కెన్నఁడు నీబలెం జగము నేగ్యక పోయెడుఁగాక యెత్తైనఁ
దెవ్విన తాటిపండువలె నీతల త్రెళ్ళెడుఁ గాక దుర్మతీ.

హిడిం—(సంతోషముతో) ఔరా! గుణాత్మా! నన్ను నరాని మాట లనినందులకుం దగిన ఫలము నందితివి. ఇఁక నెంతసేపు భూమిపయిం బడి గింజుకొనెదవు. ఈపాటికిఁ జావుము. (తనలో) జయలక్ష్మీపరిష్కృతుఁ డగు నాథుని నికటమ్మునకుఁ జని స్వతుంగ్రాలింగనమ్మున సమ్మానించెదంగాక. (నిష్క్రమించును.)

గద్య

ఇది శ్రీ... తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బగు పాండవప్రవాసమ్మునఁ
ద్వితీయాంకము.

# పాండవప్రవాసము.

## తృతీయాంకము.

(అంత భటుఁడు ప్రవేశించును.)

భటు—(తనలో) నాకుఁ బ్రభువుగా రాజ్ఞయిచ్చినచొప్పున నాసనములన్నియుఁ దారతమ్య వివశతగా నలవరించితిని. మత్స్యయంత్రమిదివఱకే సంసిద్ధమై యున్నది. రాజకుమారు లందఱును వచ్చెడివేళ కావచ్చినది. కావున ద్వరగాఁ బోయి యీయుదంతమును మహారాజుగారికి మనవిచేసిన వారే వచ్చి వీరల గౌరవింతురు. (నిష్క్రమించును.) (ఇది ప్రవేశకము)

(అంత ద్రుపదుఁడు పురోహితునితోఁ బ్రవేశించును.)

ద్రుప—గురువరా! ధ్రువముగాఁ బాండవులు కుశలముగా నున్నారనియే కదా? మీరు సెలవిచ్చితిరి.

పురో—ఆ? ఇంకను సంశయము గూడనా? నేను జ్యోతిషముచేఁ జూచుటయే కాదుక్కి పిదపఁ గొందఱివలనఁ గూడ నీసంగతిని వింటిని.

ద్రుప—ఏమని వింటిరి?

పురో—వినుట కేమున్నది? విదురుఁడు దుర్యోధనుని దురభిప్రాయ మెఱిఁగి రహస్యముగా నొక ఖనకునిఁ బంపి యాలాక్షాగృహమ్మునఁ బాండవులకుఁ దక్క నితరులకెఱుఁగరాకుండ నొక పెద్దబిలము త్రవ్వింపఁజేసె ననియు భీముఁడు పురంజనుఁడింక నెప్పుడో నిప్పంటింప వలెనని యనుకొనుచుండ ముందుగానే వానికిఁ దెలియకుండఁ దా నగ్గిదగిల్చి సోదరులను దల్లిని దీసికొని యాబిలముత్రోవను వెలువడి రనియుఁ బురంజనుండును మఱియొక నిషాదవనితయును దానికొమరు లేగురును నందుంబడి చచ్చిరనియు వింటిని.

ద్రుప—కపటియగు పురంజనుని మాట కేమిగాని నిరపరాధులగు నిషాదులు చచ్చుట కదు శోచనీయము.

పురో—అదియును విచార్యము గాదు. ఆనిషాది పాండవుల గుట్టును బురంజనునికిఁ దెల్పుచుఁ బుష్పఫలాదు లర్పించు మిషచేఁ గుంతీమహాదేవి యొద్దకు వచ్చుచుఁ బోవు

మండెడి దుర్మార్గులు. నాఁటిరాత్రి మద్యపానవశమ్మున నాయింటి పంచం బడి సుతసహితముగా నిద్రించుటం జేసి బ్రతికినందె.

ద్రుప—అట్లయిన నదియును నిట్లు కాఁదగినదే! మహాత్మా! ఇంతవిస్పష్టముగాఁ మీఁకీ యుదంత మెట్లు తెలిసినది?

పురో—అఖిలము తెలిసిన ఖనికునిభార్య పుట్టినిల్లును నా పెద్దకుమారుని యత్తవారియూరును నొకటే యగుటచేఁ గ్రమముగ స్త్రీలవలన నియ్యది తెలిసినది. దానికి దథ్యముగాఁ బ్రశ్నశాస్త్రముగూడ వారందఱు సుఖులైయున్నట్లు సూచించినది.

ద్రుప—పాపము! ధృతరాష్ట్రుఁడు వీరలకుఁ గ్రమముగాఁ బారలౌకికక్రియలు గూడ నెఱవేర్చినాఁడఁట సుండీ.

పురో—అవునఁట ఆయనకేమి తెలియును? విదురుఁ డెఱిఁగియును జెప్పుటకు నలనువడమి నూరకొనియుండును. (యోజించి) పోనిండు దీనివలనఁ బాండవులకుఁ గీడాపరిహారము కావచ్చును.

ద్రుప—ఇంతకును నాదుర్యోధనుని దుర్యోగ్యత కారణము. ఇప్పటికి వృద్ధరాజుమాత్రము తమ్ముని కొమరులయందుఁ దన కొమరులకన్నను నెక్కుడుదయ గలిగి యున్నాఁడనియే చెప్పికొందురు.

పురో—అదియును మనము నమ్మఁదగినది కాదు. (విని) అదుగో రాజకుమారాగమన సూచకమగు మంగళధ్వనులు వినవచ్చుచున్నవి. మనము వారల నెదుర్కొనవలయును. (పరిక్రమింతురు.)

(అంత సుయోధన దుశ్శాసనకర్ణులును కృష్ణబలరాములును బ్రవేశింతురు.)

పురో—అయ్యా! దయచేసి యీ యాసనముల నధిష్ఠింపుఁడు.

(అందఱును యథోచితంబుగాఁ గూర్చుందురు)

ద్రుప—(దృష్టి నిగిడ్చి) ఎవరువార్య? అరుగో! మఱికొందఱు రాజపుత్రులు వచ్చుచున్నారు. వారలనందఱిని యథోచితపీఠమ్ముల నలంకరింపఁజేయుఁడు.

పురో—అట్లనే యొనర్చెదను. (నిష్క్రమించును)

ద్రుప—(మఱియొకదిక్కు చూచి) ఎవరురా? అక్కడ.

భటు—(ప్రవేశించి) జయము జయము. ఆజ్ఞాపింపుఁడు.

ద్రుప—బ్రాహ్మణపరివారులనేకు లీయుత్సవముఁ జూడ నేతెంచుచున్నారు. వారలనందఱి నుచితరీతి గౌరవించుటకై మన ధృష్టద్యుమ్నునితో మాయాజ్ఞఁ దెల్పుము.

భటు—చిత్తము (నిష్క్రమించును.) (ధృష్టద్యుమ్నుఁడు ప్రవేశించును.)

ధృష్ట—తండ్రీ! ఎల్లరును యథోచితస్థానములం గూరుచుండిరి, పురోహితులగ్నిని వేల్చుచున్నారు. ద్రౌపదియును. సఖీసమేతయై యాలవచ్చియున్నయది. ఇఁకఁ గర్తవ్యము వీరలతో నివేదించెదను.

ద్రుప.—ఆలస్యమెందులకు ? నివేదింపుము.

ధృష్ట—ఓధానుష్కశేఖరులారా!

ఉ. ఆమె మదీయసోదరి సమగ్రగుణాకర సర్వలక్షణ
శ్రీమహనీయ యాధనువు చేకొని యే ద్విజు మత్స్యయంత్రమిం
దీమహితుండు దా నఱకు నేనుశరమ్ముల నాతని న్ఘన
ప్రేమమునవ్వరించు, వివరించితి నున్నయథార్థమంతయున్.

తే.గీ. కన్యకాలాభ మొక్కండె కాదుసుండు, ఎక్కుడు యశంబుగల్గు మీకింతకలన
సాధనువు మాకు నొక్కమహాత్ముకతన, దొరకె నది యెక్కువెట్టుటే దుర్లభంబు.

దుర్యో—(అపవారించి కర్ణునితో) సఖా దానిని నీ వెక్కువెట్టి యాసుందరాంగిని వరింపుము.

కర్ణు—(అనాకర్ణితముగా) చెలికాఁడా! అటు చూచితివా?

క. కని కొందఱు దరిదరిగాఁ, జని కొందఱు ముట్టికొని వెస న్గొందఱునుం
గొనముబిగలాగి కొందఱు, వెనుకకుఁ జనుచున్నవారు పృథ్వీశసుతుల్.

దుర్యో—మిత్రమా! వీరలవలన నేమగును?

క. ఆలలన యాతలోదరి, యాలలితవిలాస రూపమహాభాగ్యశ్రీ
లీలావతార చెలి నీ, పాలగు నిక్కముగ నెఱుఁగఁబడియె నాకున్

దుశ్శా—అన్నా! నీవనినట్లే కాని యాశిశుపాలుని సంరంభము చూడుము.

బల—(కోపముతో తనలో)

క. ఓరోరిమూర్ఖ ! నీదోర్బాగము నీ వెఱుఁగలేక చాపమ్మునఁ గేల్
పూరించితి వేమారును, న్నారిన్దగిలింపలేమి నాకెఱుక సుమీ?

కృష్ణ—అన్నా ! మినపగింజంత మిగిలి పోయినను గాని లేనిచో నితఁడు కృతకృత్యుఁడే యగును జూమీ!

బల—తమ్ముఁడా ! ఒకవేళ వీఁ డెక్కువెట్టునే యనుకొందము ; అంతతో నేమగును?

కం. అంబరమునందుఁ గలమత్స్యంబున్ దగనేయుట వలయు నయ్యది సామా
న్యంబే? యిల్లలికినమా, త్రం బండువయగునె? యదియుఁ దగమే? తఃకుజ

కృష్ణ—! అదిగో జరాసంధుఁడు తనయావచ్ఛక్తియు వినియోగించు చున్నాఁడు (పెదవివిఱిచి) పాపము! ఇతనికిని యామాత్రము కడమ యైనది.

దుర్యో—సఖా! ఎందులకీయాలస్యము? నీకుఁదక్క నొండొరుల కయ్యది సాధ్యము కాదు,

కర్ణ—అదిగో శల్యుఁడు రంగస్థలమున కవతరించుచున్నాఁడు

దుర్యో—ఎవ రవతరించినను నొకటే మన మెఱుఁగని శల్యుఁడా? యేమి.

కర్ణ—ఓహో! ఇతఁడును దుద కొక పెసరగింజంతలోఁ దేలిపోయినాఁడు (తనలో) నాకును నియ్యది పరాభవస్థానమే యగునా? కాదు (పరికించి) యాదవులెవ్వరును నా వంకకే చూచుచున్నారు కారణమేమొ? కృష్ణబలరాములే మిన్నకున్నప్పుడు మనకు సాధ్యమగునా? యని సంశయించిరి కాబోలును, ఇంతియ కాదు కృష్ణుఁడు వారల కెందులకో? యించుక సంజ్ఞకూడ చేసినట్లున్నది, (యోజించి) కృష్ణుఁ డూరకొనుటకు హేతువేమో? (బింకముగా) ఇది కృష్ణునకును గిష్ణునకును సాధ్యమయ్యెడిది కాదు (నడుముగట్టుకొని నిష్క్రమించును.)

దుర్యో—(సంతోషముతో) సఖా! ఇఁక) తిలప్రమాణము మాత్రమే కొదవ. పట్టువదలకుము.

ధృష్ట—(ఆత్రముతో) ఔరా! తుదకీ సూతసుతునికి నా చెల్లెలి నీవలసి రాదు గదా! (సంతోషముతో) ఆ! ఇక్కడికీయిక్కట్టు దప్పినది, వీఁడును విముఖుఁడైనాఁడు.

బల—తమ్ముఁడా! నీవూరకొంటివేమి?

తే.గీ. మత్స్యయంత్రముఁ దెగఁగొట్టి మఱి రాజ, కన్యకను లక్షణను లోకమాన్య చరితఁ
గైకొనినయట్టి నీకులక్ష్యంబె? యిదియు, నెందులకుమిన్నకుంటివో యెఱుఁగఁ జెప్పుము?

కృష్ణ—(రహస్యముగా)

కం. కనుఁగొంటివె? యావిప్రుల, ననఘుల నవ్వారియంద రైదుగురును బాం
డునృపాత్మజు లున్నా రర్జునుఁ డీయంత్రమ్ము నేయు నుదతి వరించున్.

(అంత బ్రాహ్మణవేషముతో నర్జునుఁడు ప్రవేశించును!)

(అందఱును నొకరిమొగము లొకరు చూచుకొందురు.)

బల—(సంతోషముతో) పాండవు లింకను గుశలముగా నున్నారా? (చూచివిచారముతో)

కం. ధృతరాష్ట్రకొడుకులు దుష్కృతులు ప్రయోగించినట్టి మాయలకున్ ద
ప్పితిరే? యక్కట! యీక్రియ, క్షితినుగ వేషములు విధి లిఖించెనె? మీకున్.

అరు—(తనలో) పూజ్యులగు కృష్ణబలరాములెట్లు మాచుచున్నారో? వీరుగుర్తించినట్లు

న్నది, (నలుదెసలగనుఁగొని) ఇంకెవ్వరును నన్ను గుర్తించినట్లులేదు (ధనువున్నచోటి కేఁగ జనును)

ద్రుప—(పరికించి)

చ. వెడఁద యురమ్ము, మూఁపు లన వీనుల కంటుచునున్న నద్దిరే ?
పడికెఁడు కాను. నేత్రములు పెద్దవి, తక్కినలక్షణంబులుం
గడురమణీయముల్ ద్విజుఁడనం దరమే? యితనింజగమ్ములో
క్కఁడయి యేలఁగాఁ దగఁడె? కట్టెఁడి నాఁ జనదే? విధాతృనిన్
కాన యితని నేనెప్పుడో యొకపరి చూచినట్లున్నాఁడను.

ధృష్ట—(ఆశ్చర్యముతో)

తే.గీ. వేదపాఠుం డితం డేడఁ బెద్దపెద్ద, చతురులఁ బరాభవించునీచాప మేడ
నంచుమనుకొంటి నితఁడదియశ్రమమున, నెక్కువెట్టెనునిఁకయంత్రి మేయనున్న

దుర్యో—(ఆశ్చర్యముతో) ఏమీ యీబ్రాహ్మణవటుని చాతుర్యము

కం. చిరపరిచిత మగుచాపము, కరణిన్ శ్రమమింతలేక కైకొని గొనమున్
సరిచేసి కూర్చి యంత్రము, నఱుకుచునున్నాఁడు వాఁడి నారాచములన్.

దుశ్శా—(ఆశ్చర్యముతో) అన్నా!

తే.గీ. సూతపుత్రునియంతటిశూరవరుని, కలవిగానట్టి యీకృత్య మలఁతిగా స
మర్థనమొనర్చనీవిప్రుఁడహహా! యెవఁడో, యెవరిశిష్యుఁడో? తలిదండ్రులెవ్వరొక్కొ.

దుర్యో— దీని కింతవిచార మేల? బ్రాహ్మణులలో మాత్రము శూరాగ్రేసరులు లేరా?

తే.గీ. పరశురాముని లోకైకగురుని వినమె? యతనిశిష్యుండె కద! తాత యఖిలజేత
ఇంతయెందుకు ? మనగురువెవ్వరమ్మ, హాత్మకొమరుఁడశ్వత్థామకన్య వీఁడె!

ద్రుప—(చూచి) యంత్రము నఱికి యీవిప్రార్భకుండు చాపధారియై యిక్కడికేవచ్చు
చున్నాఁడు. (అర్జునుఁడు ప్రవేశించును)

ద్రౌప—(ప్రవేశించి సిగ్గుతోఁ బుష్పమాల యతని కంఠమున వైచినును.)

ద్రుప—(విచారముతో)

క. పాండవమధ్యమునకు నా, ఖండలతనుజాతునకును గన్నియనిడఁగా,
గొండాడితినదకఁ గార్ముక, పండితునకు నీయవలసె బ్రాహ్మణున కయో!

అయినను నీవిషయ మింకను బరికింపవలసియున్నది, కాని పరిశీలించి చేయవలసినదిలేశ
మును గానరాదు.

దుశ్శా—(జనాంతికముగా) అన్నా ! చూచితివా? యీరాజు మనకందఱికిని నెట్టియ
సమాన మొనర్చెనో? కావున నితని కిప్పట్టునఁ దగినశాస్తి యొనరింప వలెను.

దుర్యో—అవును; అట్లవశ్యమును జరుగఁదగినదే? (ప్రకాశముగా) ఓయీ! పాంచాల
భూపాల?

ఉ. ఇచ్చితి కూఁతు, "యంత్రమును నేసె" నటంచొక పాఱువానికిం
గొచ్చెముచేసి, శూరులగు భూవరు లూరక పోవ నేర్తురె ?
వచ్చినతోవ వెంబడిని, వచ్చిరె ! క్రొవ్వునఁ దమ్ముకొంటె వీ
ముచ్చట, నీకు నిక్కటిన ముప్పు ఘటింపకమాన దెమ్మెయిన్.

కర్ణు—(ప్రవేశించి)

కం. అవిప్రపటునిలోపం. బా వంతయు లేదు మాకు నవమానంబు
న్నీవొనరించితి, విందుల, కేపగ నుత్తరము చెప్పి దేర్పడఁ గలయున్.

ధృష్ట—ఓయి: సూతపుత్రా! నేనొక్కటి చెప్పెద వినుము.

ఉ. కట్టినమత్స్యయంత్రమును గాఁడఁగ నేసినవానికే కదా?
పట్టనొసంగు నీనృపుఁడు, పార్థివు లేమిటి కల్గఁ గానలే ?
దిట్టతనంబు గల్గుటకుఁ దల్వియుఁ జేటయుఁ గల్గియుక్తికిం
బట్టగు పట్టునన్వలయుఁ బట్టును బంతిము శూరభావముల్.

తే. గీ. ఊగ కేగుద్దు లాడుట యుక్తిగాదు, పార్థివులకిచ్చెద మటంచుఁ బల్కె నామె
నింత యేందుకు? యంత్రము వేసితేని, నీక యీయమె రాజవా? నీవు చెపుము?

కర్ణు—(తనలో) అక్కటా ! వీఁడు నన్ను మఱియు నవమానించినాడే.

కృష్ణ—చిన్నవాడైనను మంచి యుక్తిగాఁ జెప్పినాఁడు

ఉ. పిద్దియ చూచి యిప్పనితి పెండిలి యాడెడుఁగాని "యన్నాతుం
బద్ద" యటన్నయంశ మిట నేర్పడ లే దొకయించుకైన, లెం
డద్దముగట్టినట్లు కనవావిషయంబున లేనిపోనియీ
సుద్దులు పెద్దలౌనృపులు చూచిన నవ్వుదు రింతయేటికిన్.

దుర్యో—(గర్వముతో) వాసుదేవా? యేమి నీవిట్లు చెప్పుచున్నావు?

తే. గీ. కార్ముకపుఁగృత్య మిద్యోషఁ గలదుగాన, నదియు రాజులకే విధియగును గాన
రాజులే యర్హులనెడి యర్థమ్ము వచ్చు, యోగ్యతను జూపకుండుట యుక్తమగునె?

దుశ్శా— సంశయమేమి?

ఉ. పాఱుఁడు యంత్రమేసె నని పట్టి నొసంగుట ధర్మమౌనె? సెం
పాఱెడి యగ్రహారములొ? యంతికునున్ బయిపెద్దభూములో?
చీరలొ మాడలో? ధనమొ? నేలువులో? యొసఁగంగరాదె? యే
ధారుణిఁ గల్గు? నిట్టిపని, తప్పపను ల్సహియింత్రు టొప్పనే?

బల—(కొంచెము కోపముతో) దుశ్శాసనా! నీవు చిన్నవాడవు, ఇందు వివాద్యాంశము లేశమును లేదు. ఊరకొనుము.

క. ఎందఱురాజులు విప్రుల, కొండఁగ కన్యలనీయ? రిదియొకతప్పా?
తందగపడు టుచితంబే, గందరగోళంబు మానికదలుఁడు నృపతుల్.

కర్ణ—(తనలో) ఈదుష్టపదుని నిష్పట్టున నెట్లేని యవమానించి తీరవలయును. ఇందుల కుపాయ మేమో? (యోచించి) ఇట్లగుగాక (ప్రకాశము) బ్రాహ్మణులకుఁ జాతుర్వర్ణ్యవివాహ మనుండుటచే నితఁ డీయనుఁ జ్చ్బను నతండు పరిగ్రహింపను వచ్చును, గాని యింకొక విశేషము మాత్రమున్నది. బ్రాహ్మణుఁడు క్రమముగా నాలుగుజాతుల కన్యలను బెండ్లి యాడవచ్చును గాని మొట్టమొదట నే క్షత్రియకన్యకం గొనదగదు, అట్టివాని కితఁడు వర్ణాశ్రమ ధర్మములను జక్కఁగాఁ బాలింపఁదగురాజ యయ్యును నెట్లిచ్చుచున్నాఁడు? కావున నవశ్యమును నితఁడు దండ్యుఁడ యగుటంజేసి మేమితనిని విడువము.

భీమ—(బ్రాహ్మణవేషముతోఁ బ్రవేశించి కోపముతో) విడువరేమి? విడువక చేసెడిదేమో? చేయుఁడు—(తెరలో)

శూరాగ్రేసరులగు నో బ్రాహ్మణవటువులారా మీరు వెనుదీయవలదు మీతోపాటు మేము సంసిద్ధులమైయున్నారము. మీకు నవ్విన భయములేదు.

క. శపియింతుము మంత్రమ్ములు, జపియింతుము వలసెనేని జంపన్ జాలన్
గృపణులము కాము నిక్కము. దపమంతయు ధారవోయఁదలఁచితి మిందున్.

ఓరీ! పేరిశాస్త్రీ? నీవు పోయి పరశురాముని బిల్చుకొనిరా. ఔరా? పాపాసధానీ? నీవరిగి మనద్రోణాచార్యులను కృపాచార్యులను అశ్వత్థామను దీసికొనిరమ్ము. ఈరాజు లేమిచేసెదరో చూడవలెను.

అర్జు—(చేయెత్తి) ఓతపోధనులగుబ్రాహ్మణాగ్రేసరులారా? మీరేమియుఁ జేయనక్కఱ లేదు. మిన్నక చూచుచుండుఁడు.

దుర్యో—(నవ్వుచు) తమ్ముఁడా? యీవిప్రు లెల్లనంగవస్త్రమ్ములు జారికొమ్ముల కట్లు ముడివైచి నిలుచున్నారో? చూడుము.

కర్ణ — కార్ముకవిద్యానిపుణుండ నగుదునో విప్రనందనా? నేనొక్కటి చెప్పెద నాలింపుము.

ఉ. పుట్టిననాఁట నుండియును భూసురకోటికిఁ గేలు మోడ్చుచు నె
ప్పట్టున వారితోడను వివాద మొనర్చుట కిచ్చగింప నీ
కెట్టుల నేని జేపడియె నీస్పృహకన్నియ. దానికేమి? మా
పట్టినపట్టు మిమ్ములను బట్టదు పార్థుఁడు రూపుమాపెడున్.

కం. శూరు లగురాజవరులకుఁ, బాఱులతోఁ గలహ మన్నఁ బక పక నగరే?
ధారుణిప్రజ లెల్లరు మీ, రీ రమణిం దీసికొంచు నేగఁగ నిచ్చున్.

ద్రుప — (తనలో) ఓహో! యీ సూతాధముఁడు వృథాగాఁ గలహముం బెంచుచున్నాఁడు. వీనిఁబట్టి దుర్యోధనాదులును వారిం బట్టి తక్కిన రాజమండలమును దిగకమానరు.

ధృష్ట — (ఎకసక్కెముగా) ఓయీ? సూతపుత్రా? ఉత్తమక్షత్రియునకుఁ బ్రాహ్మణులతో యుద్ధము తగకుండును నేమో? కాని సామాన్య నృపతులకును నీవంటి సూతవంశజులకును నిట్టి విచార ముండదు. కదా!

ఉ. మంచియుఁ జెడ్డయున్ దెలియుమానిసి “కియ్యది యుక్తమిద్ది గా”
దంచు విచారణంబు, దురహంకృతిశాలికి మంచిచెడ్డ లెం
చెంచఁగనున్నవే? యెటులనేని వృథాకలహమ్ము పెంచి తా
వంచనసేయఁబూని యట వంచన గాంచుటయే స్వభావమా.

భీమ — (ఎకసక్కెముగా) ఓయీ సూతాధమా!

తే॥ గీ॥ పూని నీచేత సజ్యంబు గానిధనువు, లీలఁ గొనియంత విప్రమేసె నిశ్చాలకుండు
“ఇతనితోఁ బోరలే” అని యెవ్వ రెఱుఁగ, రేగు మూరక నవ్వెద రెల్లవారు.

అర్జు — నీవు బ్రాహ్మణులతోఁ బోరవేమో కాని మేము క్షత్రియులతోఁ గాని తదన్యులతోఁ గాని పోరుట కభ్యంతరము లేదు.

ఉ. ఎంతటి జ్ఞానశూన్యుఁడవొ యిట్టి కుయుక్తులు పన్నుచుంటివా
యింతినిఁ గొన్నవానిపయి నెవ్వని కేనియుఁ గోపముండు నా
యింతిని గన్నవానిపయి నేటికిఁ? గోప మొకింత చెప్పుమీ
పంతము గల్గెనేని ననుఁ బట్టుము కొట్టుము నెట్టుమీ సతిన్.

ఆ. వె. ఇంత తెలివితక్కు వెందు నేఁ గనలేదు, ద్రుపదుఁ డెవరు? నాకు నృపుఁడనొకని
నింతమంది మీగ లేక మై వధియింప, నూరకేను జూచుచుండవలెనె?

ద్రుప — (తనలో) ఇతని ధైర్యస్థైర్యాదికము చూచిన బొత్తిగా బ్రాహ్మణుఁడని లేశముగాఁ గానరాకున్నది. (యోజించి) ఏమో! అట్లనుకొనుటయు వలనుపడదు; పరశురాముఁడు లేఁడా? ద్రోణాదులు లేరా?

కర్ణు—(ఏకపక్కముగా) నా తెలివితక్కువను జూతువు గాని రంగమున కవతరింపుము. ముందు నీతుళ్లడఁగించియే పిదప జామాతృబాహుబలావలంబనోద్భూత గర్వాన్వ దుండగు నీద్రుపదునియు భగినీపతి పరిపక్షితపరాక్రమజనితదుర్గర్వనిమ్నుఁడగు ధృష్టద్యుమ్నునియుఁ బొగరణఁగించెద. (కర్ణార్జునులు నిష్క్రమింతురు.)

భీము—(దుర్యోధనుని దిక్కై యొక్క పక్కముగా) అదిగో పాపము! మీతమ్ములందఱును మా బ్రాహ్మణుని ధాటికి నోడి పాఱుచున్నారు. మీరు చూచి యూరకొనుచున్నారేమి ?

దుర్యో, దుశ్శా—(తమలో) ఏమి యీపాఱుని పొగరు? (చూచి) ఇదిగో మేము వచ్చుచున్నాము. నిలువుము. నిలువుము. (నిష్క్రమింతురు)

భీము—(చూచి తనలో) తమ్ముఁడును కర్ణుఁడును తుల్యముగాఁ బోరాడుచున్నారు. కృపాశ్వత్థామలూరక చూచుచున్నారు. కర్ణుండు కొంచెము తీసిపోవుచున్నాఁడు, పోకేమి ? మన మెఱుఁగని కర్ణుఁడా? (ఆశ్చర్యముతో) ఔరా! వీరియవివేకము, ఇప్పటికేని తమ్మునింగుఱితింప లేరు. (కోపముతో) లక్కయింటఁ జచ్చితిమనియే కాఁబోలును వీరలదృఢనిశ్చయము. అదిగో దుర్యోధనాదులు గూడఁ గర్ణునికి బాసటయై తమ్మునిపైకి ఉఱుకుచున్నారు కానిమ్ము వీరలపొగరు నేనణంచవలెను (నిష్క్రమించును)

ద్రుప—కుమారా! చూచితివా? రణ మెట్లు పరిఢవిల్లుచున్నదో. వీరలెవరో బ్రాహ్మణవేషము ధరించిన హరిహరులవలె నున్నారు. (మఱియొక దిక్కు చూచి) అదిగో బ్రాహ్మణులందఱును నొకపెట్టునఁ గురుబలముపైకి నుఱుకుచున్నారు. మనము వీరికిఁ దోడుగానుండి కాపాడుదము పద. (కుమారునితో నిష్క్రమించును.)

బల—తమ్ముఁడా! యుద్ధమెంతభరముగా నున్నదో చూచితివా? భీమార్జునులే కనుపట్టుచున్నారు. కాని ధర్మరాజును గవలును నాకా బ్రాహ్మణ సంఘములో నానవాలుగాఁ దెలియకున్నారు.

కృష్ణు—ఉ. తాళమువంటి విల్గొనిన ధన్యుఁడు క్రీడి యనోకహంబు దాఁ
గేల ధరించి మార్తురను గీటడఁగించెడువాఁడు భీముఁడీ
య్యాలము రాకమున్న శమనాత్మజుఁడున్ గవలున్ సమేతులై
యేలొకొ యేగి రక్కతన నిర్యోడ వారలు లేరు సోదరా !

బల—(చూచి) కురుబలమెల్లఁ బటాపంచలై యెట్లుపరుగిడు చున్నదో ! (కోపముతో) ఓరీ ! మూర్ఖుడా ; దుర్యోధనా !

ఉ. గద భుజమందు వైచికొని కయ్యమునుండి తొలంగి పాఱి పో
రొడవె? మదీయశిష్యు నిటు లెల్లరు నవ్వఁగ నాకు దుర్యశం
బెసగ శిరంబు నెత్తుకొన నిచ్చెనె? నేఁటికి నిన్నుఁ జేరి యా
గడమును నాగురుత్వమును గంగకు నర్పితమయ్యె నేమిరా?

కృష్ణ— అదుగో నర్జునుఁడు జయలక్ష్మీలాలితుండై పాంచాలిని వెంట బెట్టుకొని పోవుచున్నాఁడు,

బల— మన మిక్కడ నిఁక నెందులకు?

కృష్ణ— అదుగో ధృష్టద్యుమ్నుఁడిటు వచ్చుచున్నాఁడు. అతనితోఁ జెప్పి యొకసారి కుంతీదేవిం జూడఁబోవుదము.

ధృష్ట— (ప్రవేశించి తనలో) తండ్రిగారు "మనకన్నియఁ గొన్న బ్రాహ్మణు లెవ్వరో/యంజనియెదరో పరిశీలింపు" మనిరి. అట్లొనర్చెద (పరికించి) అదుగో అవీధింబడి చనుచున్నారు.

కృష్ణ— పాంచాలకుమారా! మే మరుగుచున్నాము. (నిష్క్రమింతురు.)

ధృష్ట— (కొంతదూరము నడచి) అదిగో ఆకుంభకారగృహమునకుఁ బోవుచున్నారు. అక్కడనే పొంచి వీర లేమి మాట్లాడికొందురో వినియెద (అట్లొనరించి విని) ఈసంగతులన్నియుఁ బోయి తండ్రిగారికి విన్నవించెదను. (పరిక్రమించి) అదుగో తండ్రిగారు పురోహితులతో నీవిషయమునే కాఁబోలును ముచ్చటించుచున్నారు.

(ద్రుపదుఁడును బురోహితుఁడును బ్రవేశింతురు.)

ద్రుప— గురువరా? మీరు స్వయంవర మేర్పఱిచినఁ దప్పక యర్జునుండు వచ్చునని సెలవిచ్చితిరి కదా! అట్లు జరిగినదా?

పురో— ఇంకను సందియ మేమి?

ఆ. వె. అర్జునునికిఁ దక్క నామత్స్యయంత్రమ్ము, నితరుఁ డేయఁజాలు నేటిమాట?
కర్ణునంతవాఁడు గజగజలాడెన, వ్వింట గుణము గూర్చ వెరవులేక.

ఇది యిట్లుంచుము.

చ. ఎగిరినవారి నెల్ల మద మేదఁగఁ జేసి యొకింతలోన న
మ్మదవతిఁ గొంచుఁ బోవుటకు మాదృశవిప్రులకౌనె? లేశమున్
మదిఁ గదియింపఁబోకు మనుమానముఁ బ్రాహ్మణులేడ? పౌరుషా
స్పదులగు ఱేఁడ యింతపని సల్పునె? పార్థుఁడు గాకయుండినన్.

ధృష్ట—తండ్రీ! నీయాజ్ఞచొప్పున నలనైనంతవఱకుఁ దెలిసికొని వచ్చితిని వారుమన యాజ్ఞసేనిం దీసికొని యొక్క కుంభకారగృహమ్మున కరిగిరి. అచ్చటికే కృష్ణ బలరాములుగూడ వచ్చిరి. అయ్యెడ నిఁక నొకముప్వురు పురుషులును నొకముసలియాపెయును గలరు.

పురో—రాజా! చూచితివా? ఆమె కుంతి వారు ముప్వురును ధర్మజనకులసహదేవులు; భీమార్జునులను రణరంగమునఁ జూచితిమికదా.

దుౖప—కుమారా! యింతవరకేనా? నీయెఱిఁగినది.

ధృష్ట—ఇంతేకాదు. కృష్ణబలరాములును వారును మాటలాడికొనినరీతిం బట్టి చూడఁదప్పక వారు పాండవులే యని నిశ్చయించితిని.

దుౖప—అట్లయిన నీవు పోయి యీయుదంత మంతఃపురమునకుం జెప్పుము.

ధృష్ట—చిత్తము (నిష్క్రమించును)

పురో—యిక్కడికి నీసందియము తీఱినదా?

దుౖప—తీఱకేమి? తీఱినది. అయినను మీరేగి వారియాథార్థ్య మింకను దఱచి తెలిసికొని యిక్కడికిం గొనిరండు.

పురో—(పోయి పాండవులతోడను గుంతీద్రౌపదులతోడను బ్రవేశించి.)

వీరు కుంతీమహాదేవులు, వారు పాండవులు.

దుౖప—(వినయముతో) అక్కా; భోజపుత్త్రి!

ఉ. పావన మర్త్యనాకులము ఫల్గునుఁడల్లుఁడు కావుటన్, మహీ
దేవులుకారు మీరనుచుఁ దెల్ల మెఱింగితి నింతచేసిరే?
కావలులైన కౌరవులు, కష్టములెల్ల భరించి నేఁటికిన్
దేవునను గ్రహమ్మున సుదీర్ఘత గాంచితి రల్లభఁగుఁటన్.

ఇఁక నాలస్యమెందులకు? విజయునిఁ బెండ్లికొమరునిఁ జేసి సలక్షణమ్ముగా వివాహతంత్రము నడపుకొందము.

కుంతి—అన్నా! పాంచాలభూపాల! అగ్రజులగు ధర్మజభీములుండఁగా) గొండిక యగు ఫల్గునునికిఁ బెండ్లియెట్లు? అదిగాక నావచనంబుకతమున నిక్కన్నియకు వీరేవురు నుబతులు గాని/యొక్కరుండు గాకుండు.

దుౖప—(తనలో) ఈమెయభిప్రాయమే చక్కఁగా బోధపడినట కాదు. ఒకకన్నియ కైదుగురు పతులెట్లు? (ప్రకాశముగా) ధర్మనందనా!

కం. కుంతి యన ధర్మములలో, నెంతయుఁ గడు నాఱితేఱు నిల్లాలు భుజా
స్వాంత యిటులానతిచ్చెనె? యంతర్వాణులకు నిదియు నర్హంబగునే?

నీవు కొండికవయ్యును బుద్ధిం గడుఁబెద్దవు నీవాక్యంబొండును వేదమొండును గాదు నీ
యభిప్రాయ మెట్టిది?

ధర్మ—క. ఇదిలోకవిరుద్ధం బని, పదిఁబది చెప్పంగవలెనె పార్థివ? దైవనన్
తుద కిది యిటు జరుగుటయే, మునిమాళ్లరకు హితముమాత్రోక్షిప్తిన్,
అదియును గాక.

క. నామనమెన్నఁడుఁ ధర్మన్నృ, నేమఱుట గొఱఱుంగ దిట్టి యీవాడెందం
బేముకొ? యిప్పట్టునఁ దా, నామోదము చెందనిట్టు లైతీరవలెన్.

ద్రుప—(తనలో) ధర్మపరాపతాయం డనఁదగునియ్యానఘుం డొచ్చెం బుచ్చరించుటకల్ల ఇందులకేదో యనివార్యం బగుకారణంబుఁడక తప్పదు. (ప్రకాశముగా) ఐనచో సమ్మతమే కాని మనకు మనమై యిందులకు స్వతంత్రించుటకన్న దురూహామగునీయంశమ్మును కృష్ణద్వైపాయనునికిం దెల్పి తత్సమ్మతినిం గొని యాచరించుట శ్రేయస్కరంబు. కావున నెల్లి నేఁట నట్లొనరింపుదము. నేఁటికిఁగొలువు చాలింతము.

(ని॥ ష్క్రమింతురు.)

గద్య

ఇదిశ్రీ— సొను పతివెంకటేశ్వర విరచితం
బగు పాండవప్రవాసమ్మునందుఁ
ద్వితీయాంకము

శ్రీమత్సర్వదేవతాభ్యోనమః

# పాండవప్రవాసము.

## చతుర్థాంకము.

(విదురుఁడు ప్రవేశించును.)

విదు—(తనలో) అప్పుడే యింద్రప్రస్థపురమ్మునకే వచ్చితిని. (కోపముతో) ఓరీ! దుర్యోధన! పాండవు లనిన నీకింతయసూయ యెందులకురా? నీతండ్రి వారికంశిక భాగముగ నర్ధరాజ్యము వారల కిచ్చెను గాని నీది లేశమును నీయలేదే? వారుదిగ్విజయమొనర్చి రాజసూయము చేసిరనియే కదా! నీకీదుఃఖము. (యోజించి) కలహప్రియుఁడగు నారదునివలన నీముప్పు మూడినది. పాపము! అతఁడేమిచేయును? స్వర్గస్థుఁడగు పాండుడు కొమరునిచే "రాజసూయము చేయింపు" మని యమ్మునివరుం గోరెనఁట, ఇతరులయెడ నెట్లయినను నారదుఁడు వీరియెడల నుపకారియే గాని యపకారి కాఁడు. కానిగోఁ బాంచాలికై వీరు పరస్పరముఁ గలహింపకుండ సుందోపసుంద చరిత్రము నుపన్యసించి చక్కనికట్టుఁబాటు చేయునా; బ్రాహ్మణకార్యార్థమై ఆ కట్టిందుమ దాఁటుటచేత నే కదా యర్జునుఁడు తీర్థయాత్రకరుగవలసెను. అదియును వారలకు కకారకమే యయినది.

ఉ. అందునులూపి యన్వనిత నంది సుఖోదయమందె మీఁదఁ బాం
డ్యేందుకుమారియందుఁ గనియెన్ మఱియొక్క సుపుత్రుని న్సుభ
ద్రిం దుదకు న్వరించి సుతరత్నముఁ గాంచెనొకంటఁ గాదు వా
రెందుల కేగినన్ జయమయేర్పడుఁ బార్థు లజేయు లేరికిన్.

యాగముమాటట్లుండ మయుఁడొనర్చిన యాలోకపాలసభఁ జూచినది. మొదలు వీనికి మఱింత యసూయ పెచ్చుపెరిఁగినది. వీనికిఁ దోడు శకుని యొకఁడు, తమ్ముఁడు చెప్ప నేయక్కఱలేదు. కర్ణుడొకఁడుండినను వాఁడుపరాక్రమముచే జయింపవలయు నని యె బోధించును. గాని శకునివలె నైదుగురలోఁ గలహము కల్పింతమనియు ద్రౌపదిని వారలను నెడఁబాపుదమనియు లేనిపోని కుట్రలు పన్నుటకొప్పుకోఁడు ఏమైనను నీదుష్ట చతుష్టయము కురువంశ మున్మూలించుట కుద్యమించినది, పోనీ! కొడుకు గుప్తుఁడై

నను తండ్రి బుద్ధిగఱపి మరల్పవలెనె గాని దుర్ద్యూత వినోదమునకై తగదనని నన్నుఁ బాండవులఁ దెమ్మని యనుపుట యెంతబాగుగనో యున్నది.

క. పండుగయో పబ్బంబో, పెండిలియో రాజకార్య విషయమొ యకటా!
పాండవుల నేమొఁగమ్మన, దుండగపుంద్యూతమునకుఁ దోడ్కొనివత్తున్.

వాకృత్యము నే నెఱవేర్చుకొనక తీఱదు. (పరిక్రమించి) అరుగో, పాండవులు, తమలోఁ దా మేమో చెప్పికొనుచుఁ గూర్చున్నారు. పోయి ప్రకృతమును దెలిపెద.

(పాండవులు ప్రవేశింతురు.)

ధర్మ—(చూచి) తమ్ముఁడా! పరమపూజ్యుఁడగు విదురుఁడు కాఁబోలును వచ్చుచున్నాఁడు ఎదురుగాఁబోయి తోడ్కొనిరమ్ము.

భీమ—(అట్లొనరించును)

ధర్మ—(ఆదరముతో)

ఉ. తల్లియుఁ దండ్రియున్ గడుముదంబున నుండిరె? ధార్తరాష్ట్రులం
దెల్లెడ సేమమే కద? యహీనుఁడు లక్ష్మణుఁడొప్పుమీఱునే?
సల్లలితుండు ద్రోణునకు సంతసమే? గుణరాశి తాతకున్
మెల్లమె? యెల్ల వారికిని మోదమె? నీకు సుఖమ్ము గల్గునే?

విదు— అందఱును కుశలముగా నున్నారు.

తే. గీ. మీకనామయంబె? మీపుత్రులెవ్వరు, ద్రౌపదేయులకు ముదంబె? శౌరి
మేనయల్లుఁ డొప్పుమీఱునే? పాంచాలి, పరమసాధ్వి కుశలవతియె? తండ్రి?

మిమ్ముల నందఱి నొక్కపట్టఁ దోడ్కొనిరమ్మని సుయోధనాను మతంబున వృద్ధరాజు నన్నుం బనిచిన వచ్చితిఁ గావున మీరు నావెంట హస్తిపురమ్మున కరుదేవలయు

భీమ—(తనలో)

తే. గీ. అంపినను దండ్రి యీతని నంపుఁగాక, పల్లభలంబనియితఁడిట వచ్చుఁగాక
ఎపుడు మనమున మనమున్న నేవగించు, కపటి దుర్యోధనుని! ప్రేరకత్వమెట్లు?

అర్జు—(తనలో)

ఉ. అన్నయొనర్చు జన్నమున కందఱు వచ్చిరి చూచి రంతయు
న్నోర్వనటిముచ్చటేకద! మమున్ మరలం బిలిపించు టేటికో
ఎన్నఁడుఁ లేనియిట్టి దయ యెక్కడిదో? ధృతరాష్ట్రసూతి, కీ
పన్నిక యెందుకో? మనము పట్టి కదల్చినయట్లు లూఁగెడున్.

నకు—(తనలో)

క. కారణము సెప్పకయె యిట్టు, లూరక రమ్మనుట కేదియో హేతువు ? ని
ష్కారణమగు విషయ మేనియు, నీరుఁడు విదురుండు వచ్చి తెలుపునె యిటకున్.

సహ — (తనలో)

తే.గీ. అదరఁగాఁ జొచ్చె నెడమకన్నది యొకఁగాక, మనము చెయివెట్టి కలఁచినమాడ్కి నుండె
నితని యాగమనమ్మున నేదియేని, దోసఁగు పొసఁగంగ వలెనని తోఁచు నాకు.

ధర్మ — (సంశయముతో) ఆర్యా ? ఎందులకైయుండునో ?

విదు — (తనలో)

తే.గీ. ఉన్నదున్నట్లు చెప్పిన నన్నయాజ్ఞ, కన్యథాసంచరించినయట్టు లగును
అట్లు చెప్పనిచో సత్యమడగిపోవు, టట్టులుండంగ జగమున నప్రతిష్ఠ.

కావున సాధ్యమైనంతవట్టు, రాజద్రోహము లేకుండ నేమైనను యథార్థమే వచింపవలయును. (ప్రకాశము) నిమిత్తమున కేమున్నది ? రాజులు ద్యూతప్రియులు గదా! అదిగాక యపూర్వమైన సభయొకటి నిర్మింప జేసినాడు. అదిమీరు చూడవలయునఁట

భీమ — (తనలో) సుయోధనుఁడంత ద్యూతప్రియుఁడు కాఁడే ?

అర్జు — (తనలో) ఇక్కడికిఁ దేలినది. ఇది శకునియొక్క ప్రేరణమైయుండును.

నకు — (తనలో) ఇంతటిపని కింతప్రయత్న మెందులకో ?

సహ — (తనలో) ఈద్యూతము తేనెపూసిన కత్తిగాఁ బరిణమింప వచ్చును.

ధర్మ — (తనలో) నాకిది పరమప్రియమే (యోజించి) ఐనను నియ్యది సద్వర్తనులాదరింపఁదగినది కాదుగదా ? (ప్రకాశము) ఆర్య ? సమస్తధర్మవేదివగు నీకు మాదృశులు బోధింపవలయునా ?

క. కుక్కుటపు న్సమీకములు గొఱ్ఱెపొట్టేళ్ళ యుగంబులు న్వశం
బక్కలితేని రాజులకునై యొదవించిన వంతకన్నను
న్వ్యక్కస మాడుగోదగను స్పర్ధనృపుం డెటుసమ్మతించెనో ?
యక్కట ! యింకమాకుఁ దనయం డెటులన్భయభక్తులుండెడిన్.

తే.గీ. పెద్దపను లాచరించెడి పిన్నవారిఁ, గని కననిరీతి నుండుట చనునొకింత
అంతియేకాని తామయ్యెయాచరింపఁ, జేయుదురె ? కూడదనఁ డెట్లు గాంగేయుఁ డేని

విదు — (తనలో) అడిగిన యంశమున కుత్తరమీక తప్పదుగదా ? ఇందు రాజద్రోహమే ముండెను ? (యోజించి) ఇట్టి దుష్టరాజునకు ద్రోహమైనను దోషములేదు (ప్రకాశము) కుమారా !

ఉ. తాత యొకండె కాఁ డఖిలతత్త్వ విదుండగు ద్రోణుఁడేని “ప్ర
ఖ్యాతిపథంబె? యిట్టిది మహాగ్ర మమాన్యము నిన్ను నంటి ప్ర
జ్ఞాతిశయుల్ దలంపఁ దగినట్టిది కా” దని యెంత చెప్పినన్
ద్యూతము మానిపించెడి కుతూహల మింతకు లేదు వానికిన్.

భీము—(సంశయముతో) వినోదార్థమై యేర్పడినపని కింతవిచార మెందుకు? ఇది గాక యిట్టిది యెట్టిదైనను అనాదిగా రాజు లందఱును మన్నించుచు సేయుచున్నారుకదా!

అర్జు—వినోదమున కైనను దుష్కృత్యము సమంజసము కాదు. శిష్టాచారమైనను నీతికి బాహ్యమైనచో నది మాన్యము కానేరదు.

నకు—ఇంతకు నీజూదమువలన సుయోధనుని కుపయోగమేమో?

సహ—అదియే తెలియవలసియున్నది.

ధర్మ—ఏదో యొకవిధముగా మనల నవమానించుటయే యతనిముఖ్యోద్దేశము.

భీము—అతనికి నెఱవేఱినదియును నదియే.

అర్జు—ఇతని కీయుద్దేశ మింతలో నెందుకుఁగలుగవలెనో

ఉ. యాగము చూడ వచ్చి యట నయ్యయి కృత్యములంగూఁ దాన యు
ద్యోగ మొనర్చి యొక్కఁడు కుతూహలమున్ గనఁజేసె నింతలో
నీగతి దుర్హృదుండగుట కేమినిమిత్తమొ? లేక యింతకున్
యాగమె కారణంబొ? తెలియన్వలె దీనియథార్థ మియ్యెడన్.

విదు—ఇంద్రనందనా! యథార్థము నీవుకనిపెట్టనే కనిపెట్టితివి. నాచేఁగూడ నెందుకు చెప్పించెదవు?

నకు—ఇది నాచే నింతకు మున్నే కనిపెట్టఁబడినది.

తే. గీ. యజ్ఞమున కేగుదెంచె నటన్నమాటె, కాని యాతని మొగమిందుకయును గళల నొప్పు, దప్పుడె యాతని కుద్భవించెఁ, బాయని యసూయ, యదియిట్లు పరిణమించె.

విదు—

ఉ. వాడినమోముతోఁ గళకుఁ బాసిన చూపులతో విచారముం
గూడినబుద్ధితో మిగులఁ గ్రుంగిన దేహముతోడ నొక్కఁడం
బోఁడిమి దక్కియున్న కురుముఖ్యుని మాతులుఁ డాదరించి యా
జాడయెఱింగి జూదపు మిష న్గలిగించెను మిమ్మునొంపగన్.

ఇద్దాని వారింప నేపడిన పాటులు భగవంతుని కెఱుక, ఇప్పటికిని భీష్మద్రోణులీవిషయము

పై సంతతమును వృద్ధం జూనకుఁ జెప్పుచునే యుందురు. వానిఁడు దాని కేమి భవితవ్య మెట్లయినను మనమర్యాదకరుగుట తప్పనిదని, వారు మనరాక వేచియుందురు.

ధర్మ — తే.గీ. తండ్రి చిన్నప్పుడే పోయెఁ దండ్రియైన, దైవమైనను, నింక నాతండె గాఁడె
కొమరుఁ డెల్లైన నయ్యానతుండుమాకు, నెన్నఁడపకారము నొనర్పఁ డింతసుతుకు.

కావున నవశ్యమును దండ్రియాజ్ఞ నిర్వర్తింతును. (తమ్ములవంకఁదిరిగి)

చ. అలఘుమనీషులార ? మనకందఱు కాతఁడె నేత యాటఁ బో
నలయునె కాని జూదమను వ్యాజమున న్నిరసింప రాదు ని
ర్మలమతులైనవారు విదుర ప్రముఖుల్ పలుమంది కల్గుచోఁ
గలఁత ఘటిల్లునే ? యొకటఁ గల్గినఁ దుదిదాఁక నిల్చునే ?

పోదము పదుండు. ప్రయాణసన్నాహ మొనరింపుఁడు. (నిష్క్రమింతురు.)

(అంత ధృతరాష్ట్రుఁడు భీష్మద్రోణులతోఁ బ్రవేశించును)

భీష్మ — కుమారా ! ఆంబికేయా ! ఒకరు విన్నను వినకున్నను ధర్మజ్ఞులకు ధర్మము చెప్పక తప్పదు. కావున,

ఉ. జూదము దేరికేనియును సమ్మాయ జనింపఁగఁ జేయు దానిచే వా
దనివార్య మానదియు సంశయములన్ గడకొత్తు నూరకే పో
దవమానపుం బని నృపుల్ తలపెట్టఁగ రాదు నీవు గు
ర్వ్యధనుచండమున్ దెలియవో ? పరికింపవొ ? వానిమిత్రులన్.
ఈయప్రతిష్ఠ నీయది, నాయది, ద్రోణునిది వినుము నామాట, జగ
ద్గేయ మగుపనికి విఘ్నము, సేయుట తగ దిట్టిపనికిఁ జేయఁగఁదగదే.

ద్రోణు — ఉ. ఎంతరయా కాలమాయె నిటకే నరుదెంచి తదాదిగా బుజా
స్వాంతుని నిన్నెఱుంగుదును సక్కట ! యేమననేర్తు ? నేవపుం
జింత ఘటిల్లె నియ్యదియు శిష్టులకున్ హిత మౌనె ? దీనిచే
నంతము నందరే దఱు ? నలాదుల నెంత లెఱుంగమే ? నృపా.

ఆ. వె. అతఁడు బుష్కరుండు నన్నదమ్ముల సుతుల్, గారె ! జూదమునెడి కారణమునఁ
గాదె ! శత్రులైరి కావున జూదంబు, వలవి తగులు మనకు వలదు, వలదు.

ధృత — (తనలో)

చ. కొమరుని దుష్టచేష్టితము గూడ దటందునొ ! వాఁడు నేఁడె ప్రా
ణము లెడఁబాయు, వీరలనిన గడు మాన్యులు తండ్రియున్ గురుం

దములిన చిత్తులిద్దరకు నాప్తులు నిక్కము పల్కుమంతిరీ
సమయము నాకు నెంతయును సంకటమై కనుపట్టు నక్కటా !

(ప్రకాశము)

క. మీరిద్దరు విదురుండును, శారద్వతుడున్ మహాయశస్కరులుండన్
బో రాడఁగూడునె ? ద్యూత, ప్రారంభమువలన నింత భయమేమిటికిన్.

(తెరలో)

ఓహో ! ద్యూతప్రియులగు రసికులారా ! పాండవులును కౌరవులును ద్యూతారంభము నకై సభకరుగుచున్నారు. చూడ నాసక్తి యున్నవారలండఱుఁ ద్వరగా రండు.

(అంత విదురుఁడును పాండవులును దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణవికర్ణులును ప్రవేశింతురు.)

ధర్మ—(ధృతరాష్ట్రునకు నమస్కరించి)

క. ద్యూతమ్మునకై యేనా, హూతుఁడనై వచ్చితిని మహోన్నతగుణాఢ్యా
తాతయు గురుఁడును నీవును, నీతెఱఁగున కొప్పుకొంటిరే ! దయకలిమిన్.

దుర్యో—(వారికడ్డమై) ధర్మనందనా !

క. ద్యూతమ్మునందు నీకతి, చాతుర్యము గలుగుటయును సతతమ్మును సం
ప్రీతిగలుగుటయు నీయా, హూతికిఁ గారణము లింతయుప్పుడె ! మనకున్.

ఇందెవ్వరితోడను విచారింపనక్కఱలేదు. ఇది సుహృద్ద్యూతము గాని వేఱొండు కాదు. నీకు నభిమతమైనయెడల నే యాటకొందము లేదేని బలాత్కారము లేదు.

విదు—సుయోధనా ! ఎందులకేని వృద్ధానుమతముగాఁ బ్రవర్తించుట మంచిపనికదా ! అదికాక,

క. ద్యూతము వేఁటయుఁ బానము, నాతిమొదల్ వ్యసనముల ఘనమతులు ప్రాజ్ఞుల్
నీతిపరులు నగు నృపతులు, ప్రీతివిశేషించి తగుల వెఱతురు కాదే !

కర్ణ—(తనలో) ఇతని కక్కఱలేనిది కనుపట్టదు. (ప్రకాశము) విశేషించి తగులఁదగదు. కాని యొకించుక తగులవచ్చును గదా !

భీష్మ—(కోపముతో) ఓయీ ! అంగరాజా! ధర్మశాస్త్ర ప్రశంసకుఁగూడనీవేయుత్తరము చెప్పవలయునా ? చక్కఁగా యోచించినచో నీవ్యసనములలో నొకట రెంటఁ దక్కఁబొత్తిగాఁ దగులనే తగదు.

దుర్యో—(ప్రీతితో) సఖా ! మనకీ ప్రసంగ మెందులకు ? నీవూరకొనుము. ఏమో రాజులకుఁ జిరకాలమునుండి వినోదముగా నేర్పడిన విషయము గనుక మనమిందు దిగితిమి

అందులకు ధర్మనందనుం డంగీకరించెనా ! మంచిదే, లేనిచో నంతకన్న మంచిది.

ధర్మ—(ఆవేశముతో తనలో)

ఉ. రమ్మని పిల్వఁగాఁ బడి భరమ్మగు పూనిక నేగుదెంచి ధ
ర్మ్యమ్మని యెల్ల రాజులు చిరమ్ము బహూకృతి చూపినట్టి ద్యూ
తమ్మునయందుఁ దద్దయు హితమ్ముగలాఁడని పేరుగాంచి నే
నిమ్మెయి వెన్కఁదీయ నగరే ? నగరేఁగునె ? యింత మాత్రలో.

(ప్రకాశము) అంగీకరించుటం జేసియే యిటకు వచ్చితిని. వృద్ధానుమతమ్మున నిరపాయంబగు మార్గమ్మున నిందుఁ బ్రవర్తింతము.

శకు—ద్యూతమున నింతవ్యసనిని నేనింతవఱకుఁ జూడను. కావున నే యితఁడు మనవన్నిన యూరిలోనికి వచ్చియున్నాఁడు.

ఉ. నాదగు నేర్పుకల్మి యమనందను రాజ్యము నెల్ల గెల్చి యా
మోదముదక్కియున్న కురుముఖ్యునికిచ్చి యతండ నేనుగా
నేదెస నన్న భూమిప్రజ లెల్లరు మెచ్చుకొనంగ మేటిమ
ర్యాదకు నాస్పదుండనయి యుండెద నందఁగరాని సౌఖ్యముల్.

(ప్రకాశముగా)

క. జూదమ్ముకన్న ధనసం, పాదక మగువిద్య గాని పరమానందం
బీఁదగువిద్దియ కానీ, లేదని నీవెఱుఁగవే ? యలీకమె? నృపతీ ?

కావున నొండు విచారంబు దక్కి స్థిరచిత్తుండవై యిందుఁ బ్రవర్తింపుము.

ధర్మ—(తనలో) ఈకాలపువారిలో నితండు ద్యూతమునఁ గడుఁ బండితుఁడు. (ప్రకాశము) గాంధారరాజా ! నీవు మధ్యస్థుండవై యిండలి మంచిచెడ్డలను వివరించుచుండుము.

దుర్యో—(బహూకృతితో) అన్నా ! ద్యూతమున నీకును నాకును హస్తిమశకాంతర మని యే నెఱిఁగి నాకై ప్రతినిధిగా నీతని నేర్పఱచుకొంటిని. మాధ్యస్థ్యమున కేమి? శాంతనవాదులు పెక్కండ్రు గలరు.

ధర్మ—(తనలో) శకుని యన మాయాద్యూత కుశలుండు. నే నితనితో నాడితి నేని యోడుటయే ధ్రువము. ఇందుపాయ మేమి ? ఇట్లగుఁగాక (ప్రకాశము)

గీ. ద్యూతమన్నను ధనమిచ్చు ఖ్యాతిఁ దెచ్చు, రెండునుంగూడఁ బోఁగొట్టుచుండు నొకటఁ
దనకుఁదానయిప్పని సేయఁదగును గాని, యొకరికై యొండొరులు సేయుటుచితమగునె

ద్రోణు—(తనలో) మొట్టమొదట జూదమే గర్హ్యమనిన ధర్మనందనుఁడు తుదకుఁదన్మయుఁడై నట్టులున్నాఁడు. అక్కటా ! యిది యెంతదుర్వ్యసనము ? (కోపముతో ఛీ ! ధర్మశాస్త్రములు తగులఁబెట్టనా ? ఇట్టిజూదముగూడఁ బుణ్యప్రదమఁట. ఇట్టి వ్రాఁతలు వ్రాయువారి నేమనవచ్చును ?

ఆ. వె. ద్యూతమాడువాఁడు దొంగయుఁ గావచ్చు. దొంగ చేయలేని దోషమేది ?
దీనిఁదగులువాఁడు దెల్లంబు తక్కిన, వ్యసనములకుఁబోవువాఁడు కాఁడు.

దుర్యో—అన్నా ! నీకీసందియ మెందుకు ?

క. నా మేనమామ యోడిన, గ్రామములున్ దేశములును గనకంబును నిం
కేమైన నేనె యనుకొని, యామోదము మీఱ నీకు నర్పణసేతున్.

శకు—కౌంతేయాగ్రజా ! అతఁ డెందుకు ? నేను మాత్రము దరిద్రుఁడ ననుకొంటి వా?

తే. గీ. నాకు రాజ్యంబులేదొ ? ధనంబులేదొ ?, కామినులుతేరొ యశ్వముల్ కరులు లేవొ
ఓడుటరయ నిక్క మేని నే నొసఁగ లేనె ?, యోడగలిగిన వాడుమిట్లుదగనేల.

భీష్మ—ఓహో ! ఈదుర్మార్గుఁడు క్రమముగాఁ బురికొల్పుచున్నాఁడే !

కర్ణు—యమనందనా ! గాంధారరాజు దుర్యోధనునికై ద్యూతమాడును, అందునోడిన యఖిలమ్మును నాతఁడే భరించును. అట్లుకానిచో నితఁడే సహించును. అందులకు నీతఁడు వినుదీపె నేని,

క. నా రాజ్యమిత్తు నగశకు, దీఁటనిబుణ మొండె నేనిఁ దేజమ్మున నీ
ధారుణి నఖిలము గెల్చియు, వారణగతి నీకు నొసఁగువాఁడ నితనికై.

విదు—సూతపుత్రా ? యుత్తమక్షత్రియుల కేర్పడిన విషయమ్మున మనవోటులు ధ మొసంగుట యెట్లు ? ఒసంగినను వారు గ్రహించుట యెట్లు ? అదిగాక,

తే. గీ. తనకు నెవరైన ధృతరాష్ట్రతనయుకన్న నితనిమామ గాంధారనృపేంద్రుకన్న
మిన్నగనిధర్మరాజు నిన్ మేటిజేఁసి, యాడునే ? ద్యూత,,మింతయుహమ్మదగునొక్క
ఇది యెట్లుంచుము.

ఉ. ధారుణి గెల్తునంటివి వృథా రుచియింపనివాక్కు లేల యీ
దారుణపుంబ్రతిజ్ఞ కులధర్మతనూజుని తమ్ములున్నచో
నేరు సహింప నేర్తురె ? జయింపరె వారలు, రాజసూయమున్
శూరతమై నొనర్పరె ? యనూయ ధసత్ప్రముఖుల్ సహింపరె ?

భీష్మ—కుమారా ? పాంచాలీ పరిణయము నాఁటి పరాభవము నేని జ్ఞప్తికిఁ దెచ్చుకో నేరని యితనిమాటలకు నీకింత కోపమేందుకు

కర్ణు—(కోపముతో) ఏమీ ? నీవు కూడ నా ప్రసంగము దంభధర్మములు చెప్పుటవంటి దేయని యూహించుచుంటివా ? (ఏమోయనబోవును)

దుర్యో—(వారించి కోపముతో విదురుదిక్కు)

క. కాసుగలవాఁడవని నిన్నుసరిలన్ జేయ నెంచియును గండ్రికినై
నేసైఁచి యూరకొందును, దాసీపుత్రుండె ? యితఁడు తగఁడే ? జయింపన్.

ధృత—(తత్తఱపాటుతో) కుమారా ? ఎందుల కీసభ ? ఏమి జరుగుచున్నది ? అంతతో విరమింపుము విదురుఁడు సర్వవిషయములఁ బెద్దవాఁడు. నాకన్నను నీకుఁ బరమపూజ్యుఁడు. అధిక ప్రసంగము కట్టిపెట్టుము. ప్రకృతము చూచుకొనుము (విదురుని దిక్కు) తమ్ముఁడా ? అతఁడు బాలుఁడు, నేనొకటి యునీవొకటియుఁగాదు. వాని మాటలకు నాతోపాటు నీవును సహింపుము.

విదు—సహింపకేమి ? సహించితిని. కాక సహింపక చేసెడిదేమి ? (జనాంతికముగా నీహితమే కాక లోకహితముం గోరి నీకొకటి చెప్పుచున్నాఁడను. దానియందు యాథార్థ్యమును గ్రహించి పిదప నీచిత్తమువచ్చినట్లొనరింపుము.

చ. కొమరుఁ డటంచుఁ జూడకుము క్రూరుఁడు వీఁడు, నిజంబు రాజవం
శము లడఁగింపఁ బుట్టె మనిసంశయమున్ దెగఁ గోసి క్షత్రియా
లము దిగద్రావి వీనిని బలాత్కృతిమై వధియింపు మంతతో
నమలినమౌ జగంబు, యశమబ్బు నిహంబుఁ బరంబు నీకగున్.

వీఁడు పోయినను నీకుఁ దొంబదితొమ్మండ్రు కొమరులు గలరు. నేనెందులకో చెప్పితినని యోజించి యుపేక్షించితివేని,

ఉ. ఎల్లకుమారులున్ బడుదు రెల్లకులమ్ములు నాశమౌ జగం
బెల్లఁ జెడున్ సమస్తమున కీచెడుగే యగుమూలకుండు, నేఁ
గల్ల వచింతునే ? తుదకుఁ గాలమువచ్చినయప్పుడాఁపఁగాఁ
జెల్లునె ? యిప్పుడిట్టిపని సేయుము కోయుము వీనికుత్తుకన్.

కర్ణు—(జనాంతికముగా) సఖా ! చూచితివా ? మీతండ్రి యాదాసీపుత్రుని దురుపదేశమెట్లు చెవియొగ్గి వినుచున్నాఁడో ! అబోధించెడిబోధన యెట్టిదియో ;

దుర్యో—(జనాంతికము) ఎట్టిదో మన మెఱుఁగమా ? మనయుద్యమమ్మున కల్లోలిభంగము కలిగింపు మని, లేదా ? నిన్నును నన్నును జంపించి పాండవులకు రాజ్యమిమ్మనియైనను జెప్పఁగలఁడు ఇం దరిక తప్పేమి ?

క. ఎంగిలులు మెసవుఛానిస, నంగడ మని యొఱిఁగి వీనిఁ బరమాప్తునిఁగాఁ
జెంగటికిఁ జేర్చుజనకుని, సంగతికిన్ వగవఁగలయు సంగడిఁ గాడా ?

ఇప్పుడు మన మెవరితోడను గలహింపఁగూడదు. “ కార్యార్థినః కుతోగర్వః ” అనుట నీ వెఱుఁగనిది కాదు. ఎవ రేమన్నను నాకై సయిరింపుము. (ప్రకాశము) ధర్మనందనా ! మధ్యమధ్య తేనిపోని ప్రసంగములచేఁ గాలము వృథయగుచున్నది. నానిమిత్తమై గాంధారరాజు ద్యూతమాడుటకు నీ వంగీకరించితివేని ద్యూతము ప్రారంభమగును; లేదా ? నీ వతనికి నోడితివని యనుకొందుము.

ధర్మ—(ఆవేశముతో)

ఆ. వె. శకుని కెంతయెంత సామర్థ్యమున్నను, నాకు నందొకింత లేకయున్న
నాడఁబూనివచ్చి యాపల కూరక పోవు, నంతనీచుఁ డొక్కఁ ! యమసుతుండు

భీష్మ—(తనలో) ఔరా ! యెంతటినీతిమంతున కెట్టియావేశము గలుగుచున్నది!

ద్రోణు—(తనలో) ఇప్పుడితఁడు తన్నే తాను రక్షించుకొనునట్లు తోఁచదు.

క. పానాసక్తులు నబలా, ధీనులు మృగయాళులును గొంత యేగినపిదపన్
మే నెఱుఁగుట కల దకటా ! మానరు జూదరులు దానిమరణము దనుకన్.

శకు—(తనలో) ఇతఁడితరు లెన్ని యంతరాయ ప్రయత్నము లొనర్చినను 'దుదకు మనకే యనుకూలుఁ డైనాఁడు. ఇఁక నాలస్యము చేయరాదు. “ ఆలస్యాదమృతంవిషం ” (ప్రకాశము) రాజా ! నీవు నాకన్నను సమర్థుఁడవే. సంశయ మేమి ? ఇదిగోఁ బాచికలు. ముందు నీవే మొదలిడుము,

ధర్మ—(పాచికలు పుచ్చుకొనుచు)

దుర్యో—(సంతోషముతో) ఇదిగోఁ బందెము. (రత్నఖచితములగు మురుగులు తీసి యక్కడ నుంచును.)

ధర్మ—(పాచికలు వైచును.)

దుశ్శా—(తొందరగాఁజూచి) గెలుపు మనది. (విచారముతో) కాదు కాదు.

ధర్మ—(సంతోషముతో) మరల నొడ్డుఁడు.

శకు—(జనాంతికము) కుమారా ! సంశయింపకుము. మొట్టమొదట నతనికిఁ గెల్పుగలిగించుట యెందుల కనుకొంటివి ? మఱింతయాదరము హెచ్చించుటకుఁ జుమా ! ఇది ద్యూతజ్ఞుల రహస్యము.

దుర్యో—నారాష్ట్రమును దప్పఁ దక్కిన యావత్తు ధనమును నొడ్డితిని.

ధర్మ—మంచిది. (పందెము వేయును.)

శకు—గెలుపు మాది. పాచిక లిటు తెమ్ము, ఒడ్డుము.

ధర్మ—(ఆవేశముతో) నా యావద్రాజ్యమును నొడ్డితిని.

శకు—సమ్మతించితిని (పందెమువేయును)

విదు—(ధృతరాష్ట్రునితో) అన్నా! చూచితివా? సుహృద్ద్యూత మెంతపనులకు వచ్చినదో?

ధృత—(విననియట్లు నటించును.)

దుర్యో—(సంతోషముతో) మామా! పందెము మనమే గెల్చితిమి.

శకు—(తనలో) ఇక్కడికి నామేనల్లునిచింత తీరినది. (ప్రకాశము.) ధర్మనందనా!

క. ఓడితివి సర్వరాజ్యము. నేఁడిఁక నొడ్డంగ నేది నీకున్నది? యిం
కాడుట చాలించెదవో? యాడెదవో? యేదియే నుపాయము కలిమిన్.

ధర్మ—(ఆవేశముతో)

మ. బహుదర్పోద్ధతుఁ డైననీలు ననిలో భజించి యంన్ జంభకు
న్నిహతుం జేసి యు శూరసేననృపతి న్నిర్జించి పాండ్యున్ జయా
వహు నోడించి యనేకులన్ బ్రిబలులన్ వారించి నాచేత నే
సహదేవుం డొనరింపజేసె, మఖ, మాసత్వాధ్యు నిం దొడ్డితిన్.

శకు—అట్లయినచో నిదిగోఁ బందెము వైచుచున్నాను. (పాచికలుచూచి) మేమే గెల్చితిమి. ఇఁక నేమి యొడ్డెదవు.

ధర్మ—(ఆవేశముతో)

ఉ. ప్రాకటశౌర్యదర్పు లకుబర్బరమాళవదేశ వాసులన్
వీఁక నదల్చి పుష్కరవనీగతదుర్మదులన్ జయించి దు
ర్ధీకుల దత్తకాదుల వారించిననున్ మఖిఁ గా నొనర్చు ను
శ్లోకు ద్విషద్విషాహీనకులు న్నకులుం బణ మిందు వైచితిన్.

శకు—(పందెమువైచిచూచి) మేమే గెల్చితిమి. (ఎకసక్కెముగా) రాజా! సవతితల్లి కొమరు లనియా యేమి? మాద్రేయుల నొడ్డితివి.

ధర్మ—గాంధారరాజా! నీభేదకతా చాతుర్యము నే నెఱుఁగనిది కాదు. అంతతోఁ గట్టిపెట్టుము? (ఆవేశముతో)

మ. భగదత్తున్ నగభేదిమిత్రు నని సంభావించి కాశ్మీరుఁ బాం
డ్యుఁ గుణాశాధిపు విష్వగశ్వు సుధన్వుం బోర నిర్జించి శ్వే

తగిరీశుం బోగ రేదఁ జేసి మిగులం దర్పించి నాచే మఖం
బోఁగఁ జేయించిన పార్థుఁ డిందుఁ బణమై యున్నాఁడు నాయానతిన్.

శకు — (మరలఁ బందెమువైచి) రాజా ! మేమే గెల్చితిమి చూచితివా !

ధర్మ — (ఆవేశముతో)

మ. శిశుపాలుం బశుపాలు నిం బలె జిగీషించెం జరాసంధునిం
గృశునిం జేసి వధింప నియ్యనఘుచేఁ గీడ్వడ్డయుక్కీలవా
వశమే ? పేర్కొన, రాజసూయమున కెవ్వాఁ డయ్యెఁ బ్రేరేపకుం
డశనిప్రాయుఁడు భీమసేనుఁ డిటఁ దా నౌఁగాక పందెంబొగిన్.

శకు — (పందెమువైచి) ధర్మనందనా ! మాదే గెల్పు.

ధర్మ — (ఆవేశముతో)

చ. తెలిసినమాత్రుఁడంచు జగతీశుల మెల్లను గేలిసేయ న
ప్పలుకులు సైఁచి ద్యూతపు సెపమ్మున పర్వము గోలుపోవు కా
వలుఁడు యమాత్మజుం డిపుడు బందెముగా నియమింపఁ గాఁబడెన్
దలఁగనిమృష్టదైవము కతమ్మున నెమ్మనమాఁప నేరమిన్.

శకు — (పందెమువైచి) ఇదియును మేమే గెలిపించినది (ఏకపక్షముగా) ధర్మనందనా

ఆ. వె. మీకు నేగురకును మిక్కిలి ప్రియురాలు, యాజ్ఞసేని నొడ్డకకట ! నీవ
నిన్ను నొడ్డుకొంటి వన్నలినాక్షిని, ద్రౌపది నొడ్డు గెలుతువేమొ మగల.

అట్లొడ్డితివేని మేమింతకు మున్ను గెల్చిన నీయావత్తుసొత్తును పందెముగా వైచెదము.

ధర్మ — (యోజించి తనలో) కానిమ్ము చెడ్డకాపురమునకు చుప్పేమిటి ? (ప్రకాశము)

చ. పరమపతివ్రతామణి నపారగుణాకరఁ బాంచాలపుత్రిసం
సరణమహాబ్ధినౌక నభిజాత నయోంభక న్మహాయశ
స్ఫుర దనవద్యలక్షణఁ బ్రసన్నహృదంతర నొడ్డెదిన్ దురో
దరమున నేఁడు పందెముగ ధర్మతనూభవుఁ డొడ్డినాఁ డహో !

శకు — (పందెమువైచి) ఇదిగో మేమే గెల్చితిమి. (అందఱు నివ్వెఱఁగుపడి చూతురు)

(దుష్టచతుష్టయము సంతోషము సూచించును.)

దుర్యో — (విదురునిదిక్కు) విదురా ! నీవుపోయి మాకు దాసియైన పాంచాలిఁ దోడ్కొ
నిరమ్ము. ఇకఁ ముందు తానొనరించుపనుల నేర్పఱించి మాయందఱ సమ్ముఖమ్మునన వి
నిపింపవలయును.

భీము — (కోపము సూచించును.)

విదు— (మండిపడి) ఓయీ ! కురువంశోద్ధారక !

క. చెడిపోయెదునుమ్మా దుం, దుడుకింతగఁ దగదు సాధ్వి ద్రౌపది తా నె
క్కడ ? నీవెక్కడ ? నేనెక్కడ ? తరతమభావ మింతగా నెఱుఁగుదువే ?
నీ వేమనినను నాకుఁ గోపము లేదు గాని యటుఁజూడుము (భీము నిర్దేశించి)

చ. అతని నెఱుంగుదే ? జగమునంతయు నొక్కట మ్రింగఁజాలు న
న్నతుఁడకటా ! కడుం బసితనంబు నిను న్బలవంత పెట్టి యి
ట్టితులువవృత్తుల న్గఱపెడి న్జెడిపోతివి పార్థు లేడ ? నీ
మతమున దాస్యము న్సలుపుమా టది యేడ ? దురుద్ధరం బహో !

ధృత—(ఎఱుఁగనట్లుగా) తమ్ముడా ! ఏమి జరిగెను ? ఎవరెవ రేమేమి యొడ్డిరి ?

విదు—(అనాకర్ణితముగా)

క. మిత్రద్యూతంబని నుచ, రితుఁలఁ బార్థులను బిల్చి పేరేఁపి తుదిన్
శత్రుత్వము సాధించు న, పాత్రుని నిను దైవమెట్లు పరిపాలించున్ ?

దుర్యో—(తనలో) ఇతఁడెప్పుడును శత్రుపక్షములోని వాఁడే; మనమితనితోఁ జెప్ప నే
కూడదు (ప్రకాశము) ఎవఁడురా ? అక్కడ.

ప్రాతిగామి—(ప్రవేశించి) జయము జయము. ఏమియాజ్ఞ ?

దుర్యో—(ప్రకృతమ్ము తెలిపి ద్రౌపది నియ్యెడకుఁ దోడ్కొనిరమ్ము.

ప్రాతి—(నిష్క్రమించి మరలఁ బ్రవేశించి ) అయ్యా మీయాజ్ఞఁ దెల్పఁగా నామె
యిట్లనియె.

దుశ్శా—ఏమనియెను ?

ప్రాతి— భార్యను జూదమం దోడిన మహానుభావుఁ డిప్పటి కెన్నఁడును వినఁబడఁ
డు. అయినను దనోడి నన్నోడెనో ? నన్నోడి తనోడెనో ? కనుఁగొని మరల
రమ్ము. అప్పుడవసరమైనచో నేను వచ్చెదను " అనియెను.

ధర్మ—(తలవంచుకొనును)

దుర్యో—సరే, ఈధర్మసందేహము తానిక్కడికేవచ్చి చెప్పుకొనినచో సభ్యులు తీర్చె
దరు రమ్మని చెప్పుము పొమ్ము.

ప్రాతి—(పోయి మరలవచ్చి) అదిగో నాయమ చనుదెంచి యాకురువృద్ధుల వెనుక
నున్నయది.

దుర్యో—అక్కడ నెందుకు నిల్వవలెను ? ఇక్కడికే రమ్మనుము పొమ్ము.

ప్రాతి—(నిష్క్రమించును.)

దుర్యో—(చూచి జనాంతికము) తమ్ముఁడా వాఁడు భీమసేనునికి వెఱచునుగావున

క. నీవరిగి తోడితెమ్మది, కులముం గులటయగాటఁ గిల్బిషమనిశం
కావిలుఁడవు కాకు మహో !, యేవురు పతులుండి సాధ్వి యెట్లగునొక్కో ?

దుశ్శా—(జనాంతికము) అన్నా ! ఈపన్నగడ కుంతి యెందులకు బన్నినదనుకొంటివి? తన్నుఁగోడ లెప్పుడేని యాక్షేపింప కుండుటకుఁ జుమీ ! (ప్రకాశము) ఇదిగో తోడితెత్తును. (కొంతవరకు జని తనలో) ఓహో ! నన్నుఁజూచి యెక్కడికో పోవుచున్నదే !

ఉ. ఎక్కడికేగ ? దింక మగలేవురు నాకుఁ గలారటంచు బల్
నిక్కెదు విఱ్ఱవీఁగెదవు నేఁడు మదగ్రమువైతి వోసి ! నీ
కక్కసమెల్లఁ బోనడచు కాలము వచ్చెనులే యిఁకేటి ? క్రి
తక్కులు దాసివైతివిగదా ? పనిచేయుము చెప్పినట్లుగన్.

లేదేని నీమానప్రాణంబులు దక్కవు. దుశ్శాసనుండు చండశాసనుండని యెఱిఁగి మసలుకొనుము, (నిష్క్రమించును.) (తెరలో)

నేనేకవస్త్రను రజస్వలను దూరముగాఁదొలఁగుము ఇట్టిరూడఁ నేను గురుజనస్థానం బగు నాస్థానంబున కెట్లు రానయ్యెడిని ?

కర్ణు—(దుర్యోధనునితో జనాంతికము) సఖా ! చూచితివా ? ఎంతలో నెట్లు బొంకు చున్నదో !

దుర్యో—అట్టిబొంకులకు మనదుశ్శాసనుఁడు పాటించువాఁడు కాడు గదా ? వినుము తగిన యుత్తరము నే చెప్పుచున్నాఁడు ! (తెరలో)

ఆ. వె. ఏకవస్త్రవేమి ? యేకవస్త్రవె యగాదు, కాక విగతవస్త్రగావుగాద ?
దాసి కిన్నివగలు తగవు నీటక్కరి, తనము మానిరమ్ము తడయకిపుడు.

(శిరోజములు పట్టుకొని యీడ్చికొనివచ్చును.)

(భీష్మాదులు తలలు వంచికొని విచారింతురు.)

ద్రౌప—(శోకముతో) ఓహో ! కురువృద్ధులారా ! ధర్మనందనుండు దైవవశమ్మున నన్నొడినను నోడుఁగాక. మీయట్టి వివేకులుం గలసభలో నన్ను వీఁడిట్లు పరాభవింపఁ జూచి యూరకొనుట తగవేకదా ?

భీము—(విచారముతో) అన్నా ! ధర్మనందన !

క. ఓడితివి మమ్ము నలువురఁ, బాడియె వీరేమి మనల బాధింతురు ? పూఁ
బోడిఁ ద్రౌపదిఁ బణ మిడి, యాడుదురే ? యెందుగలదె ? యవివేక మిటుల్.

(క్రోధముతో) ఇట్టియెడల నిన్నేమిచేసినను దోసము లేదు. నీబాహువులు తగులఁబెట్టినఁగాని నాకోపము తీరదు.

అర్జు—(వారించి) అన్నా! శాంతింపుము.

క. ఆడెడిది జూద మందుం, బాడియెటుల్ తోఁచు? ధర్మపర్వనుఁ డితఁడే
జాడ జనునదియె ధర్మము; కూడ దనం జాలునంత కోవిదుల మొకో?

వికర్ణ—ఓహో! సభాస్తారులారా!

ఉ. అందఱు నాఁడువాండ్రు గలయట్టిరె యిట్టిసభ న్సతీమణి
న్నిందితఁ జేయఁగాఁ దగునె? నీమలమే? తినమొక్కొ? యన్నముం,
బందలకేని యిట్టికృతి పాడియె? లోకము మెచ్చునే? యశం
బొందెడి వారికిం జనునొకో? యిటు లూరక చూచుచుండుటల్.

కర్ణ—కుమారా! యనేకులు పెద్దలున్నయెడ నీకీయధిక ప్రసంగ మెందుకు? ఇంతకును నియ్యది పతివ్రతయైనచో నీవన్నట్టు లిప్పని యధర్మమే కావచ్చును. కులటలయెడ నిట్టి నీతులతో నవసరముండదు. మిన్నక కూర్చుండుము.

వికర్ణ—తండ్రీ! యిప్పట్లు గురువుల కెదురాడక తప్పక వచ్చుచున్నది.

తే. గీ. ధర్మసూక్ష్మమ్ము లెఱిఁగెడి ధన్యులన్న, దొరకరెక్కడనో కాని. ద్రుపదపుత్రి
కులటయే యనుకొందమక్కు లటకేని, మానసంతులొప్పరుకదా! మానహాని.

కర్ణ—(కొంచెము కోపముతో) అంతతోఁ జాలింపుము. పుంశ్చలికి మానహాని యొకరు చేయుటయెందుకు? తనంతనే సిద్ధించుచున్నది. తెలిసియుఁ దెలియని ప్రచారములు గట్టిపెట్టుము.

దుర్యో—తమ్ముఁడా? పాండవులయు ద్రౌపదియొక్కయుఁబట్టమ్ములొలువుము.

(పాండవులు తమపైవస్త్రమ్ములుదీసి యొక్కెడ నుంతురు.)

దుశ్శా—(ద్రౌపది పైఁటకొంగు పట్టుకోఁబోఁగ నామె తొలఁగించి చనఁగా నతఁడు వెంటనంటి చీరలాగును)

ద్రౌప—మ. కరుణాదూరత నూరకుండి రయయో గాంగేయముఖ్యుల్ మహా
పరిభావమ్మున కోర్వరామిఁ దలలన్ వక్షమ్ములోఁ గ్రుక్కిదు
ర్భర దీనస్థితి నున్నవారలు పతుల్ రావే ననుంబ్రోవవే!
శరణం బెవ్వరులేరు నాకునిఁకఁ గృష్ణా! దీనసంరక్షణా!

దుశ్శా—(తనలో) క్రింద నొకచీరయున్నదే! (మఱల చీరలాగును)

ద్రౌప—మ. తరుణీరత్నము గాదొ ? యా సిరి ప్రమాదంబెప్పుడున్ జెందదో ?
త్వర నీకుం దగఁ జెప్పి పంప దదియే భాగంబు లోనెంచెనో ?
సరి యామాటల కేమి ? చెల్లెలని యిచ్చన్ గొంత చింతింపుమా ?
శరణం బెవ్వరు లేరు నాకు నికఁ గృష్ణా ! దీనసంరక్షణా !

దుశ్శా—(యథాప్రకారముగా నుండుటఁ జూచి మరలఁ జీరలాగును.)

ద్రౌప—మ. గిరి కేలం ధరియించి గోపకుల రక్షింపంగ లేదే ? వడిన్
గరిఁ గాపాడఁగ లేదె ? చక్రమున నక్రమ్మున్ విదారించి, ని
ష్కరుణాదృష్టిని నన్నుఁ జూడఁ దగవా ? కాపాడవా ? సోదరా !
శరణం బెవ్వరు లేరు నాకు నికఁ గృష్ణా ! దీనసంరక్షణా !

దుర్యో—(కర్ణునితో) సఖా ! చూచితివా ? ఈబంధకి చాతుర్యము. ఎన్నివస్త్రమ్ములి మిడ్చి కట్టికొన్నదో !

కర్ణ—ఇది కడు విచిత్రముగా నున్నది. (యోజించి) ఇన్నివస్త్రమ్ములిమిడ్చి కట్టికొన్న దనుటకును దోఁచకున్నది.

దుశ్శా—ఓసీ ! పంచభర్తృక !

గీ. ఎపుడుగాని యసత్యమ్ము నెఱుఁగఁడనుచు, నీదుభర్తను వర్ణింతురుగాదె ? జనులు
అట్టివానికి భార్యవై యెట్టులంటి ?, వేకవస్త్ర నటం, చిన్ని కోకలుండ.

భీష్మ—(తనలో) ఓహో ? ఆపద్బాంధవుఁడగు శ్రీకృష్ణునిదయ ద్రౌపదిని గాపాడినది
(ప్రకాశము)

ఉ. ఎందుకు నేను గల్గి ? మఱియెందుకు ద్రోణుఁడు గల్గి ? యక్కటా !
వంశ విచిత్రవీర్యజుఁడు పాపి తనూజులఁ గాదనండు వీ
నిం దునుమన్ వలెన్ విదురునిన్నను ద్రోణునిగాదటంచు నీ
నిందితవైనజూద మనినీతుఁడు తా నిటు సమ్మతించు నే ?

(కత్తి దూసి ధృతరాష్ట్రునిపై కరుగఁబోవ విదురుఁడు వారించును)

ధృత—తమ్ముఁడా ! యేమి జరుగుచున్నది ? ఎందులకీకలకలము ?

భీమ—(కోపముతో) ఓయీ ! నీకుఁ గన్నులు గానరావు గాని చెవులు వినరావా ? పాంచాలి పెట్టుకొన్న మొఱ్ఱవినియును; వినని యట్లు నటించుచున్నావుగా ? కానిమ్ము,

శా. పిన్నల్ పెద్ద లనేకు లున్నసభలోఁ బెంచేది దుర్మార్గుఁడై
వన్నెన్ వాసియు నుంత చూడక కటా ! పాంచాలి నీరీతిగా

బన్నం బంధగఁజేయు నీఖలుని నిర్బంధించి వక్షస్స్థలం
బు స్వైనై పగిలించి శోణితము నామోదంబుమైఁ ద్రావెదన్.

ఈదుశ్శాసను నిట్లు చేయనైతి నేని ?

క. అధముండ జనుఁడఁ బూర్వపుఁ, బృథివీశులగతికిఁ దప్పవెకలితి గుప్త
ప్రథమావతారమూర్తిని, పృథానిహంతకుఁడ నింక వసియ్యమిటికిన్.

దుర్యో—(తనలో) అధముఁడవే కాకున్నచో భార్యకట్టి యవమానము జరుగుచుండ నెందుల కూరకొందువు ? నీమాటట్లుండ నీభార్య యనేకవిధములచే నధమురాలైనదిలే?

వికు—అన్నా ! యెందుల కిట్లు తెలుఁగనట్లు నటించెదవు ?

తే. గీ. చెప్పలేద ? వికర్ణుండు చెవులు లేవ, అతనిపాటి యోగ్యుండు ధీయుతుఁడు జ్ఞాని
యీసభనొకండుగలఁడె ? నీయిష్టమింక, కురుకులనుడంగ జూదంబు జరుపువాఁడె.

నీకోపముండు దుశ్శాసనుండు ద్రౌపదిం బలాత్కరించి చీర లొల్చుచున్నాఁడు అంగులకు
సుయోధనాదులు సంతసించుచున్నారు.

దుశ్శా—(తనలో) అక్కటా ! విప్పి విప్పి విసువెత్తినది. చీరలరానుఁ బద్యాక్ర
యములుగా నైనవి ! ఇఁక నేమిచేయుదును ?

ద్రౌప—(దుఃఖముతో) అక్కటా ! ధర్మజ్ఞులారా ! అట్టిద్రుపద మహారాజునకుఁ బట్టి
నై పరాక్రమైకధనులగు సోదరులకుఁ దోడఁబుట్టువునై, విపక్షగజహర్యక్షులగు పాం
డవులకు ధర్మపత్నినై యేనిట్లుపరిభవం బంగుచుండం జూచి మీగందఱును మిన్న
కుండెదరు గా! ఇది యేమి న్యాయము ? పోనిండు నేను వీరికి దాసి నేమో
తెల్పుఁడు ? దాసినే యనుకొందు. అయిననో నిట్టి పరాభవ మొందఁదగిన
కార్యమేమి యొనర్చితిని ?

భీష్మ—(విచారముతో) అమ్మా ! ద్రుపద రాజనందని !

ఉ. చచ్చినవానిపోల్కిఁ బెలుచన్ మతిపోయిన వానిమాడ్కి నే
నిచ్చటనుంటి నీశ్వశురుఁ డేమనుకొంటివో ? నాలిమ్రిప్పు బల్
కుచ్చితుఁ, డెందుకీవు మముఁ గోరెదు ? ధర్మము చెప్పనుంచు న
ద్వ్యచ్చరితుండు ధర్మజుఁడు దానిది చెప్పనలేఁ బతీమణి.

నీ కేమియుం గొదవ రానేరదు. ఇక్ష్వాకువంశ నాశనమ్మునకై యీదురోదరం బేర్పడినది.

కర్ణ—(ఏకసక్కెముగా)

తే. గీ. తరుణి ? యయ్యుడిగొడ్డు పందమునవిడువ, గొందఱలనెను బతులిందఱుండఁజేసి
ఏమి సార్థక్య మిందఱుహీనులుండి, తగినకూకునొండొక్కరుఁ దగుబుకొనుము

దుర్యో—(విలాసముగాఁ జూచి తనతొడఁ జూపించును.)

భీము—ఉ. తొడఁజూపించెదురా దురాత్మ ! తులువా ! ద్రోహీ ! కులఘ్నా ! జడా !
వెడఁగుం బోక లడంపఁజాలడొకొ ? యీభీముండు, కామానలం
బుడిపింతు న్నిను మోరిపాపి ! గదచే నూరుద్వయంబుం బొడిం
బొడిగా జేసినయప్పు డేడ్చెదవులే పోత్పేది బల్ పేదవై.

(మండిపడి మీఁదికురుకఁబోవును.)

భీష్మ—కుమారా ! యిది సమయము గాదు శాంతింపుము.

అర్జు—అన్నయ్యా ! శాంతింపుము.

ద్రోణు—కుమారా ! పవమాననందన

క. కురుకులము నశించుటకై, దురూహలు జనించె నిట్లు దోర్బలమునకుం
దతికాదు ధర్మనందను, మరియాద న్నిలుపు మయ్య మముఁ గనియైనన్.

ధృత—(తనలో) అక్కటా ! నాకొమరు లెంత దుర్మతులైరి ? సుహృద్ద్రోహత మెంతవ
అకు వచ్చినది ? ఇఁక నేనెట్లు లీయుపద్రవము వారింతును ? (యోజించి) ఇట్లుగాఁ
గాక. (ప్రకాశము) నాయనా సుయోధనా! ఏమియీ యాగడము.

ఉ. ఏఁడులు హెచ్చువక్కొలఁది నేవపుబుద్ధులు నీకు హెచ్చెనా
నాఁడె నశింపఁజేసెదవె ? నాకులశీలములెల్ల, నుంతమో
మోడకద్రోపది న్సతి నయోనిజ నింత యనాదరింతె ? యీ
కూడని చెయ్వు లెట్టులొడఁ గూడెనురా ? చనురా దురంతనుల్

క. కడు యోగ్యులైన పాండవు, లిడుమలపాలైరి నీవు హేతువుగ, నిఁకే
నుడుగుము దుండగపున్నడ. వడి పచ్చనికొంప మాపఁ బాడియె పుత్రా!
(పాంచాలిదిక్కు) అమ్మా ! ద్రుపద రాజనందని !

క ఎఱిఁగియుఁ నెఱుఁగని తులువల, దురాత్ములను దుండగులను ద్రోహులమమ్మున్
భరియింపుమమ్మ నానుతు, తిరస్కృతిన్ మఱవుమమ్మ తేఁకువకలిమిన్.

ఈతప్పునకై నీకేయ్యది యిష్టంబయ్యది యడుగుము ? చేయుటకు నిచ్చుటకు సంసిద్ధుఁ
డనై యున్నాఁడను.

ద్రౌప—అట్లు వరమొసంగెదవేని ధర్మపుత్త్రుని దాస్యమువలన విముక్తుం జేయుము.
దానిచే నయ్యనఘుకొమరుం డగుప్రతివింధ్యునిఁ గురుకుమారులు దాసపుత్త్రుండని
యాక్షేపింపకుందురు.

ధృత—ఇచ్చితిని. మఱియొండు గోరికొనుము ?

ద్రౌప — ధర్మనందనుతమ్ములు తమతమ శస్త్రాస్త్ర సాధనమ్ములతో దాస్యమువలన విముక్తులగునట్లొనరింపుము.

ధృత — ఇచ్చితిని, మఱియొండు గోరుము.

ద్రౌప — ఇంతకన్న క్షత్రియసతికి నధికారము లేదుగదా !

ధృత — అమ్మా ! నీయోరిమికి సంతసించితిని. నీవు కోరకున్నను నేనే యిచ్చుచున్నాను. కైకొనుము !

తే. గీ. ద్యూతమున నేఁడు ధర్మజుండోటుఁవడిన, యెల్లరాజ్యమునొక్కింతయేని మిగుల
కుండ నీకిచ్చితిని మోదమొందుమమ్మ, దుస్సలయొకండు నీవొండె ? ద్రుపదపుత్రి!

శకు — (జనాంతికము) కుమారా !

తే. గీ. ఎంతకష్టించి తెచ్చిన నేమిఫలము ? వమ్ముచేసె మనపరిశ్రమమ్ము రాజు
కోరకుండఁగ నేయిచ్చెనూరకీతఁ, డొకఁడుగణియింప గుణియించు నొక్కఁడకట !

దుర్యో — (జనాంతికము) అవును; ఈవృద్ధులమూలమున మన ప్రయత్నములన్నియు నిట్లనే యగుచున్నవి. (యోజించి) ఎవరొప్పుకొన్నను నిందులకు దురభిమాన గ్రస్తుండగు భీమసేనుండు మాత్ర మొప్పికొనఁడు.

దుశ్శా — అవును నీవనినట్లే కాని యొకవేళ నాతఁడును నొప్పుకొన్నచో నుపాయమేమి ?

శకు — ఉపాయమున కేమున్నది ? తిరిగియు జూదమని పిలిచిన ధర్మజుఁడు వెనుతీయువాఁడుకాఁడు. అయ్యెడ నింకొకయుక్తి పన్నుదము.

ఉ. ఓడినవారు కాననను నుండఁగవలె పదిరెండు నేఁడు, లా
కేఁడతిగూఢవర్తనమెయిం జరియింపఁగ నొప్ప నయ్యెడన్
జాడ యెఱుంగ వచ్చినఁ బునర్వనవాసము గూఢవాసమున్
బాడికిఁ దప్పకుండ సలుపవ్వలె నియ్యది పందెమయ్యెడన్.

అని యేర్పఱచి యోటుపఱచి యడవులకుఁ బంపుదము.

కర్ణు — ఇది కడుఁజక్కని యుపాయమే కాని నన్నడిగితిరా —

ఉ. పోరిజయించి రాజ్యమును బొందుట మయ్యది కీర్తినిచ్చు బెం
పారును దానఁ దేజము, సమస్తజగమ్ములు మెచ్చ నెవ్వరు
న్నేరు మెదల్పలేరు శమనుం డెదురైన నదల్తు గెల్తు నివ్వా
రొకలెక్కయె యొక్కొ ? విలుపట్టుట కేమిఫలమ్ము ? భూవరా ?

శకు — నీవు చెప్పినది తుట్టతుద కాచరింపఁ దగినయది కాని ప్రథమమున నేతగినది కాదు, మనమిప్పుడియ్యెడనుండి యీసంగతుల నెఱిఁగించి వృద్ధరాజాజ్ఞమ్మునకు

సమ్మతించినవారమగుదుము. కావునఁ బోవుదము, పదుండు. (దుశ్శాసనకర్ణులును వికర్ణుఁడును నిష్క్రమింతురు.)

ధృత—తండ్రీ ! ధర్మనందన !

క. నీవు కడు మంచివాఁడవు, కావలెనె నాకొమరులు కావిరమునఁ బరి
భావము సైఁపుము రాజ్యము, నీ వీయది కిచ్చిన గమ్మత్ర నోరిన్ గొనుమీ.

క. మోహమునఁ దప్పు లన్నియు, ధీరులు సయిరింప వలయుఁ దలియుదు తన,
కెవ్వారలు చెప్పిన వినఁడు కు, మారుఁడు నాకెల్లగతులు మారకుఁ డయ్యెన్.

ఏమి సేయుదును ? నీవు నాయందు గమభక్తుండవు నీ కెర్గు గలిగెం గదా! యని విచారించుమంటే నన్నుం జూచి నాకొమరులయెడఁ బగ దిగఁద్రావి యథాపూర్వముగ నింద్రప్రస్థపురమునకుం జని రాజ్యం బేలుకొనుము.

ధర్మ—జనకునాజ్ఞ శిరసావహించుచున్నాఁడను.

భీము—(కోపముతో)

మ. కొలువిం గాల్చుచు నీగమున్ జిలుకునీకూరాత్మ వాక్షఫణిన్
బరిభావంబు దలంపకే శిరము సూఁపం జెల్లునే ? దీనసం
బరముంగల్గెన ? యింతదీనదశయే ? భాగ్యాకృపాసంభృత
స్థిర నేలింతునె ? భీమసేనుఁ డకటా! సిగ్గేది ధర్మాత్మజున్.

ఉ. ఉత్తమమధ్యమాధములు లొక్కటికొక్కటి తీసిపోవు నీ
విత్తములందొకండు తనవృత్తికిఁ గైకొనఁ జెల్లుగాక స్త్రీ
విత్తము నుత్తముండును వివేకియు నొయ్యననందనుండు దా
నత్తికి నత్తునంత యధమాధముఁడే ? మృగులైర ? సోదరుల్.

అర్జు—అన్నా! ప్రకృత మీసూచన యేమియు? భార్యకృపచేత నవియేలయనుకోవలెను? ఆర్యకృపచేత నని యనుకొందము. భవితవ్య మెట్లు జరుగునో అట్లే జరుగును. పోవుదము రండు (పాండవులు సతీసమేతముగా నిష్క్రమింతురు.)

ద్రోణు.—రాజా ! కడకు మంచిపని చేసితివి. ఈకారణమున నీకు లగ్గు గలుగుఁగాక. (తెరలో) దుర్యోధనమహారాజుగారు తండ్రిగారితో నేదియో యాలోచించుటకు వచ్చుచున్నారు గావున సభ్యులందఱును జనుఁడు.

(ద్రోణభీష్మాదులు నిష్క్రమింతురు.)

దుర్యో—(ప్రవేశించి) తండ్రీ!

క. నీ కేమి వెట్టి యెత్తెనె ?, యాకోడలియందుఁ బ్రేమ మంతగ్గలమే ;
యేకారణమున రాజ్యం, బాకులటకు భార వోసి తకటా ! చెపుమా.

ధృత—(తనలో) అప్పుడే పోయి యెవరో యీసంగతి వీనికిఁజెప్పినారే (ప్రకాశము)
నాయనా ! ఈయకున్న నాభీముని ముందు మనకు బ్రతుక వశమటోయీ !

దుర్యో—మంచిది ; అభీమున కిప్పుడు మాత్రము మంచివారమైతిమా ? ఏకారణముననో
చిన్నప్పటినుండి మేము పరస్పరవైరులము; అదిగాక.

ఆ. వె. కొఱవి వెట్టి నెత్తి గోఁకికొన్నవిధానఁ, బాము నింట నుంచుపగదిఁ బాండు
పుత్రకులను బరమశత్రుల రాజ్యము, నందనుంచు టెట్టు ? లర్హ మకట !

ధృత—(తనలో) వీఁడెట్లును వృద్ధినొందువాఁడు కాఁడు. నే నేమి సేతును ? (ప్రకా
శము) అప్పటికి నాకుఁ దోఁచినచందమున వృద్ధసమ్మత మగుగతి నట్లుచేసితిని; ఈ
మాటకు నే నన్యథా సంచరింప వీలులేదు. పయిననీయిష్టము.

దుర్యో—అట్లయినచో వారల నింకొకపరి జూదంబాడుటకుఁగాఁబిలిపింపుము.

ధృత—(తనలో) అక్కటా! యేమి చేయుదును ? (ప్రకాశము) తిరిగియుఁ బాంచాలిని
బరిభవింపఁదలయు ననియేనా ?

ఉ. అన్నకు నోడి భీముఁడును నర్జునుఁడున్ గవలున్ సతీమణిన్
బన్నము సేయునప్డు విముఁబందల నొప్పరికించి రింక వాం
డ్రిన్నను గిన్నుసుం దలఁప కాగ్రహమూర్తి మెయిన్ గడంగి మీ
యున్నతి రూపుమాపుదు గదో ! యిపు డేటికి జూద ? మాత్మజా-

దుర్యో—చేసినపనియే చేయుటకు నేనంత వెఱ్ఱివాఁడ ననుకొంటివా యేమి ?

క. ధనసంబంధమ్మును స్త్రీ, జనసంబంధమ్ము రాజ్యసంబంధము లే
కనివార్య మైనవేళ్లోక, పనిపఁగముగఁ జేసి యందుఁ బర్గింతు మొగిన్.

ధృత—అట్లయినచో మీతల్లితో యోజించి పిలిపింతును. ఇప్పటి కీవిచారము కట్టిపె
ట్టుము. (అందఱురు నిష్క్రమింతురు.)

గద్య.

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వర విరచితం
బగు పాండవప్రవాసమ్ము నందుఁ
జతుర్థాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవప్రవాసము.

## పంచమాంకము.

(అంత నొకదాసి ప్రవేశించును.)

దాసి—(తనలో) నాయొడయురాలగు నూర్వశి యర్జును విడిది కరిగి యతఁడేమి యొనర్చుచున్నాఁడో చూచిరమ్మనియెఁ గావున నరసిపోయెద. (పరిక్రమించి యాకాశముఁ జూచి) అప్పుడే భగవంతుఁడగు చంద్రుఁడుదయించినాఁడు. ఇఁక నాలస్యమొనరింపఁదగదు. (పరిక్రమించి చూచి) అదిగో నర్జునుని యనుచరు లటుపోవుచున్నారు. వారలవలనఁ దెలియకున్న పిదప నాపెం దీసికొనివచ్చెద. (నిష్క్రమించును) (ప్రవేశము) (అంత నూర్వశి చెలికత్తెతోఁ బ్రవేశించును.)

ఊర్వశి—(తనలో) మనోరథము నెఱవేఱెడినా ? నెఱవేఱకేమి? ఇందులకొక సూచన గన్పట్టుచున్నది. ఏమన, ఇంద్రుండు తనకుఁ దానయి “చెలీ నీవీ రాతిరి నాకొమరు కేళీగృహమున కరుగు” మని యాజ్ఞాపించెఁగదా ! (సంతోషముతో) చిరకాలానురక్తనగు నాకిది యెంత యనుకూలమైనయాజ్ఞ ! (ప్రకాశము) చెలీ ! ఇఁక నెంతదూరము పోవలయును ?

చెలి—అదిగో నయ్యదియే మాడుగు.

ఊర్వ—అట్లయిన నేనియ్యెడ ద్వారమ్మున నే యుండెదను గాని నీవరిగి నారాకం జెప్పుము.

చెలి—అట్లనే యొనరించుచున్నాను. (భవనములోఁ బ్రవేశించుట నభినయించి) అడుగో, ఆయొడ శయ్యామాత్ర సహాయుండై యర్జునుఁడున్నవాఁడు పోయి విన్నవించెద. (అంతయథోక్తముగా నర్జునుఁడు ప్రవేశించును.)

అర్జు—(తనలో)

క. అన్నలు దమ్ములు సతియును, నున్నారు వనమ్మునందు నొకఁడనయి యే
నిన్నాకమందు సుఖినై, యున్న ఫలం బేమి ? యెప్పుడో ? యేగుటిఁకన్.

రేపటఁ దండ్రితోఁ జెప్పి యొప్పించి యాజ్ఞఁగొని వేగమ యన్నన్ జూడఁ బోవలయు.

చెలి—(సమీపించి) మహారాజా ! జయము, జయము. ఊర్వశి యింద్రప్రేరితయై వ
చ్చి ద్వారంబున నిల్చియున్నయది.

అర్జు—(తనలో) ఏమి ? ఇట్టిసమయమ్మున నెందుకు రావలయును ? అందులోఁ దం
డ్రి ప్రేరణకూడ నెందు కుండవలెను ? (ప్రకాశము) ప్రవేశపెట్టుము.

చెలి—చిత్తము. (పరిక్రమించి యూర్వశితో) అమ్మా సెలవైనది.

ఊర్వ—నీవరిగి మరల వేకువజామునకు రమ్ము.

చెలి—(నిష్క్రమించును)

ఊర్వ—(ప్రవేశించుట నటించును) ఔరా ! ఇతని నింతకు మున్నింద్ర సింహాసనంబు
నఁ జూచినప్పటికన్న నిప్పు డెక్కుడు సొబగు గన్పట్టుచున్నదే ? (యోజించి)
కాదు, కాదు. ఇది రాత్రిసమయముగదా ! ఈప్రభావము దానిదియై యుండు
నా ? అదియును గాదు. స్వతోరమణీయములగు వస్తువులు క్రమక్రమముగా నాస
గొలుపుట సహజమై యున్నది.

అర్జు—(శయ్యడిగ్గి చేతులు జోడించి)

క. కౌమరునిపై దయకలిమిని, నమరాధిపు డనుపఁ జూడ నరుదంచితె ? యో
యమ ? సంతోషమ్మయ్యెను, శ్రమయేమిటి ? కేన యటకు ? జనుదేరనొకో ?

ఊర్వ—(తనలో) ఆహా ! యేమి యీవినయము ? కాని యిందీతఁ డేలొకో నాపై
మాతృభక్తిం గనఁజేయుచున్నట్టున్నాఁడు. (యోజించి) కాదుకాదు. తన
కులదేవతలయందుఁ గలగౌరవాతిశయముచే నిట్టులాడి యుండనోపును. (సంశ
యముతో) కౌమరునిపైననుగ్రహ మనఁగా నేమో ? ఇటశ్లేషపొడకట్టుచున్నది
యౌవనవంతుఁడనైన నాయందలి ప్రేమచే వచ్చితివా ? యని యతని యాశయ
మైయుండును. (తలవంకించి) అట్లయినచో 'ఓయమ' యని యేలసంబో
ధించును ? (యోజించి) సంబోధించుటకేమి ? ఇదిగౌరవార్థము కావచ్చును, ఐన
ను వావివరుసలతో వేశ్యలకేమి యవసరము ? ఇతఁడు నన్నుధుర్యముగాఁ గావిం
చియేయున్నాఁడు లేనిచో నిట్టిసమయమున నొంటరిగానున్న తనయొద్దకు వచ్చుట
కేల యంగీకరించును ? ఇదిగాక "నేనే నీగృహమ్మునకు రాదలఁచి యున్నాఁడ'
నని యెందుకుఁ జెప్పవలయును ? అయినను గొంచెము మాటలాడిన పిదపఁగాని
నిశ్చయము తెలియదు. (ప్రకాశము) కుమారా ! (నాలుకకఱచుకొని తనలో) అ
క్కటా ! నేనుగూడ సందిగ్ధార్థముగనే సంబోధించితినే ! (ధైర్యముతో) కాని

మ్ము; అతఁడు మూర్ఖుఁడా యేమి ? యీశబ్దము యథావసరంబునే న్యాయముగా బోధించునని తెలియకపోఁడు (ప్రకాశము) కుమారా !

ఆ. గీ. వ్యాసుఁ డిచ్చినమంత్రమ్ము పఠన చేసి, యిమ్మహాదేవు నారాధన మొనర్చి
పాశుపతమును గైకొని స్వర్గలోక, మరుగుదెంచుటచే ధన్యుండ నైతి.

అర్జు—(వినయముగా)

తే. గీ. జన్నములు చేసి తపములు సల్పి గాని, పొందఁగారాని యీలోకమునకుఁ దండ్రి
యనుమతించేసి వచ్చితి నక యిట్లు, తాలిమాలిమిఁ బల్కు టెంతయును వింత.

ఊర్వ—రాజాగ్రణీ ! నాయభిప్రాయ మిది.

క. స్మరసుందరుఁడ వైని, గ్గగనాధునికన్న మేటిశౌర్యమ్మున కా
కరమగు నీపరిచయమున్, బొరసిన లోకమ్ము స్వర్గమున కధికంబౌ.

ఉ. కానలు లైనకౌరవుల కాఁగణమై వనవాస మబ్బె మీ
కేవురకున్ సతీమణికి, నియ్యది మీ కతికష్ట మైనను
భావుకమయ్యె మాకుఁ, గనుపండువుగా నినుఁ జూచుభాగ్యమా
యీవగఁ గాక కల్గునె ? మహేంద్రుఁడు మేము నీకు లక్ష్యమే.

అర్జు—(తనలో) ఈపెవాగ్వైఖరిం జూడ నేదోవిధముగ బోడకట్టుచున్నది. ఇంతకు నియ్యోడకు రాగత మేమైయుండునో ? (యోజించి) మామటకేరైన నిసివేళ నేలరావలయును ? ఇది తగదని చెప్ప యవ్వలకుం బంపుదునా ? (సంశయించి) తగదని చెప్పుట కిప్పటి కీమె చేసినయకృత్య మేమున్నది ? ఇట్లుగాఁగాక (ప్రకాశముగా)

తే. గీ. ప్రొద్దు వోవుచు న్నది పురుషులెవరు, వెంట లేకుండ వచ్చితివొంటి నింటి
కరుగఁగానలెఁ గాఁబోలుఁ దెరువుగూడ, నింతనఖినురాదు నీవిపుడ చనుము.

ఊర్వ (తనలో) ఇతనిగాంభీర్యము కడుశ్లాఘనీయము. వలచినచో నిట్టివానినే వలవవలయును. (లేని కోపముతో)

ఉ. వచ్చినకార్య మేమనవు భావ మొకింత తేరఁ దేలనీవు నా
కచ్చెరువయ్యెఁ బూరుషుల కక్కట ! యింతటి ధైర్యముండునే ?
మెచ్చఁగవచ్చు నిన్ను, వినుమీ వచియించెద నాకు నేనయై;
వచ్చెమనంబు నీకడకు నన్నిటఁ దెచ్చె నిఁకేడ కేగెదన్.

తే. గీ. నారదాదులవలన నీనామరూప, ములను వినిని దగ్గనమ్మనను రాఁగఁ
నెదను వేచుచునుండ నదృష్టమిట్లు, తనకుఁ దానయి పండె నుదారచరిత.

అర్జు—(తనలో) ఓహో! యీమె తనయందుఁ దనభావము స్పష్టపఱచినది. కాదు కాదు. మొదటనుండియుఁ బ్రతిపదమునను సత్కారకవితారచనం బోలె నేనొకవిధమునఁ బ్రకృతమును సూచించుచునే యున్నది. ఇందున్న నుంపుడుకత్తెయగుటచే నీపె నాకుఁ బరమపూజ్యురాలును దల్లివంటిదియును గావున నిందుల కంగీకరించుట యిహపరలోకదూష్యము. (ప్రకాశము)

చ. తెలిసె భవన్మనోరథము దేవవిలాసిని? నీకు నేతయా
నలఘుఁడు నాకుఁ దండ్రియగునప్పుడు తల్లివి నీవు కావె? యి
ప్పలుకులు విన్న నెవ్వరును బాపమటంచును గోయరా? నీ
తలఁ పసమంజసం బగుఁగదా? పగదానవె? లేకయుండినన్.

ఇదిగాక మావంశజుండగు పురూరవునకు నీవు కొంతకాలమ్ము భార్యవని వింటిని. దానం జేసి నాకు బరమపూజ్యురాల వగు నవ్వుకదా! కావున నాయెడ నాగ్రహింపక యీతలఁపుడిగి నన్ననుగ్రహింపుము.

ఊర్వ—(తనలో) ఓహో! మొదటనే యీతఁడిట్టి యభిప్రాయమును సూచించినాఁడు. నేనే పొరఁబడితిని. కానిమ్ము ఈయంశమున కుత్తరమే చెప్పలేకపోదునా? (ప్రకాశము) రసికవరా! ఈమాత్రమెఱుఁగకయే నేను నిన్నుఁ గామించితిననుకొంటివా?

తే. గీ. భూమిలోకపు మాజాతి భామినులకు, వావివరుసలతో ననావశ్యకంబు
స్వర్గమున నున్న మాకివి చాగు టెట్లు? పల్లెనేలేని కట్టెట్టు? పట్టణముల

ఇదియిట్లుండుచును రసికహితులకు స్వర్గంబు నియతమని నీవెఱుఁగనిది కాదుగదా!

మ. ధృతరాష్ట్రాత్మజు లొక్కనూర్గురు భవత్తేజోనలంబందు నా
హుతి గాఁబోదురు నేఁడు రేపటు, సమాయోగంబు మాతోడ నా
శతమున్ గాంచక యున్నె? వారితనుజాల్ సంబంధమా మీఁదటన్
బ్రతిషేధింతురె? నేఁడె పుట్టినదొకో? స్వర్గంబు రాజోత్తమా!

అర్జు—పితృప్రేయసీ! నీవు వచించిన సమాధాన మిచ్చోడల సరిపడదు.

క. దేహాంతరమ్మునందే, యూహాలు జనియింపకుండుటొప్పును నొకటౌ
దేహమ్మున నీకృత్యం, బాహా! యంగీకరింతునా? వదలేనిన్.

ఊర్వ—(సంతోషముతో) త్రోవలోనికి వచ్చితివి.

తే. గీ. అన్నదమ్ములరగు మీకు నైదుగురికి, ద్రౌపది యొకతె కాకదె? భార్య. యీవివేక
మచట నేమాయె? జ్యేష్ఠునిల్లాలు కాక, తండ్రియుఁ బుడుకత్తెయే తల్లియగునె?

"పితృసమో జ్యేష్ఠ" యనుట నీకు నేను జెప్పఁగలయునా?

అర్జు— (తనలో) ఈప్రశ్నమునకుఁదగిన సమాధానమే లేదు. అయిన నిట్లనుఁగాక. (ప్రకాశము) ఇత్యాది మాతృశాసనమ్మునను కృష్ణద్వైపాయనుని యును మతమ్మునను బూర్వజన్మసంస్కార విశేష వశమ్మునను శిష్టసమ్మతంబయ్యె, దాని నుదాహరణంబుగఁ గైకొని మనమేకాదిక నెవ్వరును బ్రవర్తింపరు. ప్రవర్తింపను గూడదు.

ఊర్వ—(సంతోషముతో) మరలఁ ద్రోవలోనికే వచ్చితివి. ఇత్యాది పితృశాసనము నీ తండ్రియాజ్ఞ లేనిచో నాకెంత యనురాగమున్నను నింత ధారాళముగ నేను రాఁ గలుగుదునా? ఇఁక నీ కేమిసందియము ?

అర్జు—(తనలో) ఎక్కడికక్కడికి నేదో యొక దురుద్ధరమగు యుక్తి చెప్పుచున్నది. వేశ్యలన చతురిమకుఁ బుట్టినిండ్లు కదా !

క. పరదేశములరయుట ధీ, వరమైత్రియుఁ రాజసభల వర్తించుట శా
స్త్రరసము లెఱుఁగుట వేశ్యా, పరిచితియును నైనుగల్గువాఁడు చతురుఁడౌ.

అని చాతుర్య సంపాదన సామగ్రిలో వీరల పరిచయమునుగూడఁ బెద్దలు బరిగణించి యున్నారు. అందులో దేవవేశ్య! ఈమె కుత్తరము చెప్పఁగలను ! ఎట్లైని యీ విషయమ్మునుండిమాత్రము తప్పించుకోవలెను. (ప్రకాశము)

ఆ. వె. తండ్రియాజ్ఞగనుక తప్పదు నీకంటి, వింద్రుఁడిట్టియాజ్ఞ యిడెనయనుము
అమరవరులదైన యాచారమునుబట్టి, యేను మానవుండ నెట్లు నడతు ?

ఊర్వ—ఇంద్రనందనా ! నీవు మానవుఁడవని నీలో నీవనుకొనవలసినదే కాని యొరులు విశ్వసింపరు. మానవమాత్రుఁడవు కావనుటకుఁ బ్రమాణ మింద్రనందనుఁడవగుట యొక్కటియే కాదు.

సీ. అంగారవర్ణుని నవలీలమై జయింపఁగ నేర్చుటెట్టులో ? మనుజుఁడొకఁడు
అమరేంద్రునిర్జించి యగ్నిచే ఖాండవంబు బేర్పింప నేర్చునే? యితరుఁడేని
మాయాకిరాతు నుమానాథు నిర్జింపఁ దరమెట్టులగు ? నొక్క నరవరునకు
మేనితో స్వర్గంబు రా నేర్చునే ? యొట్టిఘనతపశ్శాలియౌ మనుజుఁడేని
ఇంక నెన్నినియును గలవీవు నరుఁడ, వింతకయుఁ గావనుచుఁదెల్పు హేతువులు న
రుండనెడిపేరు నీకు నొక్కంటు మాత్ర, మున్నదది నేతిబీఱకాయన్న పగిది.

లేదా? ఇత్యాది నీవు పూర్వజన్మంబున నరనారాయణులలో నరుండవగుటఁజేసి కలిగిన పేరు కావచ్చును. ఆ నరనారాయణులు దేవతలకన్నఁగను నధికులు. నన్ను, ఆ నారాయణమునియేకదా తన యూరువునుండి సఖీసమేతముగ నిచ్ఛామాత్రమ్ముగ

సృష్టించె. దానం జేసియే యే నూర్వశి నైతి. ఆ యాయీ హేతువుల నిర్ణయములలోని వాఁడవే యగుటచే స్వర్గలోకాచారములం బట్టి చరించుట కే యభ్యంతరమును నుండదు. కావున నీ వందు విచారంబు దక్కి నన్ను మన్నింపుము. మదనుండు కాలహరణమ్మునకు నోర్చువాఁడు కాఁడని పరేంగితజ్ఞులకు వేఱ చెప్పవలయునా ?

అర్జు—(తనలో) ఓహో ! తుదకు సుతిమీఱుచున్నది (యోజించి) కాని యీమెయే. నాకొక యుక్తికిఁ ద్రోవఁజూపెనది. దానిచే నిరుత్తరయగుఁ గాక (ప్రకాశము) జనకమనోహారిణీ !

మ. నరనారాయణు లన్నదమ్ములెకదా ? నారాయణోరూద్భవన్
దయఁజెన్నిన్నను గూఁతురం జెఱఁగియున్ ధర్మంబు వోనాడి ముం
దరయన్ జాలక కైకొనన్నగఁడె ? కంసారాతి నీతండ్రి, ము
ప్పయుఁ డీతండని గేలిసేయరె ? ప్రజల్, కామాంధశీల్ కూడునే ?

ఊర్వ—(నవ్వుచు) ఇందులకా నీవు జంకుచుంటివి ? కృష్ణుఁడు తనచర్యలు నిర్దుష్టము లైనప్పుడుకదా నిన్ను నవ్వవలయు. అతఁడు నాకుఁ దండ్రియే ? అయినను బ్రసంగవశముచేఁ జెప్పవలసివచ్చినది.

తే. గీ. గొల్లయిల్లాండ్రకెల్లను గుత్తఁ గాఁడు, దేవకీనందనుఁడతఁడు వావివరుస
లిట్లు విడకిన సరిపడు నెట్లు ? లింత, యేల? రాధకు నతనికి నేమివావి ?

అది యట్లుండనిమ్ము. అనేకములు గా వావులున్నప్పుడందు గొంతుఁ బ్రకృతమున కనుకూలించు వావిఁ జూచుకోవలెను. ఒక తల్లి నావిగాని చెల్లెలివావిగాని వచ్చినచోఁ బరిత్యజింతురు గాని మామానవులైన నిట్టియెడ నిషేధింపరు. ప్రకృతము నీవు చూపిన కూఁతువావి బొత్తిగాఁ దప్పులేదు. “ కూఁతువావి కూర్చునమ్మ ” ననికదా? పెద్దలందురు. ఇవి యన్నియు నిట్లుంచుము.

మ. నరనారాయణు లన్నదమ్ములెకదా ? నారాయణుం డింతయే సో
దరుఁడౌటేవు నెఱింగినట్టిదె మదిన్ దర్కింపు మేమౌను ? వీ
వరుస, న్మద్గుణమందివైతి వినుమీ ? వావుల్ విచారింప కా
దరముణ్ జూపుము కౌఁగిలింపుము నుఱుణ్ దండింపు మొండేటికిన్.

(అని బలత్కారముఁగా గౌఁగిలింపఁబోవును)

అర్జు—(తొలఁగని కోపముతో)

ఆ. వె. ఈవు దేవవేశ్య వెంతయు జాణవు, నీకు నుత్తరంబు నేను జెప్పఁ
జాలువాఁడనే ? విచారంబు దక్కుము, చనుము నిన్ను నేను సమ్మతింప.

ఊర్వ—(కోపముతోఁదనలో) అక్కటా! యీతండు వ్యర్థముగా నన్నవమానించినాఁడే!

ఉ. తానయి కోరుటన్నఁ గడు దప్పిదమౌఁగద! వారకాంత, యిం
దేనియు నద్దిరా! కలిగెనేని "సెబా" యనిపించుకొన్న మే
లౌ నది యట్లుగాక యిటులైనను వేడికఁ జెప్పుచున్న దే?
లేనిది లేక యుండ సరిలేములు నవ్వుటయుం దటస్థమా.

ఇంతయవమానము నే నెట్లు సైరింతును? (ప్రకాశము, కోపముతో) ఏమి? నన్నవమానిం
చెదవుగా? ఇదిగో దీనికిం దగినశాప మనుభవింపుము.

తే. గీ. ఏను నిజముగ నినువరియింతు నేని, ఇది యుశాస్త్రవిరుద్ధమై పోగలదేని
సురపతియు నిట సమ్మతిమాపెనేని; శాపమిది గైకొనుము నపుంసకుఁడవగుము.

(దిగ్గున లేచిపోవును)

అర్జు—(తనలో)

ఆ. వె. శాప మిచ్చుఁగాక చనుఁగాక యింద్రుని, తోడఁ జెప్పుగాక తోయజాక్షి
యతఁడు నన్ను శిక్షయైనఁ జేయుఁగాక, యిట్టికాని తలపులెట్లు తగును?

(అంత నింద్రుఁడు ప్రవేశించును)

ఇంద్రు—(కౌఁగిలించికొని) తండ్రీ! నీయింద్రియజయమ్మునకు మెచ్చితిని. ఊర్వశి
యొసగిన శాపంబు నీకజ్ఞాతవాసమ్మున నొకవత్సరం బుపకారమై పరిణమించుఁగాక.

అర్జు—(ఆశ్చర్యముతో) తండ్రీ! నీకీసంగతి యప్పుడే యెట్లు తెలిసినది?

ఇంద్రు—నే నిచ్చోటనే గూఢముగానుండి మీయిరువుర సంభాషణమ్ములను వినుచు
న్నవాఁడ, నీయంతవానిని నేను మునులయందేని కానలేను, నీయట్టి జితేంద్రియు
నకు సాధింపరాని పని యుండదు. కావున,

క. ఘోరుల నివాతకవచుల, దారుణసంగ్రామమున విదారింపుము నీ
కారణమున దేవతలకు, భూరిసుఖమ్ములు లభించు పుత్రక? యింకన్.

అదె ప్రభాతంబగుచున్నది. ప్రాగ్దిశాంగనాముఖ సరోజాగ్నిశిఖ విశేషకంబుపగిది భా
స్కరుఁడుదయించుచున్నాఁడు. మనమిచ్చోట సురనదికిం జని యచ్చోటఁ గృతస్నా
నులము కావలయు. పదపడి నీకు మఱికొన్ని యస్త్రమ్ములుపదేశింప నవసరమై
యున్నది.

అర్జు—(వినయముగా)

తే. గీ. తండ్రి! నీయాజ్ఞకన్యథాదలచనన్ను. నిందుక క్షమించి దయ సెలవిచ్చి పంపు
మున్న నాఁగాక గోరుచు ననుపదంబు, చింతగొనుచుండు నేనట్లఁ జేరవలయు.

ఇంద్రు—(ధ్యానించుట నటించి) తండ్రీ!

క. నీయన్నయు నీతమ్ములుఁ, దోయజపత్రాక్షీ? ద్రుపదదుహితయు మీకున్
శ్రేయస్కరుండు ధౌమ్యుఁడు, నీయెల్లరు కుశలు లింత యేలుఁగఁగనయ్యెన్.

మఱియు నీదివ్యాస్త్రలాభంబు వ్యాసునివలన విని ధృతరాష్ట్రాదులు మిక్కిలిగ నసూయాగ్రస్తులై వందురుచున్నవారు. నేఁటరేఁపట నీసేమంబు రోమశునివశంబున నీయన్నకడ కంపుము, నమ్మహాముని ప్రేరణమ్మున నీయన్న శ్రేయస్కాములై తీర్థయాత్రం బొనరించి పదంపడి గంధమాదనంబున సతియును దానును దమ్ములును నీరాకకై రోమశు నాదేశమ్మున వేఁచియుందురు. అయ్యెడ నీవు వారలఁ గలసికొందువుగాక, ఇప్పటికీ యుద్యమంబుడుగుము. నావెంటరమ్ము. (నిష్క్రమింతురు)

గద్య.

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వర విరచితం
బగు పాండవప్రవాసమ్మునందుఁ
బంచమాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవప్రవాసము.

## షష్ఠాంకము.

(అంత ధౌమ్యులు ప్రవేశింతురు)

ధౌమ్య—(తనలో) వేటకుఁ బోవుచుఁ బాండవులు నన్ను ద్రుపదపుత్త్రిం గాపాడుటకై నియోగించిరి. అత్యావశ్యకమగుటచే దేవార్చనకై కుసుమంబులు తెచ్చుకొన నింతదవ్వు వచ్చితిని. వచ్చియప్పుడే చాలసేపైనది. ఇఁక నిటుఁదడయఁదగదు. తఱచుగా దుష్టులు సంచరించుచుండు నియ్యడవిలో స్త్రీలనొంటిగా డించుట భావ్యముగాదు. కావున నుటజమునకే పోవుదును. (పరిక్రమించి చూచి) అదిగో! పాంచాలి లోన నెవరికో యాతిథ్య మొసఁగుచున్నది. ఇతఁడెవఁడో రాజన్యుఁడుగాఁ దోఁచుచున్నాఁడు.

(అంత ద్రౌపదియు సైంధవుఁడును యథోక్తముగాఁ బ్రవేశింతురు.)

ద్రౌప—అన్నా! అదిగో! పాద్యము. కాళ్ళుగడిగికొని యాకృష్ణాజినంబునఁ గూర్చుండుము.

సైంధ—(కూర్చుండి) అక్కటా! యింత సుందరిని నేనెందును జూడలేదు.

క. కొమరులఁ గనినను నీసతి, కొమరింమకయేనిఁ జనక కొండొక పెంచ్చెన్
సుమబాణుబాణమో? లే, కమరాధిపు సజ్రిమో? యహా! మోహినియో?

ధౌమ్య—(పాఱఁజూచి) వీఁడా? వీఁడు పరమదుర్మార్గుఁ డగుదుర్యోధనునిబావ దౌర్మార్గ్యమున వానికన్న నేఁడాకు లెక్కువ చదివినవాఁడు. వీఁడియ్యెడకు రాఁ గతమేమో? వీనివలన నేదేని యుపద్రవము రాదు గదా? అట్లయిన శుద్ధశ్రోత్రియుఁడను; అసమర్థుఁడను నేనేమి చేయఁగలను? కావునఁ ద్వరగాఁజని పాండవుల వెదకి తీసికొని వచ్చెదను. వారును నీఱకు ఎచ్చుము నేయుందురు. (నిష్క్రమించును.) (ఇదివిష్కంభము)

ద్రౌప—అన్నా! పూజ్యులగు గాంధారీధృతరాష్ట్రులకుఁ గుశలముకద? నీవెందుండి యెటకరుగుచుంటివి?

సైంధ — (విలాసముతో) ఆఁ ! అందఱును కుశలముగా నున్నారు. నేను సాల్వకన్యం
బెండ్లియాడుటకై పోవుచుంటిని గాని,

ఉ. నీరజపత్రనేత్ర ! విను నిన్ గనుఁగొన్నది యాదిగా మనో
ధీరత బొత్తుగాఁ జెడియెఁ దెంపున నే నిఁక సాల్వకన్యకై
యేరహిఁ బోవనేర్తుఁ? జన నీయవు నీదగుతళ్కుఁబెళ్కు, లం
భోరుహముం ద్యజించి యెటుపోఁగలుగున్ ? భ్రమరంబు, కోమలీ.

నిన్ను దౌదవ్వులన కాంచి నాపడినపాట్లు వినినచో నీవు కరుణింపక పోవని నా
నమ్మకము.

చ. నినుఁ గనుఁగొంటి నెమ్మనము నీరయి పోయెను నానవాలు ప
ట్టనెఱుఁగనైతి వెంటనె తటాలున నాచెలిఁ గోటికాన్యునిన్
బనిచితిఁ జూచితేగద ? యబద్ధ మొకింతయుఁ లేదు నమ్ము మా
తని·లనన్ సమస్తమును దన్వి ? యెఱింగితి ధైర్య ముందితిన్.

తే. గీ. జూదమున నాలిఁ గోల్పోయి సొబగుడక్క, యడవులందున్న నిర్భాగ్యులైనపాండ
వుల తిలోదరియే కదా ? వలచి నేను. గమ్మనివరాదె ? యనునమ్మకమ్ముగలిగె.

అక్కటా ! నీవంటికులుకులాఁడికి భగవంతుఁడు—కాదు కాదు, దుర్ణయులగు పాండవు
లెన్నిపాట్లు తెచ్చిపెట్టిరి ?

ఉ. నీపతికన్ననున్ గలఁడె ? నీమఁదు, ప్రప్రథమంబు జూదమం
దాపదగాంచియున్ మరల నాడుట కేమనిపమ్మతించె ? నీ
కై పలుపాటులన్ బడి వయమ్మున మామకుఁ జెప్పి నేన ము
మ్మా ? పరమార్థబుద్ధిమెయి నీయఁగఁజేసితి మున్ను రాజ్యమున్.

నీకై యప్పుడు నేను బడినపాటు లన్నియును జెప్పనేల ? ఎందులకేని నీసౌందర్యము
ముఖ్యకారణము

సీ. దుర్యోధనుని కేమి దుశ్శాసనుని కేమి ధార్తరాష్ట్రులకు నందఱకు నేమి
కర్ణుని కేమి యాగాంధారపతి కేమి నాకేమి నిక్కమ్ము నమ్ము మబల
లేదూ కోపమ్ము నీమీఁద లేశమ్మును. నినుభార్యగాఁ గొనుమనమె కాని
కొప్పువట్టుకొని నిన్ గొలువునకీడ్చుట కోకలొల్చుట తొడఁగూరుచుండు

తే॥ గీ॥ మనుట యన్యునివరియింపుమనుట మొదలు, సకలకృత్యమ్ములును సంజ్ఞలకటయెఱుఁగ
నైతి వింతకు నగసికులల్లవారు, నేనొనర్చితినే యిట్టినీచకృత్యములు.

తటస్థించిన రహస్యమ్మున నామానంబు నీకుఁ దెల్పిన నీవు సమ్మతింపక మానవని వేఁడు

మండ నేటికి భగవంతుండు నాన కనుకూలుం డయ్యె నిఁకఁ దడయకుము. లెమ్ము. అదిగో నాసేన, పోయి నీవు రథమ్ము నెక్కుము. నేను నీవెనువెంట వచ్చు చున్నాఁడను.

ద్రౌప—(తనలో) అక్కటా ! దైవమా ! యీయడవింబడి యాకలములు తిని జీవించు టకును నీవోర్వకపోతివా ? ఈదుర్మార్గు నిక్కడి కెట్లు తెచ్చితివి ? (నలుదెసలు పరి కించి) ఒకరుగాకున్న నొకరేని సమయమునకు రాకున్నారు. అయ్యో ! ధామ్యులె క్కడికేగిరో యేమిగతి ? హా ! కృష్ణా ! ఆపద్బాంధవా ! నీవుమున్ను నాకొనర్చిన మేలు నేను మఱవలేదు. మరల నీచెల్లెలిఁ గాపాడఁదగుసమయము, వచ్చినది. వీనిని పథియింపుము లేదా ! సుబుద్ధి నేనిఁ బ్రసాదింపుము. (యోజించి) విధిగా వీనికిప్ప టికి మంచిబుద్ధి కలుగనమ్మను భగవంతుఁడు తలఁచిన నొకటి దుర్లభమా ? (పెదవివిఱిచి) తక్కన వేవియును దుర్లభములుకావు కాని దుష్టులకు మాత్రము మం చిబుద్ధిని భగవంతుఁడును గలుగఁజేయలేఁడు. అయినను నిట్లు చెప్పి చూతును. (ప్ర కాశముగా) అన్నా ! నీవు కాగాభగిని యగుదుస్సలకు భర్తవుకాన నాకు సోదరుఁ డవు. అట్టిచోఁ దగవుడిచి నన్ను మోహింపఁ దగునా ? నీవు సమస్త ధర్మమ్ము లె ఱింగినవాఁడవే. దైవము బ్రమాదవశంబున నిట్టిపనికిఁ బూనితివి. దానికేమి యొఱుఁ గక చేసిన దోషమును భగవంతుఁడును లెక్కింపఁడు. ఇఁక నేని నాయెడ నొండుత లంపు డిగి నేఁటపోయిన నీబావలు వచ్చునను నిరుద్యోగుల నుండి వారు తెచ్చిన మృదుమధుర మాంసమ్ముల నీనాసమేతమ్ముగ విందుగుడిచి వారువీడ్కొలుప నరుగు దువుగాక.

సైంధ—(తనలో) ఈమె పయికిట్లు చెప్పుచున్నను నాయందనురాగము లేకపోలేదు. కాని నా విందుగుడిచిపొమ్మని యొండుల కనవలెను. ఇష్టమే లేనిచో నన్నుఁ బరుష భాషణమ్ముల నిందింపకుండునే? ఇఁక నీమెకు ధిగాఁ దక్కినదియే కాని యొండుకో ? జాలమొనరించు చున్నది. ఇంతలోఁ బాండవులు వత్తురేమో? (ధైర్యముతో) వత్తురు గాక చిరకాలమునుండి యన్నవస్త్రమ్ములు లేక యాకలములు దినుచున్నవారు నన్నే మి చేయఁగలరు, నేను సైన్యసమేతుండ, వారలేకాకులు. అయినను అంతవఱకు రా కుండఁగనే యీమెందీసికొని పోవుట కడుమంచిది. (ప్రకాశము) మోహనాంగీ? విందుగుడిచి పొమ్మనెదవా ? ఇప్పటికి నేను ధన్యుండను. నాజన్మము సఫలము.

ఉ. పిండిన నిష్టభోజనము వేయుదు నేటికిఁ? గామకుండ నా
కెందుకు ? మాంసమూలఫలము లెందుకు ? నవ్యము లోమ్ము గాత్రి !యో

చందనగంధి ! నీయర్థసంపద నానఁగ నిచ్చితే సుమీ ?
విందగు నీమనంబు నగవింపకుమీ ! కనుఁగొంటే జూచితే ?

తే. గీ. అడవులందును వనదల నాశ్రయింతు, కటకనీకిట్టి యిక్కట్టుగలిగెనబల?
అక్కటా ! చిక్కిపోయితి వశ్యమిన్న, యిప్పుడైనను నీసొగసేరికబ్బు ?

ఇంక మాటాడకుము. లెమ్ము రథమెక్కుము. (కేలు పట్టుకొనఁబోవును)

ద్రౌప—(తొలఁగి తనలో) అక్కటా ! యింక నీనికి వివేకము గలుగదు. (దసలు పరికించి) పార్థులు సమ్మతమన్నట్లు లేరు ఇంకేమిగతి ? శ్రీకృష్ణుఁడు నన్నుఁజూచి రాయి నసీయుసార్థునికి సుబుద్ధిం గలిగింపఁడయ్యె. (యోచించి) వీరికి వినాశకాలము దాపయి యుండెఁ గృష్ణుఁడు నా బుద్ధి నిమ్మంచినట్లు? నీనిఁబలన నాకవమాన మెట్లునుం దప్పదు. కానిమ్ము (ప్రకాశము కోపముతో) ఓరీ ! దుష్టా ! అనార్యా ! యని నిన్నుఁ బిల్చుచున్న నన్నిట్టి బెట్టిదంపుమున్నుడికవుఁ బల్కులచే నొప్పింప నీనాలుక యెట్లులాడెరా ! దురాత్మా ! ఇఁక నేని బుద్ధి తెచ్చుకొనుము, పృథాగారాఁ బాండవుల కోపానలమ్మునకు మిడుతవలెకాకుము పొమ్ము.

సైంధ—(తనలో) ఓహో ! యింకను నీపై మనసు గరఁగినట్లు లేదే ! (యోచించి) అవును. స్త్రీలు కఠినస్వభావులు గదా ! లోనొకటి యుంచికొని పైకొకరీతిమాటలాడుదురు. (ప్రకాశము) జగన్మోహినీ ! విందు గుడిచి పొమ్మని యిష్టమాగక పొమ్మనుట న్యాయమా ? నిన్న న్నాయని పిల్చితి నంటివి గదా ! ఆశబ్దము కర్థము "ఓయీ!" యనుటనుమీ ! నీయందు తన నీవు నత్తువని యింతసేపు రాకొంటి, నికనిన్ను బలాత్కారముగ నైనఁ గొంపోక మానను. కరుణాకర నీయిష్టము.

ద్రౌప—(మండిపడి) కొంపోయెదవు గా ? ఔరా ! బలాత్కృతి గా నన్నును ధర్మజాదులతోఁ గొంపోయిన జటాసురునిగతి వాయునందనుచే నేమయ్యెనో ? అదిరా నీకును మూఁడును. పృథాగా నెందుకుఁ జచ్చెదవు ? నామాట వినుము. ఒకరు తూర్పు నొకరు దక్షిణము నొకరు పడమట నిరువు రుత్తరము నకుల వేటఁబోయిరి. నీవు నన్నుఁదీసికొని యేదిక్కున కరిగినను నీకుఁజావు నిశ్చయము. నామాట విని బుద్ధి గలుగుము. ఓరీ ! నీకుఁ దోడఁబుట్టువులు లేరా ?

సైంధ—(తనలో) నీతో వచ్చుట నాకిష్టమే కాని పతులవలన జంకెదనని సూచించుచున్నది. ఈభయము తీర్చెదంగాక. (ప్రకాశము)

ఉ! నీపతు లెంత ? నాకుఁ గడునీచులు వాడపుఁ గొల్వు నాఁడు నీ
యాపదఁ జూచి యూరకొనినట్టిరికా ? తరళాక్షి ? వారివి

జ్ఞాపటిమంబు నే నెఱుఁగనా! యిటు లూరకయుంటిఁ గాని యో
కోపన నీమనమ్ము నెఱుఁగుట నిజముం గ్రహియింప నేరనే?
జాగుచేయకుము. త్వరపడుము. అల్లదె భద్రగజము, దాని నొండె లేకరథమ్ము నొండె
నధిరోహింపుము.

ద్రౌప — ఓరీ! పాపాత్మా? నీతరమును నెఱిఁగియు నెఱుఁగక వృథాగర్వాలాపము
లేల యాడెదవు? మొన్న మొన్ననే కదా! నిన్నును నీరాజును దమ్ములను గంధర్వులు
కట్టి కొనిపోవుచుండఁ బార్థులు విడిపించిరి. ఇంతలోఁ బాండవులకన్న నీకెక్కుడు
బలమెక్కడనుండి వచ్చినదిరా? దురాత్మా! బుద్ధిగలిగి మసలుకొనుము.

సైంధ — (తనలో) ఇఁక నీయుతివ తనంతఁ దానై వచ్చునట్లు తోఁచదు కావున బలా
త్కారంబ యిటఁ గర్తవ్యము. (ప్రకాశము) ఇదిగో నిన్ను బలాత్కృతిగాఁ దీసికో
ని పోవుచున్నాను. (పట్టికొని యెత్తుకొఁబోవును.)

ద్రౌప — (వానిని వెనుకకుఁబడునట్లుగాఁ ద్రోసివేసి) ఓరీ! దుర్గంధ సైంధవ! నీకుఁ జే
టుకాలము దాపైనది. అవశ్యమును బాండవుల చేతిలో మరణము వ్రాసియున్నది.
సీత నపహరించిన రావణునిగతి యేమైనదిరా? దురాత్మా! (నలుదెసలు పరికించి
తనలో) అక్కటా! యిప్పటికేని యొక్కరును రారే! పోనిమ్ము. ధౌమ్యులుగూ
డ సమయమునకు లేకపోయిరే! (అంత ధౌమ్యులు ప్రవేశింతురు)

ధౌమ్య. — అక్కటా యెంత వెదకినను నేగురిలో నొకరేని గన్పట్టరైరి. ఇక్కడ పాం
చాలిగతి యెట్టులున్నదో! (పరికింతురు)

సైంధ — నన్ను వెనుకకుఁ బడద్రోసెదవు గా! (నవ్వి) ఇందుఁ దప్పేమున్నది?
ప్రియురాండ్రు తమప్రియులయెడ నిట్లు జరుపుట కామశాస్త్ర ప్రసిద్ధమే కదా!
ఈసారి తప్పక నిన్ను రథమెక్కించెదను, చూడుము. బలాత్కారముగా నెత్తికొని
పోవును.)

ద్రౌప — ఓరీ! దుష్టాత్మా! దుర్వృత్త! (అని తిట్టును)

ధౌమ్య — (ఆత్రముతో) ఓరీ దురాత్మా! నీకు వినాశకాలము తటస్థించినదిరా? వినా
శకాలే విపరీతబుద్ధిః, అన్నట్లు నీకిట్టిదురూహ జనించినదిరా? (ఎలుగెత్తి) ఓహో!
ఖండితారాతి మండలురగు పాండవులారా!

క. సైంధవహతకుఁడు కడు దు, ర్గంధుండు మదాంధుఁ డగుచు ద్రౌపది నిదె ని
ర్బంధించి బలాత్కృతిమై, బంధురగతిఁ బోయెడిన్ దప్రాపరహితుండై.

నేను వెనువెంటఁ బోవుచున్నాఁడ. మీరు త్వరలో రండు విడిపింపుఁడు. (మూఁడుసా

ర్లు కేకలువైచి నిష్క్రమింతురు.) (అంత పాండవులు ప్రవేశింతురు.)

ధర్మ—(తనలో) ఏమో? కారణము తెలియరాకున్నయది గాని యెడమ కన్నదరుచున్నది. (విని ప్రకాశము) తమ్ముఁడా! ఉటజమ్మున నేదియో రోదనధ్వని వినవచ్చుచున్నది.

భీమ—అవును ధాత్రిక కంఠధ్వని లె నున్నయది.

(అంత యథోక్తముగా ధాత్రిక ప్రవేశించును.)

ధాత్రి—(రోదనముతో) ఏమి చెప్పుదును? సైంధవహతకుఁడు ద్రోపదిని బలాత్కరించి తన రథమ్మునఁ బెట్టుకొని యల్లదె కొంపోవుచున్నాఁడు. ధౌమ్యులు వెనువెంట వానిని శపించుచుఁ బోవుచున్నారు.

భీమ—(కోపముతో) ఏదెసఁ బోవుచున్నాఁడు? ఏఁడీ! (ధర్మజుని దిక్కు) అన్నా! చూచితివా? నీవలన నెందఱికెన్నిపాట్లు మూఁడుచున్నవో.

సీ. ఘోషయాత్రను జన్న కుటిలాత్ములను నీవ విడిపించితివి మమ్ము వెనుక కంపి
జూదంబునాఁడె చమ్పుదుగాత్ములను నీవ బ్రదికించితివి మమ్ము మెదలనీక
యుద్ధమో యని యేన్పు నువిసమాత్రంబేనిఁ బౌరుసంబొక్కింత నేరవైతి
వేనాఁటికానాఁడె యీరీతి దిగఁదీసి యనుజులబలము నట్టడవిఁ గల్పి;

తే.గీ తకట? నిన్నేమనంగల దతిని కెంత, మొగ్గుచేయుంచిరో చూచితే? సుయోధ
నాదు, లిఁకనైన నీ యుపన్యాసములను; గట్టిపెట్టుము మము దయఁగావు మధిప!

అర్జు—అన్నా! ఇప్పుడీప్రసంగమున కవకాశములేదు. కావున శీఘ్రముగాఁ బోయి యా సైంధవు నుక్కడంచి పాంచాలిని విడిపించి పదంపడి చూచుకొందము. (చూచి) అదిగో వానిరథము పోయిన వలను. ఇటు పోవుదము (పరిక్రమించి) అదిగోఁ బన్నిద్దఱు సౌవీరకుమారులును దక్కటి సైన్యములును వెంట రా సైంధవుండరుగుచున్నాఁడు. రయమ్మునఁబోయి కలసికొందము.

(పాండవులు నిష్క్రమింతురు.)

ధాత్రి—(చూచి సంతోషముతో) అమ్మయ్యా! యిక్కడికి బ్రతికితిని. సౌవీరకుమారుల నర్జునుఁడెప్పుడు చంపెనో తత్క్షణమే సైంధవుఁడు రథమునుండి యుఱికియిల్లె పరుగుపరుగున వచ్చుచున్నాఁడు. ద్రోవది ధౌమ్యులున్నయెడకు వచ్చి నిల్చినది (కోపముతో) ఓరీ! దురాత్మ! ఎక్కడికిఁ బోయెదవురా? చచ్చితివిలే (భయముతో) అయ్యో! నేను చెప్పితినను కోపముచేఁ గాఁబోలును నానంకకే వచ్చుచున్నాఁడు. (చూచి) లేదు, అక్కడ నేదోయొక పొదరింట దాఁగుచున్నాఁడు

మరాత్మా ! వారి కానవాలు చూపి నిన్నుఁ జంపించెదనులే. (పరికించి) పాండవు లెల్లరును వీనిని వెదకుచునిచటికే వచ్చుచున్నారు. (అంత భీముఁడు దప్ప నందఱు ను బ్రవేశింతురు.)

ధర్మ—(బిగ్గరగా) తమ్ముఁడా ! పాఱిపోవుసైన్యమ్ముల నెందుకుఁ దఱిమెదవు? సైంధవు ని వెదకి పట్టుకొని నాయొద్దకుఁ దీసికొనిరమ్ము.

ద్రౌప—(కోపముతో) మరల నా కురాత్ము నిక్కడికెందుకుఁదీసికొని రావలయును. అ క్కడనే చంపి రాఁగూడదా !

భీము—(కోపముతోఁ బ్రవేశించి)

ఉ. సోదరియంచుఁ జూడక పరస్త్రిని నిట్లు బలాత్కృతిన్ దిరో
కాదరణీయపుణ్యచరితాస్పద కృష్ణ హరించు దుర్మతున్
మోఁది వధించి రమ్మనక ముందటి కేటికొ తెమ్మటంచు ? వా
పై దయనిచ్చుచుంటివెదవో ! బావకుఁ బూజ్యుఁడటంచుఁ గానుకల్.

అర్జు—అన్నా—

ఉ. పాతకివానిఁ జంపెదరె పాండుతనూభవు లెన్నఁడేని నీ
వూరక యంటికాని యిది యొప్పిదమే? రణధర్మమా ఇది? యా
కారణసోదరిన్ దలఁచి కాయుటి కత్వము దాల్పఁబోలు స
త్కారము లేక యొండొకవికారము చేయుట యింత యేటికిన్.

ద్రౌప—(కోపముతో) ఇక్కడికెట్లయిన నేమి యెట్టకేలకు వనవాసము సమాప్తి కావ చ్చినది. పదంపడి యజ్ఞాతవాసముగూడ నిట్లే తుదనెగ్గవచ్చును. అప్పుడేని వా రలు మీకు రాజ్యము నీయరనుట ధ్రువము. అయ్యెడ యుద్ధము తప్పదు గదా ! అప్పుడవ్వారిని నివ్వారిని దలఁచినచో జయము కలుగుట యెట్లు ? రాజ్యము చేకూ రుట యెట్లు !

ధర్మ—ఇప్పుడీ యనవసరప్రసంగ మెందులకు ? ఆకురాత్ముఁ డెక్కడికేనిఁ దొలఁగి చ నకుండఁ ద్వరలోఁ బోయి వెదకి పట్టి తీసికొనిరండు శిక్షింతము. దుస్సలయొక్క యు గాంధారీ ధృతరాష్ట్రులయొక్కయుఁ బ్రియమునకై వానిని జంపుటపాత్రము నాయభిమతము కాదు.

భీమార్జునులు—(వెదకుటకై పోవుచుండఁగా)

ధాత్రి—ఆర్యా ! అడుగో దట్టమ్ముగ నల్లికొన్న యీ పొదరింట దాఁగినాఁడు. ఇం దాఁక నేను జూచితిని (అంత యతిశోకముగా సైంధవుఁడు ప్రవేశించును.)

ద్రౌప—చూచితిరా ? ఈదురాత్ముఁడు మరల నేదేని యెడరు వేచి నన్నుఁ గొనిపో ననెంచి మన యాశ్రమ సమీపముననే వచ్చి దాఁగినాఁడు. లేనిచోఁ బాఱిపోవువాఁ డిక్కడికే యేల రావలెను.

ధౌమ్య—(నవ్వి)

కం. ఒడ లెఱుఁగని భయమున నిటు, తడఁబడి యరుదేరఁబోలుఁ దరుణీ! యితఁ డి
ప్పుడు దిని దెబ్బలను మఱి, చెడినే? యిఁక నిట్టిపనికిఁ జిత్తంబిడునే ?

ధర్మ—గురువరా ? చక్కఁగా సెలవిచ్చితిరి.

భీమార్జునులు—(వెదకుట నభినయింతురు.)

సైంధ—(తనలో) ఔరా ! నేను వీరియాశ్రమమునకే వచ్చి వంటయింటి కుందేల నైతినే! ఇఁక నేమిగతి? అన్నా ! యీగర్భదాసి నాకొంప తీసినది. ఇప్పుడేని దీని కేదేని యిచ్చెదనని సైగ చేయుదునా ? మఱియొక దిక్కునకుఁ గొనిపోవును. ( చేతి ముఱుగును జూపును.)

ధాత్రి—(బిగ్గఱగా) అదుగో! అదుగో! అక్కడనే! అక్కడనే!

భీమార్జు—ఏఁడీ? ఏఁడీ? ఎక్కడ? ఎక్కడ? (పరిక్రమింతురు.)

సైంధ—అక్కటా ! యీ తెలివితక్కువముండ చక్కఁగ గ్రహింపక పైపెచ్చు మఱింత గుట్టు బైటఁబెట్టినదే ? ఇఁక నిక్కడనుండిన లాభము లేదు. (లేచి పరుగిడును)

భీము—ఓరీ? పాఱఁబోతా! నిలువుము. (పట్టుకొని యీడ్చి తన్నఁబోవుట నటించును)

సైంధ—(తిరుగఁ బడఁబోవును.)

భీము—(ధర్మజునొద్ద కీడ్చుకొని వచ్చి మరలఁ దన్నఁబోవును)

ధర్మ—తమ్ముఁడా! అంతతోఁ జాలింపుము వీఁడు చచ్చిపోవుచున్నట్లున్నది. (సైంధవు దిక్కయి) ఓరీ! మాతృద్రోహీ.

తే.గీ. శకునిసోదరిఁ బెండ్లాడుటొకటి వట్టి, వెకలులఁ దనూజులఁ గాంచు టొకటి కాక
కూఁతు నీకిడుటయుఁ గూడఁ గురువరేంద్రు, నన్వయము నాపుటకె హేతువయ్యె నొక్క.

(భీముని దిక్కయి) తమ్ముఁడా! యీ దురాత్ముని కేమి శిక్ష విధింపు మందువు.

భీమ—ఇయ్యది పాంచాలి చెప్పవలసినది గదా ?

అర్జు—ఆమె చెప్పుటయు నందుల కుత్తరము చెప్పుటయు నిదివఱకే యైనది.

నకు—ఇప్పట్లఁ బాంచాలి చెప్పిన చొప్పంత రమణీయముగ లేదు. ఏమంటిరా?

తే.గీ. మరణ మెప్పుడో యొకనాఁ డమనుజకోటి, కెల్ల నున్నదియే గాన నిదియు నొక్క
శిక్ష గాఁ జూడఁదగ దిట్టి చెనఁటి కేది, యేనియుఁ మఱియొక్క శిక్ష యూహింపవలయు.

సైంధ—(తనలో) ఇతఁ డిప్పట్లు నాకుఁ బరమోపకార మొనర్చినాఁడు. కానిమ్ము బ్రతికితినా? పిమ్మట వీర లిప్పుడు నాకొనర్చిన యవమానమును దీర్చుకొనలేక పోవుదునా? ఘోరమ్ముగ తప మొనర్చి పురహరు మెప్పించి యిద్దురాత్ముల నడఁచెదఁగాక.

సహ—అన్నలారా? నాకుఁ దోఁచిన తెఱంగు చెప్పుచున్నాఁడ.

చ. తెగి తెగనట్టి కత్తి నొకతీరుగ నెత్తిని జెక్కులాడున
ట్లుగ నొకకొంత చెక్కియుఁ గడున్ బరిహాసము గాఁగ నైనుజు
ట్లాగి నొసరించి చెప్పఁదగు నొప్పగుబుద్ధులు సెప్పి పొమ్మనం
దగుఁ, జెయిఁ జిక్కు శత్రుఁడు వధంబున కర్హుఁడు కాఁడు గావునన్.

ధర్మ—నీవు చిన్నవయ్యును నీయూహ కడు శ్లాఘ్యముగా నున్నది.

భీమ—ఇఁక నొకటిగూడ నిందుతో జేర్పవలెను. (సైంధవు నుద్దేశించి) ఓరీ! కౌరవభావుక.

క. ఎవరేని నిన్నుఁగని "నీ వెవ్వఁడవురా" యనిన నారికేమందువు? "పాండవదాసుఁడ" నని చెప్పుము. తవులను మిఁక నెన్నఁడిట్టి తప్పుపనులకున్

ఏమిరా! వెకలీ! యిట్లు చెప్పుకొనెదవా?

సైంధ—(తనలో) ఇప్పు డిందుల కొప్పనేని యీతండు నన్నుఁ జంపు. ఏమిగతి (ప్రకాశము) చెప్పుకొనెదను.

సహ—ఏమని?

సైంధ—పాండవ దాసుఁడ నని.

నకు—ముమ్మాటికి?

సైంధ—పాండవ దాసుఁడను (అని మూఁడు సార్లు చెప్పును.)

భీమ—ద్రుపదపుత్త్రి! ఇఁక వీనికిఁ బంచశిఖలుంచి క్రొత్తవడక పెండ్లికొడకుం జేసి పొమ్మందునా?

ద్రౌప—పాండవదాసుఁడు గనుక సంతతో విడువవచ్చును.

భీమ—(తల చెక్కుట నటించి జుట్టు అయిదుముడులు వైచును.)

ధర్మ—ఓయీ! సింధురాజా!

చ. చపలులు లేరె? యెందుఁ జెఱచానలె కానలెనే? స్వకాంత లే
ల పనికిరారు? రారనుము లంజలులేరె భవాదృశుల్ నృపా
లపశువు లంగనాజనములన్ గికిరింతు రటంచుఁ గాదె? శు
ద్ధకులు సమానజాతి నొకదానిని ధీరులొప్పి రోజడా!

ఇది యిట్లుంచుము.

క. చాపల్యమెంతఁ గల్గినఁ, బాపమునకు వెఱవకున్నఁ బగభార్యయకా
దీపడఁతి తోడఁబుట్టువు, ఛీ ! పాపీ ! తొలఁగిపొమ్ము చెడుగా! తులువా !

(సైంధవుఁడు నిష్క్రమించును.)

ధర్మ—(ధౌమ్యునిదిక్కు)

ఉ. పాపమటన్న భీతి పడువారలు నాయనుజన్ములక్కటా !
యీపెను జెప్పనేల ? యిటులేటికి వీరికిఁ గష్టముల్ , మహా
పాపిసుయోధనుం డతనిపక్షము సర్వము నట్టిదే సుఖా
శాపరిపూర్తిఁ వారల కొసంగుట కేమినిత్తమో ? కదా !

ధౌమ్య—(ఆలోచించుట నటించును)

భీమ—ఇందుల కుత్తరము విశేషించి యోజింప నక్కరలేదు.

క. కడుదుర్మార్గులగు శత్రుల, నెడ దయఁ గల్గుటయు దాని కేమేమును దో
డ్పడుటయె హేతువు గాఁ, దండఁగరె ? శాంతవులు పడఁతి నటుచేయునెడన్.

ద్రౌప—ఇప్పుడీ సైంధవునెడ జరిపిన శాస్తియేని వారలకు నపుడు జరిగినచో మనకు వనవాస మెందుకు ? ఈపాటులెందుకు ?

అర్జు—అవును ప్రమాదమే జరిగినది. అప్పటి మనయోరిమియే మనకింత తెచ్చినది (కోపముతో)

చ. పలువురు గల్గు నాసభ నపాత్రుఁడు రాధసుతుండు సాధ్విఁ బుం
శ్చలి యని పేర్కొనినప్పుడె రసజ్ఞను సైంధవునెత్తి పోలికన్
దెలిపిఁ గౌరవుల్ జడిసి చేతులనెత్తి నమస్కరింపరే ?
కొలఁదికి దాఁటెఁ గోటిపని గొడ్డలిదన్క నుపోయె నీయెడన్.

ధౌమ్య—అర్జునా ! వానికిందగు ప్రాయశ్చిత్తము నీతండ్రి యమరేంద్రుండు సహజ కవచ కుండలమ్ముల నపహరించి యొనరించెనుగదా ! ఇఁక వాని త్రుళ్లణఁగినది. కౌరవేంద్రునకు వానిసహాయ మంతలాభకారి కానేరదు.

నకు—అన్నా! మన మిది యోరిమియనుకొనుచున్నారము గాని వారలట్లనుకొనరనుమీ ?

సహ—అసమర్థతగాఁ దలఁచుచున్నారు. అట్లనుకొనుట వారిది తప్పా!

క. కపటద్యూతమునందుఁ, నృపతి నమాయకుని గెల్చె నేదుర్మతి యా
చపలున్ శకునిన్ నాఁడె క, డపినన్ మనకేల ? యీయడవులందుండన్.

ధర్మ— అన్నలారా ! ఎందుల కీగతజలసేతుబంధనము ? (ధౌమ్యులదిక్కు)
గురువరా ! మనవనవాసవత్సరము లింక నెన్ని మిగిలియున్నవి ?

ధౌమ్య—(లెక్కించి) పండ్రెండవ సత్సరము జరుగుచున్నది. ఇఁక స్వల్పము మాత్రమే శేషమున్నది.

భీము—ఎంగుల కీలెక్కలు ? అధర్మవర్తనులయెడ ధర్మం బెందుల కుపచరింపవలెను. వనవాసమున కేమి ? ఎట్లో నెఱవేర్చితిమి. అజ్ఞాతవాసము సేయుట మనబోంట్లకు శక్యమా ?

ఉ. డాఁగెద వెట్టు ? నీవు నను డాఁచెద వెట్లు ? ధనంజయుండు దా
డాఁగెడు నట్టివాఁడె ? యకటా ! కవలెక్కియ డాఁగువారలో ?
యీగజరాజయాన నెటు లెయ్యెడ దాఁతుము చెప్పుమా ? వృథా
గాఁ గడపంగనేల ? చని కౌరవులన్ వధియింతమగ్రజా.

ధర్మ—తమ్ముఁడా ? ఆనాఁడు శ్రీకృష్ణుండు సత్యాసమేతుండై వచ్చి మనకేమి చెప్పెను?

ద్రౌప—ఏమిచెప్పెను ? యాదవవృష్ణి భోజాదిరాజులెల్ల మీయందు పక్షముగల్గియున్నారు గావున మీరు యుద్ధసన్నద్ధులు కావచ్చునని చెప్పెను.

ధర్మ—ఇంక నేమియుఁ జెప్పలేదా ?

అర్జు—చెప్ప కేమి ? నీవుతలఁచినచో దుష్కరమేమియును లేదనికూడ నొక్కి చెప్పెను.

ధర్మ—పిదప నేను " అజ్ఞాతవాసానంతరమునం గాని యుద్ధము సమంజసముగా " దనిన నొప్పికొనియెనా ? లేదా ?

సహా— ఆసంగతి మేము వినలేదు.

ధర్మ—పాంచాలీ ! కృష్ణుఁడు నీకొమరులందఱును విద్యాబుద్ధులు గలిగి సేమముగా నున్నారని చెప్పి పదంపడి యేమనియెను ?

ద్రౌప—అనుట కేమున్నది? మీ కచిరమ్మున శుభకాలము రానైయున్నది.'' అనియెను.

ధర్మ—అతనికిఁగూడ నిదియే సమ్మతము. కానిచో రానైయున్నదని యెందుకనును ? " అజ్ఞాతవాస మెట్లొనరింప నేర్తు " మని మీరు వెఱవవలదు. అందులకును ధర్మవర్తనమే సహాయము కాఁగలదు. (తెరలో)

చ. విరటుపురమ్మున మీకుఁ గడు వీలుగ నుండెడి గూఢవాసమున్
జరుపుట కాతఁడెంతయును సజ్జనుఁ డయ్యెడ మిమ్ము లోకు లె
వ్వరుఁ దెలియంగ లేమిని ధ్రువంబు వగంబుగ ధర్ముఁడిమ్ముఁ ద
త్తరపడ నేల మీకు శుభదంబగు కాలము వచ్చె నిచ్చగన్.

(అందఱును నాశ్చర్యముతో విందురు.)

ధర్మ— వింటిరా ? అంబరవాణికూడ నిట్లు బోధించుచున్నదో ! (మరలఁ దెరలో)

శా. మార్కండేయుఁడు వచ్చిమీకడకు సమ్మంత్రిప్రాజ్ఞుచే మంగళో
దర్కంబౌ కథ లాలకించుచు ననుందానందులై ధర్మసం
వర్కమ్ముల్ బెడఁబాయుకే సనయునన్ బండ్రెండు నేఁడుల్ వనన్
గోర్కుల్ మీర విరాటరాణ్ణగరి కేగుం డేగురున్ భార్యయున్.

ధర్మ—(విని) అట్లనే నీ యాజ్ఞ చొప్పున వర్తింతుము. మీకండఱికిని మాయం దనుగ్రహ మున్నప్పుడు మాకెందును గొదవ రానేరదు. మాకు నిఁక సర్వశుభమ్ములను కరతలామలకమ్ములు.

(అందఱు నిష్క్రమింతురు.)

గద్య.

ఇది

శ్రీ తిరుపతి వేంకటేశ్వర విరచితం

బగు పాండవప్రవాసమ్మునందు

షష్ఠాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః.

# పాండవప్రవాసము.

## సప్తమాంకము.

[అంత నొక గాయకుఁడు ప్రవేశించును.]

గాయ—(తనలో) ఇప్పటికాలపు రాజులలో నీతఁడు గానమునఁ గడు నాసక్తుఁడనివినియుంటిని. (స్మృతి నభినయించి) ఒక్క గానముననేకాదు. సమస్తవిద్యలందును నట్టివాఁడే. మొన్న మొన్ననే యొక మల్లునితోఁ దనయొద్దనున్న వంటలవానిం బరీక్షార్థము పోట్లాడించెనని వినియుంటిని. కావున నితఁడు తానేవిద్యయైనఁ బరీక్షించి యోగ్యతానుసారమ్మున సమ్మానింపఁ గంకణము కట్టుకొన్నాఁడనుటకు సందియములేదు. సమ్మానించు రాజు లనేకులుండవచ్చును. విద్య నెఱిఁగి సమ్మానించువా రరుదు. (సంతోషముతో) నా యదృష్టము మంచిదిగనుకయే యిచ్చటికి వచ్చితిని. (ఆకాశమువంకఁ జూచి) రాజుగారు ప్రకృతమిచ్చట లేరనుచున్నారా? ఏమి? ఎక్కడికి వెళ్ళినారు? (వినుట నటించి) ఎవరో శత్రువులు తమ గోగణము నపహరించిరని విని వారిమీఁదికి యుద్ధమునకు జనినారనియా? అట్లైన వారు వచ్చుదనుక నీ పట్టణముననే యుండెదను. (పరిక్రమించి) ఇదిగో! నొక భవనము. (విని) గానము వినవచ్చుచున్నదే! ఆహా! కడు మధురముగానున్నది. స్త్రీ కంఠములవలె వినవచ్చుచున్నవి. లోనికిఁ బోదునా? (ప్రవేశము నటించి) ఏమి? యీయుపాధ్యాయుని సొగసు! (సంశయించి) ఆఁడుదివలెఁ బొడకట్టుచున్నది. ఇది వేశ్యాగృహము కాదుగదా! కానిమ్ము. ప్రకృతమే దేని తగు బస విచారించుకొని పదంపడి సావకాశముగ వీరలం గలసికొనియెద. (నిష్క్రమించును) (విష్కంభము)

[అంత నుత్తరయుఁ జెలికత్తెలును పేడియగు నర్జునుఁడును బ్రవేశింతురు]

అర్జు—తే.గీ. బాల! కంఠమ్ముచే గీతిఁబాడవలయుఁ, జేతితో నర్థమును బ్రదర్శింపవలయు
జరణముల నాట్యపుఁబ్రశంస జరుపవలయు, నభినయంబన నిట్టిదియండ్రు బుధులు.

ఉత్తర—చిత్తము (అభినయకౌశలమును జూపును.)

సైరంధ్రి—(పటాక్షేపముగాఁ బ్రవేశించి) అమ్మా! ఉత్తరా! నీవిద్యాభ్యాసమునకు భంగము గలిగించునన్ను మన్నించి కొంచె మిటు రాఁగలవా?

అర్జు — ఏదో యాత్యవసరమైన కార్యమున్నట్లున్నది పోయిరమ్ము.

ఉత్తర — (సైరంధ్రితోఁ గొంచెమివలకుఁ జని) నావలనఁ గార్యమేమున్నది ?

సైరం — ఎక్కుడుకార్యమే యున్నది. దక్షిణగోగ్రహణప్రశంస యంతయు నీవెఱిఁగి నదియే కదా! ఇప్పుడుత్తరమునందలి గోవులఁ గూడఁ గౌరవులు గొంపోవుచున్నారని గోపాలకులు చెప్పిరి. అందులకై నీయన్న యుద్ధసన్నద్ధుండయ్యెను దగినసారథికై వెదకుచున్నాఁడు—

ఉత్తర — ఇయ్యెడ నేను జేయవలసినదేమి ?

సైరం — శేషము వినుము. మీయుపాధ్యాయు లున్నారా? ఆయనకు సారథ్యమునందుఁ గడు నేర్పు గలదని నేను విని యున్నదానను. కావున నీవు వారిం గోరెదవేని తప్పక నీయందలి గౌరవంబున వారిందుల కంగీకరింతురు; నేను బోయి యీయుదంతమును మీయన్నతో విన్నవింతును (నిష్క్రమించును)

ఉత్తరు — అట్లనె యొనరించెదను (సమీపించి) మీరొక్కసారి మాయన్నగారి యొద్దకు దయచేయవలయును; కార్యము మాయనయే నివేదించును.

అర్జు — (తక్కినకన్నియల వంకఁ జూచి) ఈనాఁటికిఁ బాఠశాలకు సెలవు, మీరిండ్లకేగుఁడు. నేను యువరాజదర్శనమునకుఁ బోవలసియున్నది. (చెలికత్తెలు నిష్క్రమింతురు)

[ఉత్తరుఁడు గోపాలసహితముగాఁ బ్రవేశించును.]

ఉత్తరు — (సంరంభముతో)

శా. ద్రోణుం ద్రుంచెద, భీష్మునొంచెదఁ గృపున్ దూలించెదన్ గౌరవ
శ్రేణిం దంచెద మించెదన్, గురుసుతున్ శిక్షించెదన్ గర్ణునిన్
గ్రీణింతున్ గవలన్, బృథాతనయులన్ గీలింతు వాలమ్ములన్
స్థాణుఁ గూల్చెద వేయు నేటికిఁ? దగుఁ సారథ్యమే యున్నచోన్.

గోపా — (తనలో) ఏమీ ? మనరాకొమరుని శూరత్వము ! (ప్రకాశము) రాజేంద్రా పాండవు లందున్నట్లు లేదు.

ఉత్త — (గాంభీర్యముగా) ఉండనిమ్ము. ఎందుకుండక పోవలెను ? నాకుఁ దగినసారథి యుండవలెఁగాని యెవరున్న నేమిభయము ? (స్మృతినభినయించి) అవును పాపము! పాండవులను దుర్యోధనుఁడు ద్యూతమునం దోడించి యడవులపాలొనరించెఁ గదా ! (కోపముతో) కానిమ్ము నేఁడందులకుఁ బ్రతిక్రియ జరుగునుతే. “ఏకక్రియా ద్వ్యర్థకరీ బభూవ” అని లోకు లాడుకొందురు గాక!

ఉ. శూరుల మంచుఁ బేరుకొని చోరులు నాఁ జనుదెంచి మించి యా
భీరకుమారులన్ గెడపి పేరును బెంపును గోలుపోయి యా
కౌరవులాచరించిన యకార్యముచూచి సహింప నేర్తునే ?
వారలఁగ్రుంచి రాజ్యమును బార్థులకిచ్చి యశమ్ముఁ గాంచెదన్.

(సంరంభముతోఁ బరిక్రమించి) అవురా ! సమయమున కెట్టియిక్కట్టు వచ్చినది. ఇది యంతయును గంకుభట్టు చేసిన తెలివితక్కువ. పోనీ తండ్రియాలోచనము మాత్రమేమి బాగుగనున్నది ?

ఉ. వంటలవానికిన్ బసులవాండ్రకునున్ రథమేల ? వీరలా ?
గంటెడివారు శత్రువులఁ, గేలవైసకు మంత్రిఁజేతురే ?
బంటులు రాజులన్ గుఱుతు వల్వదె ? యే దెటులైనఁ గాని నా
వంటి నృపాలు సారథిని వారికినిత్తురె ? గాసి తెత్తురే ?

సైరం—(ప్రవేశించి) రాకుమారా ? నీకిప్పటియవసరమును మన బృహన్నల దీర్పఁగలఁ డఁట. మీ చెల్లెలాయన నిటకుఁ దోడ్కొని వచ్చుచున్నది.

ఉత్తర—(తిరస్కారముగా)

మ. నృపలోకోత్తము నుత్తరున్ దెలియవో ? నిష్పౌరుషున్ బేడి నే
నెపుడున్ జూడఁగ నేవగింతు నకటా ! యీనాకు సారథ్యమా ?
చపలుం డాతఁడు నేయుటా ? వినిన నీచందంబు నిందింపరే ?
రిపులోకం, బిటు గెలిచేసెపవె ? తీరే ? యిట్టిసంభాషణల్.

సైరం—(తనలో) ఇతఁడు విపరీతముగా భావించినాఁడే ? (ప్రకాశము) కుమారా ! బృహన్నల కొక్కనాట్యవిద్యయందే పాండిత్య మనుకొంటివా ? యేమి ? మున్నర్జు నుండు ఖాండవవనమ్ము దహించనప్పుడితఁడేసుమీ ! సారథ్య మొనర్చినవాఁడు.

అర్జు—(సమీపించును)

ఉత్తర—(తనలో) సైరంధ్రి యనఁగ మాన్యరాలు. ఈమె యసత్య ముచ్చరింపదు. (అర్జునుదిక్కు ప్రకాశము)

చ. కౌరవసేనతోఁ గలిగెఁ గయ్యము నేఁటికి నాకు, దానికిన్
సారథి లేమి నట్టునిటు సందియమున్ గనుచుండనంద నీ
పేరు వచించె నీయుతివ, పేడితనంబున నింత నేర్చితే ?
వారక సారథంబు కడపన్ బని పూనెదవే ? బృహన్నలా !

ఆ. వె. గాయకుండ వంచు గారవింతుమె కాని, నీవు యుద్ధమునకు నేర్పరివని
యెఱుఁగ మింక నేమి ? యిప్పు డెఱింగితి, మానసంబు గలిగె నదియుఁ జూడ.

అర్జు—(తనలో) పగఱ నిర్జించుటకుఁ దగినసమయము వచ్చినది. అందులకియ్యది నాంది
గాఁ బరిణమించుఁగాక. (ప్రకాశము) కుమారా ! నా కింతను విశేషించి ప్రవేశము
లేదు. మీ యొద్ద నునికిం జేసి యావసరమైనతఱి వెనుదీయుట పాడిగాదని యిందులకు
సమ్మతించుచుంటి.

ఉ. చిన్నతనమ్మునందుఁ గృషి చేసితి నించుక గానవిద్య యం
దున్నటనంబునందును, ననుంగులు కొందఱుగూడి తేరినే
ర్పున్నటి నేర్చుచుండఁగ "నృపుల్ కడు మన్ననఁ జేతు" రంచు నా
చిన్నెయెఁ గొంత నేర్చితి విశేషములంతగ నేర నెయ్యెడన్.

ఉత్తర—(చనవుగా) అన్నా ! ఇమ్మహాత్ముఁడు గానమునందుఁ దనకెంత ప్రజ్ఞయున్న
దో సూతకృత్యమునందును నంత ప్రజ్ఞయున్నదని సూచించుచున్నాఁడు కావున
నఖండప్రజ్ఞ యున్న దనియే మనమనుకొనవచ్చును.

ఉత్త—(గౌరవముగా) నీవినయమునకు మేము సంతసించితిమి. నీవు సన్నద్ధుండవై
తేరి నాయత్తపఱచి యిటు తోడితెమ్ము.

అర్జు—మంచిది. (నిష్క్రమించి తేరితోఁ బ్రవేశించి) కుమారా ! ఇందధిరోహింపుము.

ఉత్త—(ఎక్కుటనటించి)

చ. దురముగఁ దోలుమీ ! రథము, ద్రోహులు కౌరవు లేగకుండఁగన్
దరిమి వధింపఁగాఁ జాలెఁ బదంపడి గోవులఁ గ్రమ్మఱంచి స
త్వరమున వచ్చి కండ్రియుఁ బ్రధానులు మెచ్చుకొనంగఁ బ్రోలి న
చ్చెరువున ముంపఁగావలయు శ్రీయు యశంబును గాంచఁగావలెన్.

అర్జు—ఇదిగోఁ దోలుచున్నాఁడను.

ఉత్తర—అన్నా ! నీ వక్కురువీరుల జయించి వచ్చునప్పుడు నా నానావిధమ్ములును నవర్ఘ
మ్ములును నగువారల యుష్ణీషాంచలమ్ములు బొమ్మపాత్రికలకుఁ గా నాకై తేవలయు.

ఉత్త—(ఆదరముతో) తప్పక యట్లొనరింతును.

సైరం—(తనలో) అజ్ఞాతవాస వత్సరము గూడఁ బూర్తికావచ్చినగి. ఇఁక నెవరెఱిఁ
గిన నేమగును ? (ప్రకాశము) కుమారీ ! తే రప్పుడే దూరమరిగినది, మనమంతిపు
రికిఁ బోదము. (నిష్క్రమింతురు.)

అర్జు— (నిరూపించి)

మ. అదె కన్గొంటివె? కౌరవేంద్రుబల, మల్లాతండె రారాజు, బ
ల్లిదులౌ మేటి మహారథుల్ తదితరుల్ లెక్కింపఁగా రాక యె
ల్ల దెసల్ నిండిరి వారిఁ జూచితివె? నీలావల్ల శోభిల్ల న
భ్యుదయ మ్మందుము వీరలన్ గెడపి మాతోస్వర్వీధవుం డుబ్బఁగన్.

ఇంతకన్నను నెక్కుడు వేగంబునఁ దేరువోవ నిచ్చినంగాని వారలం గలసికొనఁ జాలము.
(రథవేగమును హెచ్చింపఁబోవును)

ఉత్త—(తేజిపాటిఁ జూచి భయముతో)

ఉ. కౌరవనాథుసేన యనఁగా నిదియా? పొరపాటు చేసితిన్
వీరవరేణ్యు లియ్యెడల వేలకువేల్భటసంఘమున్ననో
ధారుణి యీనినట్లె మది ధైర్యము చాలదు వెన్కపరిక్కకున్
దేరు మరల్పుమా? తగుగతిన్ బొనరింపఁగ వచ్చుఁ బిమ్మటన్.

అర్జు—(తనలో) ఏమీ! యీకొమరుఁడు చూచినంతనె భీతిల్లుచున్నాడే! (యోజించి) లేక నా ధైర్యము కనుగొనుటకై యిట్లనియుండునా; (ప్రకాశము) రాజనందనా!

శా. నన్నుం గేలి యొనర్చుటో? నిజముగా నాశక్తి వీక్షించుటో
చన్నే! రాజకుమారు లిట్లు వలుకన్, జన్యంబులన్ జూడమే?
యెన్నండున్ గనలేదుమున్ వినఁగ లేదీలాటి చందంబు వె
న్కన్నీబోఁటులు చూతురే? సమరమున్ గావింప నేతెంచియున్.

ఉత్త—(ప్రాభవముతో) ఏమీ! బృహన్నలా! యుద్ధములు నీవే చూచితివా! మేము చూడలేదా? నీకదియంత యేల నెందులకు? ఎందుకు వచ్చితివో యాపని నెఱవేర్చుకొనుము. అధికప్రసంగము కట్టిపెట్టుము.

అర్జు—(తనలో) ఏమీ! ఇతని ప్రాగల్భ్యము (ప్రకాశముగా) ఇదిగో నాపని నెఱవేర్చుకొనుచున్నాఁడను. (రథము నడిగాఁదోలును)

ఉత్త—(కోపముతో) ఏమీ! నాతో నీకు నెకసక్కెమా? ఒకటిచెప్పిన నొకటి చేసెదవుగా?

అర్జు—(శాంతముగా) రథచోదకత్వము నాపని. అది నెరవేర్చుటతప్పా?

ఉత్త—(కోపముతో) ఓహో! ఇట్లయిన బాగుగనే జరుగును. ఇఁక నేని నీకొంటెతనము కట్టిపెట్టి రథము వెనుకకుఁ ద్రిప్పుము.

అర్జు—(తనలో) ఇతఁడు నిజముగానే భయపడినాఁడు! కావున నితనికి ధైర్యముచెప్పి చూచెదను (ప్రకాశము)

ఉ. ఒక్కఁడు పెక్కుసేనలను నుక్కడఁగించుట యొక్కవీరునిన్
బెక్కుగఁ గూల్పలేమి పృథివిన్ గలయట్టిది "వారు పెక్కురే
నొక్కఁడ" నంచు భీతిలుట యొప్పునె నీవె జయింపవచ్చు వా
రొక్కఁడఁ గాఁగ వచ్చినటు లోడుట పాడియె? రాజనందనా!

మఱియొకలాగు భాషింపక నావచనంబులు వినుము.

ఉ. రాజన కేమి? శాత్రవపరంపర ఱిచ్చుల? లేక వచ్చుటో?
నాజననప్రియోజనమునాఁ జనువాఁడె సుమీ! కుమార! నీ
వాజికి నోడితేని భవదంబయుఁ దాతయు నాటివారి నే
రాజ శిరమ్ము లెత్తి కననోర్తురు? మార్తురఁ జంపనెంచుమా!

ఉత్త—(తనలో) ఇతఁడు క్లీబుండయినను మాటలు కడుఁ బౌరుషోచితములు గాఁ గనుపట్టుచున్నవి. అక్కటా! యెంతదుర్దశ వచ్చినది! ఒకనపుంసకుఁడు నాకు ధైర్యము చెప్పవాఁడా? అయినను నితఁడెవఁడో యొకింత కనుఁగొనవలయు (ప్రకాశము)

ఉ. గానముగాదు నాట్యమును గాదభినీతియుఁ గాదు యుద్ధపుం
బూనిక లేడ? యక్కట! నపుంసకులేడ? విశేషపౌరుషా
ధీనులమైన మేమె వెనుదీయుదు మొక్కచోఁ బరున్ దగం
గా నెఱుఁగన్వలెన్ బిదపఁ గయ్యమొ నెయ్యమొ సేయఁగావలెన్.

రాజనీతియనఁ గడు దురూహంబు. దాని నెఱుఁగుట సామాన్యంబు కాదు. ఎదిరి బలము మును దనబలమును నెఱుఁగక కడంగువాఁడు వృధాగా మానప్రాణమ్ములకుం దక్కు. ఇది యంతయుఁ గేవలము నాసంగతికే కాదు.

ఉ. సారథిఁ జంపిరే రథికుఁ జంపుదు రంతయెట్లుంగ వొక్కొ? ని
న్నారక నేను దీసికొని యుద్ధమునన్ బలియిత్తునేని మా
వారలు నన్ను దూఱరె? కృపారహితుం డని, నిన్నువంటి వి
ద్యారుచిరుండు గానమున కబ్బునె? యుత్తర కింక నొజ్జగన్.

అర్జు—(తనలో) ఏమి? యీతని యుపన్యాసము. (ప్రకాశము) నృపకుమారా! ఎందులకుఁ గొఱగాని యీపేడిబ్రతుకుకన్న నాకుఁ జచ్చుటయే కొంతమంచిది. అదిగాక చావెన్నటికేని దప్పనిదే. ఇట్టిమహాకార్యంబునఁ బ్రాణపరిత్యాగంబు శ్లాఘ్యంబు కదా! నాకై నీవు సంశయింపకుము. ఇదియిట్లుండ నీవంటి రథికశ్రేష్ఠునిచేఁ గా

పాఁడుబడు నాకుమాత్ర మేమిభయము ? అర్జును సారథిని నశ్వములు మొదలగు వానిని సంరక్షించుకొనువాఁడే కదా ? రథారోహణమున కర్హుఁడు !

ఉత్త—(తనలో) ఇతఁడు దేనికిని నొప్పుకొన్నాఁడు. వీని యభిప్రాయము నిజముగా నిట్టిదే యైయుండవచ్చును. రూపు చూచిన షేడి. మాటలు చూచిన నెట్టిశూరులకును బైపెచ్చు. ఎట్లైన తేరు మరలింపవలయును. లేదా ? ఇఁక బ్రతుకుపై నాస వదలవలయును. (యోచించి) చెప్పిన చొప్పున వర్తింపని యనుచరుఁ డుండుట కడుముప్పుగదా ! కానిమ్ము. ఇట్లుచెప్పిచూచెద. (ప్రకాశము) నీ ధైర్యస్థైర్యమ్ములు చూచిన నాకుఁ గడునచ్చెరువుగా నున్నది. ఎందుకైననేమి ? నేనీ సంగరమ్మునకుఁ బూననేరను. నీకంత ధైర్య ముండెనేని నీవు రథివై కార్యంబు నిర్వహించెదవా ? లేక నాచెప్పిన చొప్పునఁ దేరు మరలించెదవా ?

అర్జు—కుమారా ! యోద్ధృకృత్యము వారు నెఱవేర్చుకొనవలయును. కావున నొక్కింత దిట్టము గలిగి వర్తింపుము.

క. కురుసేన గాదు దేవా, సురులెదిరించినను నీవ చొరగ గలిగి నేఁ
దఱిమితి నోడించెద నే, నెఱుఁగుదు నీకట్టికాల మిప్పు డరుదెంచెన్.

(రథము దుగముగాఁ దోలును.)

ఉత్త—(తనలో) ఏమి ? యీరథవేగము ! అప్పుడే చాలదూరము వచ్చితిమి. (తేఱి పాఱఁజూచి భయముతో) అమ్మయ్యో ! దగ్గఱకు వచ్చినకొలఁదిని సైన్యమెంతభీకరముగానున్నదో ! ఈమూర్ఖుఁడు నేనెంతచెప్పినను వినునట్లు తోఁపదు.

ఆ. వె. అకట ! "దబ్బవట్టియాబ్దికమునుగొన్న, బగిది" వీఁడు నాకుఁబ్రాప్తమయ్యె
వీణపట్టెగాని వింటిపట్టెఱుఁగని, కాంత కెఱుఁకపడునె ? కదనబాధ.

కానిమ్ము వీని కౌరవులే చెప్పవలసినరీతిని బుద్ధిచెప్పుదురు గాక నేను జెప్పి చూచిన లాభములేదు. వీనికిం దెలియకుండ నిందుండి యూరికి పాఱిపోయెద. (అట్లొనరించును.)

అర్జు—(చూచి ఆశ్చర్యముతో, తనలో)

మ. అకటా ! నీచునితోడ వచ్చితిఁగదా ! హాస్యాస్పదుం డిట్టివా
నిక కేమందుఁ గడంగె ? రాచకొలమేనిన్ లోన శంకింప కూ
రక పాఱెన్ వెసఁ దేరు డిగ్గి, యిది వీరవ్రాతముల్ విన్నచో
నెకసక్కెంబగుఁగాదె ? క్రీడికిఁ గలఁ డిం దంచు నిందింపరే ?

నేఁడు గాకున్న నింకెన్నఁడు బృహన్నల యర్జునుఁ డని లోకులకుఁ దెలియదా? ఇందుపాయమేమి? (యోచించి) యిట్లు గాఁక. వెనువెంటం జని యక్కుమారుని బోధించి సారథిం జేసికొని యేను రథినై విరటుని యావులం దెచ్చెద. (పాఱఁజూచి) అయ్యో! భీష్మద్రోణాది మహావీరు లందఱును నిక్కడి విశేషము లన్నియుఁ గని పెట్టుచు వారిలో వారేమో చెప్పికొనుచున్నట్లు లూహింపవచ్చెడిని. కానిమ్ము. (నిష్క్రమించును)

(అంతట భీష్మద్రోణకృపాశ్వత్థామ కర్ణులును దుర్యోధనుఁడును బ్రవేశింతురు.)

దుర్యో — (పాఱఁజూచి) ఓ కురువరులారా!

మ. పసులం బట్టితి మేము మంటిమి కదా బాగాయె గోపాలకుల్
వెసఁ బైఁ బోయి వచింపఁబోలు నెవఁడో వీఁ డింత తేరెక్కి పెం
పెసలారన్ జనుదెంచి స్యందనము వందేడించి భీతిల్లి యే
గుసడిన్ గాంచితిరే? యితం డెవఁడొకో? కొంతేని నూహించిరే?

కర్ణ — అంతటివాఁ డెవఁడైన నేమి? ఇంతుల కీవిచార మెందులకు?

కృపా — అంగరాజా! అట్లు నిరసింపక మిన్నకుండుటకన్న జాగరూకత కలిగి వివేకింపుట మంచిపని కదా? చిన్నపాము నేనిఁ బెద్దకఱ్ఱతోఁ గొట్టవలయును.

ద్రోణు — రాజా! అతఁ డెవఁడనియా? నీవిచారణము. కడు మాననీయము. నాకుం దోఁచిన తెఱఁగు వినుము.

ఉ. కౌరవసేనపై నొకఁడు గాఁ జనుదెంచుట కెవ్వఁ డోపు నీ
ధారుణిఁ, గౌరవాన్వయుఁడె తప్పక కావలయున్ బకారిజం
జేరిని గోరి పట్టితిమొ యీపురి వారలమున్కి నిక్కువం
బాగయినయ్యె నర్జునుఁడె యాతఁడు సందియ మేల నేటికిన్?

కర్ణ — (ఏకసక్కెముగా) మీ రర్జునుం జూచి చిరకాల మగుటచే శిష్యప్రేమ మీ కట్టి యూహ జనింపఁ జేయఁబోలు, లేక,

ఉ. స్యందన మందెసించి పెలుచన్ బరుగెత్తి నగుర్తు చూచి మీ
రందలివాఁడు పార్థుఁ డని యాడితి రర్జునుఁ డైనఁ ద్రోమతో
డం దరలింప మూకనె? కడంగఁడె? పోరి కొంకింపకేని, యా
వంద కొమ్మండ్రో పార్థునిఁగ భావన చేసితి రీరు పేరిమిన్.

కృపా — అంగరాజా! వారి వాక్యము తుదముట్ట విని పిమ్మటఁ జెప్పఁ గూడదా

అశ్వ — (ఏకసక్కెముగా) అట్లు విని చెప్పినచో నాతఁడు పరిభవమునకు ముఖ్యామిత్రుఁ డని యెట్లు! వెల్లడియగును.

దుర్యో—(భీష్మునుద్దేశించి) తాతా! వీర లందఱును నేమేమో యభిప్రాయములిచ్చు
చున్నారు వింటిరికదా? మీయభిప్రాయ మేమి?

భీష్మ—ఎవ్వరేనియు నొకప్పుడు గాకున్న నొకప్పుడేని నీవు నచ్చఁజెప్పఁగలరు గాని రా
గోయునది మాత్రము చెప్పలేరు. అతండు తప్పక యర్జునుఁడే. సందియములేదు. కా
రణము లింకను ధనురాచార్యులే చెప్పవలయు న్నారు. అంతలో నీతఁడు త్రేపెకు
కర్ణ—(ఏమో చెప్పఁబోగా) [మొదలిడెను.

దుర్యో—(వారించి) ఆచార్యా! తమయభిప్రాయము సాంతముగా సెలవిండు.

ద్రోణు—ఎవరు చెప్పుట కేమున్నది?

ఉ. ఇంతకు మున్ను విన్నయదిరో కద? కీచకుచావు, భీముని
క్రాంతికి సాక్ష్యమిచ్చెనది, కవ్వడి యాతఁడు గావుటెల్ల మీ
కంతట నింతటఁ దెలియ నల్లది వచ్చుచునున్నవాఁడు ది
క్ప్రాంతము లెల్ల నిండె నది యాతని శంఖపుమ్రోఁత భూవరా!

(అందఱును వినుట నటింతురు)

కర్ణ—(తనలో) అవును. ఆధ్వని దేవదత్తధ్వనివలెనే యున్నది.

దుర్యో—గురువరా! నాకీసందియముం దీర్పుఁడు.

మ. తమకున్ శిష్యుఁడు గౌరవాన్వయుఁడు దంతర్వాణిమాన్యుండు ని
క్రమపారంగతుఁ డిందిరానందనుఁడు పోర న్వచ్చెనే నిక్కమం
దము వీరుం డతఁ డేల వెన్కఁజను మానం బేని, సైన్యంపుసం
ద్రము వీక్షించినఁ బౌరుషం బధికమై దైవాఱదే? క్రీడికిన్.

ద్రోణు—చ. వెనుకకు నెందు కేగెనొ వివేచన సేయఁగ రాదు గాని య
ర్జునుఁ డనుమాట నిక్కము మిఁక శూలికి నెక్కుడువాఁ డెవండొ యా
తని నని నోర్వఁగాని విదితంబె తదన్యుల కోర్వరాము, యా
లను గడు వేగ నంపుము బలమ్ములఁ దోడుగ నిచ్చి భూవరా.

దుర్యో—(సంతోషముతో) అతఁ డర్జునుఁడే యైన మన కార్యము ఫలించినదే.

క. మాలఁ బదిరెండు సంవత్సరములు వని నుండి యొక్కసంవత్సర మీ
పురిసఁ జరియించి రావలె, నరుఁడే యతఁడంచు మీకునమ్మకయేనిన్.

భీష్మ—(తనలో) అక్కటా! వీనికాటెల్ల మిన్నఁటికిని బోవదయ్యెఁగదా? మంచిది.
(ప్రకాశము) కుమారా! పదుమూఁడువత్సరములును నిన్నఁటికే నిండినవి. లేదేని
ను కొందము,

ఉ. పాలదుగంగ నర్జునుఁడు వచ్చినచో నిటులాడ వచ్చుఁ గా
వాలకునై విరాటు భటుఁడైకద? రావలె నిప్పు డందుకై
యాలము సేఁతకుం గలదె? యద్దను, పిమ్మటఁ జూచుకొంద మా
కాలకళాధికుల్ దొరయఁగా దొరలెవ్వరొ? యేర్పఱింపుమా?

దుర్యో—(తనలో) అప్పుడే యీముసలి పాండవపక్షపాతము జూప మొదలుపెట్టినాఁడు. (ఆలోచించుట నటించును)

కర్ణ—(ఏకపక్షముగా) ఏమీ! నిజముగా నతఁ డర్జునుఁడేయైన నతనిని మార్కొనువారేలేరా?

చ. అతనికె కాక యంతటికి నస్త్రగురుండు ఘటోద్భవుండు, నీ
వతులితవిక్రముండవు మహాహవదక్షుఁడ, విట్టిమీకునుల్
బ్రతి గురుపుత్త్రుఁడున్ గృపుఁడు పాండవపక్షముఁబూని మీరు నీ
చతమతి రోయ రేనతనిజంపుటకే నొకరుండఁ జాలుదున్.

అశ్వ—(పరిహాసముగా) నీవు చాలినదియూ లేనిదియుఁ బాంచాలీపరిణయంబును ఘోషయాత్రయును సంపూర్ణముగా నెఱుఁగుదుము. దానికేమి? (దుర్యోధనుదిక్కు) నరేంద్రా! ఇంతకును నతఁ డర్జునుఁడా? కాఁడా? యనునది వివాద్యాంశము. నిక్కముగా నర్జునుఁడే యైనను విరటునియుచరుం డగుకతన మనము ము న్నొనర్చికొన్న సమయ మతని కిప్పట్టునఁ బ్రతిబంధకము గా నేరదు. ఏమందువా?

శా. న్యాయం బంచునొ యేమిహేతువుననో నాచండ్రియు న్నేను గాం
గేయుండున్ గృపుఁడు న్నిగంతరముఁ దత్రేవుంబ కామింతు మిం
తే యా నిక్కములైనను బరులయాదేశంబునం దుంటఁ గా
దే? యేదుష్కృతికైన సిద్ధముగ మే మెందుంటిమో భూవరా!

చ. విరటునిగోవులన్ వృథగ వీరులచుం చోకపేరు పూని ని
ష్కరుణులమై హరించుటయు కాక నిరాగను లైనగోపబా
లురఁ బడమోఁదు టెవ్వరును లోకులు మెచ్చెడిమేటికర్జమే?
నరులు పరానువర్తులు ఘోనర్నదుష్కృతు లున్నె? భూవరా?

కర్ణ—(కోపముతో) అంతతోఁ గట్టిపెట్టుము. నీ యుపన్యాసమువలన నెల్ల ఫలితార్థ మతఁడు పరాధీనుఁడౌ గనుక నతనికిప్పట్టున సమయభంగ విచారణం బనావశ్యకమని తేలినది. (దుర్యోధనుదిక్కు) మిత్త్రమా? నీవలహృదయము నీకు స్పష్టముగాఁ దెలిసినదిగదా?

ఉ. పోరికి నిట్టివారిఁ గొని పోవుట హానికరంబు వీరు స
ద్వీరులు గారు పోషకుని వేరము దీరుప లేరు శత్రులన్
శూరులు పెద్దఁగాఁ బొగడఁ జొత్తురె? యాచనగాఁ దలంచెనో?
పాలుఁ డితండు, యుద్ధపుస్వభావ మెఱింగిన నిట్టులాడునే?

"తాఁ జెడ్డకోతి వనమెల్లఁ జెఱచిన" దన్నట్లు తనకుఁ దాను స్వతంత్రుఁడు గాని తక్కినవారిం గూడ నిరుత్సాహులన్ జేయుచుండునో? అగుఁ గాక నీవు సంశయింపకుము.

ఉ. అర్జునులెక్క యే మతని యుబ్బ సురేశ్వరుఁ డౌను గాక వి
స్ఫూర్జితశక్తిమై నెదిరి పోరి జయింపఁ గలాఁడ నూరకే
గర్జిలు పాటి గా దిపుడె కాంచెదు నాదు పరాక్రమంబు, నీ
తర్జనభర్జనల్ కని యెదన్ భయ ముందఁడు కర్ణుఁ డెన్నఁడున్.

కృపా—వృథాగా నెందులకు వాగ్వ్యయ మొనరించెదవు? మనలో మనము మంచిచెడ్డలు చెప్పికొనుటయు నొకతప్పా? పైకి నవసరానవసరములం బట్టి మన మెట్లు సంచరించుచున్నను మనస్సుమాత్రము న్యాయముప్రక్కకు ములు చూపకమానదు.

ఉ. ద్యూతములోన గెల్చుటది దోసమటంచుఁ బ్రపంచ మెంచు నో
సూతతనూజ? దానివిని శూరత దెచ్చుకొనం బనేమి? దు
ర్నీతిని లోకమున్ బొగడునే? యటు సేయఁగ బ్రహ్మశక్యమే?
మూతి బిగింతు వేరిపయి? మూఢులె? వీరలు నీకుఁ జాలరే?

కర్ణు—(పండ్లు కొఱికి ఏమో యనఁ బోవుచుండఁ దుర్యోధనుఁడు వారించును)

అశ్వ—(ఏకపక్కముగా) రాజా! ఎందుకు వారించెదవు?

క. వారింపనేల? యాతని, శూరత వాక్కులనె కాదె? చూడం దగుఁ "దా
నే రాజ" నఁనెడిగర్వ, ప్రారంభం బితని నింతవఱకుం దెచ్చెన్.

ఉ. వచ్చుచునున్న వాఁ డమరవంద్య పరాక్రమధూర్వహుండు వి
వ్వచ్చుఁడు, మాటలన్ జనెడివాఁ డతఁ డెన్నఁడు గాఁడు మాపయిన్
మచ్చర మేల? యీతనికి మాకతఁ డన్నను గౌరవంబు లే
దిచ్చుట, శత్రువైన వచియింపఁ దగున్ గుణమాదు రేక దా?

కర్ణు—(కోపములో) నీవంటి కుక్షింభరులకు గౌరవమున్ననేమి? లేకున్ననేమి?

ఉ. పాఱెడువారు కావుననె పాఱుదు మీరలు నిమ్ముఁ బోరిలన్
పోరికి వెంటఁ బెట్టుకొని పోవుట, పిల్లిని గొంచుఁ బెండ్లియిల్

చేరుటవంటి " దూరకొనఁ జెల్లదె తేనిమనంబునిట్లు కం
గా రోసరించునట్టి పనికా ? యిటకున్ రథమెక్కి నచ్చుటల్.

అశ్వ--(కోపముతో) ఓరీ ! జాల్మ ! ఏమని పేలితివి ? ఇదిగోఁ జచ్చితివిరా ! (కర్ణునిపై కుఱుకఁబోవును.)

ద్రోణు—కుమారా ! ఊరకొనుము. ఎందుకేని యసమానునితోఁ బ్రసక్తిగూడదు.

కర్ణ—(ధైర్యముగా) రమ్మ; అంతతో శాంతించితివేమి ?

ఉ. ఆలము సేయువానివలె నాయుధముం గొని సారెసారె మీ
సాలను దువ్వుకొంచు నృపుసత్రమునం బడి మెక్కిమెక్కి పైఁ
గాలమువచ్చినప్పుడిటు కాతరతన్ గని ‘తిన్నయింటివా
సాలను లెక్కవెట్టు’ నినుఁ జంపి కురుప్రభు నవ్వుదీర్చెదన్.

అశ్వ—(కత్తి వెఱికి) ఓరీ దుర్జనమార్గస్య ! జఘన్య!

శా. కందాలోఁ బడి భుక్తశేషమును జక్కన్ ‘మెక్కి బల్పెక్కి తే
నిం దుర్నీతికిఁ ద్రిప్పునీబ్రతుకు నేనే కాదు లోకంబులో
నిందన్ జేయనివార లుండ రిదిగో నీచావు దాపయ్యెనో
పందా ? నోటికిబుద్ధిచెప్పుకొనుమా పైపైకి రాఁబోకుమా.

కర్ణు—(అశ్వత్థామపై కుఱుకఁబోవును)

దుర్యో—(వారించి) మిత్రమా ! ఇప్పుడు నీవు శాంతించి నాయందలి విశ్వాసమును జూప వలయును (ద్రోణునిదిక్కై)

ఉ. మీ కిది న్యాయమే కద ? యమేయపరాక్రము లక్ష్య శత్రునిన్
వాకొని పెద్దఁ జేసి యిటు వారికివీరికి వాదు గూర్తురే ?
సాకినవాని ద్రవ్యము విసంబె ? యసంబున కాస జేయరే ?
నాకపమానమైనఁ గదనంబున మీకుఁ బ్రశస్తి గల్గునే.

భీష్మ—కుమారా ! ఇందు ద్రోణాదుల తప్పిదంబు లేశంబును లేదు. కర్ణుఁడు తనకుంగల పరాక్రమాతిశయంబు ప్రకటించె. దానికేమి.

క. ఆర్యులు కదనంబులఁ గడు, ధైర్యస్థైర్యములు గల ప్రధానులు వీరల్
కార్యాకార్యజ్ఞులు దు,శ్చర్యులె ! యివ్వారిఁ గేలిసలుపన్ దగునే.

అర్జునుండన సామాన్యుండు కాఁడు. అతఁడొక్కఁడేకదా ! యతని మన మొప్పరికింపం జనదనుట మన క్షేమమునకే కాని వేఱొండు కాదు. కావున వారలం బ్రసన్నులం జేసికొని కార్యంబు నెఱవేర్చికొనుము. (ద్రోణాదులదిక్కై)

ఉ. దగ్గఱవచ్చె నల్లదె పృథాసుతుస్యందన మార్యులార మా
యొగ్గుఁ దలంపఁబోక యిటకెందుకు వచ్చితి మట్టికార్యముల్
నెగ్గఁగఁ జేయుఁడీ ? విజయునిన్ జిరకాననవాసజాతరో
షోగ్రుని నగ్రతేజు నెటులో మఱమాఁపుద మెల్లభంగులన్.

(దుర్యోధనునిదిక్కు)కుమారా ! నీకర్ణుని సహాయునింగాఁ గొని పసులవెంబడింజనుము.

దుర్యో—(కర్ణసహితముగా నిష్క్రమించును.)

(అంత నర్జునుఁడు స్వస్వరూపముతో నుత్తర సహితముగఁ బ్రవేశించును.)

(ద్రోణాదులందఱును బ్రసన్నులై సన్నద్ధులగుదురు)

అర్జు—(నవ్వి) ఇంకను నీకు సంశయము బాధించుచునే యున్నదా ?

సీ. కంకుండు నానిరాతంకుఁడు మీతండ్రి ప్రియమిత్రుఁడతఁడు మాపెద్దయన్న
వలలుండు కీచకవనవహ్ని మీబానసీఁ డెవ్వఁడతఁడు మాచిన్నయన్న
వారువంబులమీఁది పారుపత్తెమున కర్హుండు దామగ్రంథి యొక్కతమ్ముఁ
డాలఁగాచెడివారి కధినాథుఁ డల్లతంత్రీపాలుఁడే సహదేవుఁ; డేన
యనర్జునుండను సైరంధ్రియాజ్ఞసేని, గాండీవంబియ్యదియె సురేంద్రుం డొసఁగిన
మకుట మిద్దియె యే నపుంసకుఁడ నగుట. యూర్వశీశాపమునఁ జుమ్మియుత్తరుండ!

శాపావసానం బగుటంజేసి మరల నారూపునావచ్చె భీమసేనాదుల యాయుధమ్ములు
నీవు శమీవృక్షమ్మున చూచి యుంటివి మఱియును నీవడిగిన ప్రశ్నంబుల కెల్ల
నుత్తరం బిచ్చితి నిఁక నీవు లేశమ్మును జంకు గొనక సారథ్యమునం దప్రమత్తుఁడవై
వర్తింపుము. రథవేగంబు హెచ్చింపుము.

ఉత్త—చిత్తము. అట్లే యొనర్చెదను.

క. నరుఁ డవని నిన్నెఱింగిన, తరుణమునన పోయె నాయెడం గలభయ మో
కురువీర ! యెఱిఁగి యెఱుఁగక, పగచించిన తప్పులకును వేఁడెదనిన్నున్.

అర్జు—అట్టి సందియము నీమనమ్మున నుంచకుము. తేరు వోవనిమ్ము.

ఉత్త—ఇదిగో ! తోలుచున్నాఁడను. (అట్లొనర్చును.)

అర్జు—(చేతితో నిర్దేశించి) నృపకుమారా ! అటు చూడుము.

శా. ద్రోణుం డాఁతడు, భీష్ముఁడల్లతఁడు, కర్ణుం డాతఁడే, చాపని
ర్వాణంబుల్ వినవచ్చుచున్నవియె ? యశ్వత్థామ మా ? యాతఁడా
స్థాణుం బోలినవాఁ, డతం డె కృపుఁ డాచార్యోపమానుండు, పై
రాణించున్ ధ్వజమందు వ్యాళి మతఁడే రారాజు కన్గొంటివే.

ఉత్త — దగ్గఱకు వచ్చితిమి కదా! ఇంకను వీరు మనపై నారాచమ్ములు నిగుడ్పరేమి?
అర్జు — ఏమనియా?
శా. ఆచార్యుండు నియంత, యాయనకు నాయం డెంతయో పేర్మి, స
త్యాచారుండగు భీష్ముఁడోలి మము బాల్యంబాదిగాఁ బెంచె, ద్రో
ణాచార్యాత్మజుఁ డేను సోదరుల మన్నట్లుండు, మద్దృష్టి మా
కాచార్యత్వము చేయుటన్ గృపుఁ డుపాధ్యాయుండె యౌ నుత్తరా!
మ. ఒకకర్ణుండు సుయోధనుండు మనపై నుగ్రత్వముం బూని కొం
డిక నాఁడాదిగఁ గీడు గోరుదురు కానీ వీర లయ్యార్యులన్
గికురింపం దగ దౌఁ గదా! మనము మున్ గీలింతు మేనిన్ శర
ప్రకరం, బార్యులు వింతు రంతవఱకున్ బైరారు వారుత్తరా!
(పాఱఁజూచి) సుయోధనుండు గడుదవ్వునఁ బసులవెంటఁ జనుచున్నవాఁడు. కావున మనమియ్యెడ నున్నఁ బ్రయోజనము లేదు. మనతేరి పక్కగా నతనియెదుటికిం గొ
ఉత్త — అట్లనే పోనిచ్చుచున్నాఁడను. [ని పొమ్ము.
అర్జు — (యోజించి) క్షణమిక్కడనే యుండనిమ్ము. (తనలో)
క. వీరియెడ నాకుఁ గలిగిన, గౌరవముం జూపవలదె! కలదే! గురుధి
క్కారము, శ్రేయస్కరమే, నారాచమ్ములనె వీరి నారాధింతున్.
(కొన్ని యమ్ములు విడిచి) ఉత్తరా! తేరు వెనుకఁ జెప్పినచొప్పునఁ బోవనిమ్ము.
ఉత్త — చిత్తము. (ఇరువురును నిష్క్రమింతురు.)
ద్రోణా — (సంతోషముతో)
శా. ఔరా! శిష్యుఁడ నన్న నీవకదరా? యాచార్యసద్భక్తి నీ
దేరా? నూర్గురు శిష్యు లుండవలెనే? యీవొక్కఁడే చాలు, జ
న్మారాతిన్ గురునాథుఁ గొల్పుగురుపై నన్నన్న! కోపింప కి
ట్లారాధింతువె? దీనికిన్ ఫలము నీ కౌఁ గాక శీఘ్రమ్ముగన్.
(పట్టరాని సంతోషముతో భీష్మదిక్కు) చూచితివి కదా? మనయెడల నాతఁ డొనర్చిన గౌరవము.
తే. గీ. స్వాగతమునకు రెండేసి సాయకములు, శ్రవణములుసోఁకి సోఁకనిసరణి నించె
నండనమ్ముల కట్టులే వైచె పాద, యుగళి సోఁకియు సోఁకనివగది నరుఁడు.
భీష్మ — (నవ్వి) ఆచార్యా! యిం దాశ్చర్య మేమి? అతఁ డొనర్చిన శిష్యత్వ మెట్టిది?
(పక్కకుఁజూచి)

చ. మసలఁ బరిత్యజించి యద మండలపుం గతిఁ దేరు త్రిప్పి యా
ర్జునుఁడు సుయోధనున్ గదియఁ జూచుచుఁ బోవుచు నున్నవాఁడు తాఁ
డని యొనరింప లేఁ డతని నాఁగి, క్షణంబునఁ బోయి తానిమ
న్నన నిలుపన్ వలెన్ దడవినన్ జయి వచ్చుఁ జూడఁడీ కడంగుఁడీ.

అశ్వ—(పాఱఁజూచి) చూడుఁడు రారాజుపైకరుగుకవ్వడికిఁ గర్ణుఁడడ్డమగుచున్నాఁడు.

ద్రోణా—తండ్రీ! అట్లని మన మొప్పరికింపఁ జనదు. మీరిరువురును బోయి రాజుం గాపాడుఁడు. వలయు నేని యేమును వచ్చెదము.

(కృపాశ్వత్థామలు నిష్క్రమింతురు.)

ద్రోణు—(భీష్మునితో) కర్ణార్జునులద్వంద్వయుద్ధ మెట్లున్నదో పరికించితిరా?

భీష్మ—ఉభయులును సమర్థులే కదా? అయిన నర్జును నకితఁ డేకాఁ డెవ్వరేనియు లొచ్చనక తప్పదు. (పరికించి) కనుఁగొంటిరా? కర్ణు నతిక్రమించి) దుర్యోధనుఁ జెనకఁ బోవునవసరంబున మనయశ్వత్థామ యనికిఁ గడంగెను?

ద్రోణు—(చూచి) యుద్ధము కడు భరముగా నుండెడిని కాని కవ్వడి యక్షయతూణీరుం డగుటచే నితని నతిశయింపవచ్చును. నేను బోయి యతనికిఁ దలపడియెద (కొండొకపోయినిల్చి) ఇతఁ డెక్కటితమునన్నో కుమారుం దలపడకయె నావంకకు వచ్చుచున్నాఁడు.

అర్జు—(ఉత్తరునితోఁ బ్రవేశించి) ఉత్తరా! తేరమ్మహాత్మున కభిముఖముగాఁ బోవనిమ్ము. (తనలో)

ఆ. వె. ఓనమాలు మొదలు నొజ్జయై విలువిద్దె, మెట్టితిట్టి చెప్పి ముగుదతనము
వాపినట్టిగురునిపై కేమికమ్మన, బవరమునకుఁ బోదు భయము విడిచి.

(విచారముతో) ఓహో! దైవమా! యిక్కురుకులపాంసను కారణమ్మున నెన్నియిక్కట్టులు ఘటించితివి?

మ. పతితో శ్రీకొనుఁ బుత్రిఁ గన్న నవలా, భార్యాసమాయోగసం
గతుఁ డాపై జననిన్ గణింపఁడు, విపక్షుత్రిత్వమున్ బూను యా
పితగోగుండు, సమాప్తవిద్యుఁడు గురున్ ద్వేషించు నన్నట్టి సా
మెత నన్ జూచి పఠింతురే! యిఁక జనుల్, మేనెల్ల వమ్మయ్యె నే.

(యోజించి) ఇట్లుగుంగాక (సమీపించి చేతులు జోడించి)

క. అడవులఁ బండ్రెండేఁడులు, కడునిడుమలు గుడిచినట్టికవ్వడి మీశి
ష్యుఁడు మీరిడుదీపము మీ, యడుగులకుఁ ద్రికరణశుద్ధి నభివాదించున్.

ద్రోణు — (ఆనందముతో లేచి నెత్తి) తండ్రీ! దీర్ఘాయుష్మంతుఁడవై సర్వవిధముల వన్నె
కెక్కుము. శిష్టాచారము కావించితివి కావున,

క. చనుము రథ మెక్కు మాహవ మునకున్ డీకొమ్ము మేము మును చెప్పినయా
ధనురాగమమును జక్కఁగ, నను నొప్పఁగఁ జెప్పుచుమ్మఁ గయిసేయుమికన్.

అర్జు — (వినయముతో) తమయాజ్ఞ శిరసావహించుచున్నాఁడను. (రథమెక్కి సంశయముతో తనలో)

క. గురుపై నెక్కుఁరణిని శర, పరంపరలు విడుచువాఁడఁ బగతుఁడె? యాతం
డరలేక యాజ్ఞ యిడుఁగా, కరయంగా వలదె? యిట్టి యాగడము నెడన్.

ఇట్లగుఁగాక (ప్రకాశము)

ఉ. ఏనయి యెంత చెప్పినను నేయఁగఁజాల శరంబు మీరె నా
పైనెనరుంచి యేయుఁడగుఁ బ్రపథమంబున నట్టులేని నా
మానసమందుఁ గల్గు ననుమానము వోవు టెకాక సత్యసం
ధానిరతుండు ధర్మజుఁడు తమ్మునిపైఁ గడు నల్గకుండెడున్.

ద్రోణు — (తనలో) బళిరా! అర్జునా! బళిరా! (ప్రకాశము) అట్లే కావించెదను.
కాని రణోచితస్థలమునకుఁ బోవుదము రమ్ము. (నిష్క్రమింతురు.)

భీష్మ — (సంతోషముతో) సెబాసు! అర్జునా! సెబాసు! "అవశ్యంపితురాచార"
మ్మనుట నీకు సర్వవిధములం బట్టినది.

చ. అలజమదగ్ని పుత్రునకు నస్త్రగురుం డైన, నాకు నీవునుం
గలన నొకింత వెన్బడవు "కౌరవ వంశమునందు నేఁటితోఁ
గలిగెను యుగ్రమొక్కటి తగన్ గురుమెచ్చును గాంచినట్టి" దన్
విలసనమున్ గడించితివి వీరవరేణ్యుఁడ వైతి వొప్పగన్.

(పరికించి) ఏమీ? అస్త్రగురుఁడే కాక గురుపుత్రశారద్వతులు గూడ నోడినారే?
అర్జునుఁ డుత్తరునితో నేమో యనుచున్నాఁడు. (విని) గోవులం దోలికొని పొమ్మని
గోపాలకుల నాజ్ఞాపింపుమనియు నీజయమంతయు నీవే కావించినట్లు నగరంబునఁ
జాటింపుమనియును బోధించుచున్నాఁడు. (విని) మరల నేమో యనుచున్నాఁ[డు. (తనలో)

ఉ. అమ్మహితుండు చాపధరు లంగటికిం దలపువ్వ వృద్ధుఁడం
మమ్మని నెంచఁబోకు మరిసూదన తాపటిమంబుపట్ల బిం
కమ్మగు జవ్వనంబు పొడకట్టు మ తేమనుకొంటివో? మహా
త్మ్యమ్మున మేటి యాకొక పితామహుఁడే యనరే? దేవుఁడే.

కావునఁ గడు జాగరూకుండవై సారథ్యమ్ము నెఱవేర్చెదవు గాక. (ఉత్తరార్జునులు ప్రవేశింతురు.)

అర్జు—ఉ. ఆయన గెల్చి కాని మనమక్కురురాజుఁ గలంపలేము గాం
గేయున కాదరంబ కద ! కేవలము న్మనయం దనంగగా
దోయదనీళనందన ? నయోచితమార్గము దప్పఁ జెప్పఁడా
మ్మాయవిదుం డతండు గదనం బొనరించియు తీరుఁ దీరుగన్.

భీష్మ—(సంతోషముతో) అర్జునుండు నన్నుం గూడఁ దనవిద్యాపాటవమ్మున నానందింపఁజేయ నిట వచ్చుచున్నాఁడు. (ప్రక్కఁజూచి) యీయిరువుర సమరముం జూచుటకుఁ గాఁబోలుఁ గురురాజుతోపాటు యోధులందఱును నీదిక్కునకేఁ వచ్చుచున్నారు. (సన్నద్ధుఁ డగును.)

(అంత దుర్యోధనాదులు ప్రవేశింతురు.)

అర్జు—(వినయముగా.)

ఉ. పోరికి నిన్ను మార్కొనఁగఁ బోలునె ? యొక్కనికేని యుక్త మహో
దారచరిత్ర ? యట్లయినఁ దప్పక వచ్చె విరాటుబంటనౌ
గారణ మిట్టినన్ వెకిలిగాఁ దలపోసెదొ యేమొ ? యాదురా
చారుఁ గృతఘ్ను గౌరవవిచారవిదూరు క్షమింపు మియ్యెడన్.

భీష్మ—(ఆదరముతో) తండ్రీ ! క్షత్రియోచితప్రచారప్రవర్తనుండ వగు నిన్నెవ్వరు క్షమించుట యెందులకు ?

ఉ. శూలి నెదిర్చినట్టి యల శూరత విన్నది యాది నీకు భూ
పాలురెకారు దేవతలు ఖండనమం దెదురే ? యటంచు నేఁ
బోల నెఱుంగుదున్ సమరముం బొనరించెద నైన నన్ను నె
ట్లాలములోఁ గలంచెదవొ యయ్యయి భంగులు చూచు వేడుకన్.

ఉచితస్థలమ్మున కరుగుదము రమ్ము. (నిష్క్రమింతురు.)

అశ్వ—(ఆకాశము వంకఁజూచి) ఓహో ! ఆకస మెల్ల నంబరచరుల విమానము లెట్లు నిండినవో ?

తే.గీ. తాతమనుమల సంగరాద్భుతమునకు, సంతసించుచు నున్నారు చదల సురలు
హరిని సంగరమున గెల్చినట్టిఁ డొక్కఁ డొక్కఁడో హరునోర్చిన యొక్కఁ డనుక.

కృపా—(చూచి) కుమారా ! గాంగేయునిచాపములు నర్జునుఁ డెట్లు త్రుత్తునియలు సేయుచున్నాఁడో చూచితివా !

ఉ. ఎత్తెను జాప మాతఁ, డొకయేటున నీతఁడు త్రుంచె నంచి తా
నెత్తె నితండు త్రుంచె నిటులెత్తుటయే తడ వెన్నిమాఱులో
త్తుత్తునియల్ పొ ర్చె సరి తూఁగు నెవం డిఁకఁ బార్థుతోడ లో
కోత్తరుఁ డాతనిం దొరయు యోధులు నున్న జగత్త్రయంబునన్.

ద్రోణు—(ఆశ్చర్యముతో) అహహా! యితని శరలాఘవము!

క. చాపమ్ముఁ ద్రుంచి శేషోక, చాపమ్ము గ్రహించునంత శాంతనవునిఁ బెం
దూపులఁ గొన్నిటఁ బార్థుం, డాపన్నునిఁ జేసి తేని నదె యుద్ధంజయున్.

అశ్వ—(కర్ణునితో నెకసక్కెముగా)

ఉ. పార్థునిలావు నీ కిపుడు గన్పడెనే? యిప్పటికేని, కాలపు
న్వ్యర్థము నాఁగ నాతఁ డిటు చెప్పెడి తేనికిఁ గల్గుకారిమిన్
సార్థకమున్ బొనర్ప సమయం బిదియే యెదిరించి నిల్వ ప్ర
త్యర్థిని గెల్వ లేనిబిరుదమ్ములు వమ్ములు కావె యేరికిన్

దుర్యో—(తనపైకి వచ్చుబాణమ్ముల నిపుణముగా వారించుకొనుట నటించును.)

కర్ణ—(సంరంభముతో) రాజా! నేనుండఁగా నీవేల వారించుకొనవలెను? (కొంత
పడి నిలిచి పోరాట నటించును)

దుర్యో—ఏమీ? ఈనాఁడితని విక్రమం బపక్రమంబుగా సాగుచున్నదే! (యు
ద్ధసన్నద్ధుఁడగును)

అశ్వ—(తనలో) ఏనాఁ డతని విక్రమ మపక్రమము గాకున్నది? మన కిప్పటి కప్పుడే
క్రొత్తగాఁ గన్పట్టును.

అర్జు—(ప్రవేశించి) విరాటనందనా! అదె సుయోధనుఁడు మనకుం జేఁ జిక్కియున్నాఁ
[డు. అరదమ్ముటు పట్టుపను

ఉత్త—(అలసటతో)

చ. ఎడ యొకయింత లే దొకటె యేయుట యే నిఁక నిల్పఁజాల మే
నడపడ లాడఁగాఁ దొడఁగె వారువముల్ కడు డస్సె నుంత యె
క్కడ శ్రమ దీర్చి కొంద మిటు లేకముఖంబుగఁ బోరు సల్పి యె
వ్వాఁడు బడలందు లోకమునఁ బార్థులె? పార్థివులెల్ల నర్జునా!

అర్జు—(మీఁదఁ జేయి వైచి) రాజనందనా! కడు బడలితివి. ఇఁకఁ గష్టించిన నంతగా
దుగదా? అందు కంతాంశమేనియు నవసరము లేదు.

మ. అదె రారాజతనిన్ బరాభవము చేయన్ గాల మేతెంచె దు
ర్మదుఁ డీతండు గణింపఁ డేని మహితాస్త్రవ్యాప్తిఁ, డి

య్యాదనఁ బైఁబడమేని జోదులు శ్రమంబాఱఁ సమీపింతు రాఁ
గుదు రీయత్న, మొకింతయోర్చికొనుమా ? కోపంబు దీపింపఁగన్.

అంత వలసిన సేన యశ్వమ్ములం గడపఁ గలవాఁడ నీయథాశక్తిం బని సేయుము. (శర ప్రయోగము నటించి)

ఉ. పాఱెదవేల ? జూదమని వచ్చితివో ? యిది భండనంబు, తే
రూరక యెక్కు మాత్రమున కోడరు శత్రులు, వీథులెల్లడన్
స్వారి యొనర్పఁగాఁ గలవె ? సామజయానము నెక్కు, నేఁడునీఁ
పేరు నిరర్థకం బగును బెంపటి యేగినచో సుయోధనా ?

తే. గీ. అబలఁ బాంచాలి నవమానమందఁజేయ, నమ్ము నోరెఱుఁగని పశువ్రజముఁబట్టి
కట్టి గొల్లలపైని వేవేగ నులుక నమ్ము, రాదొకో ? విద్యమ్ము గ్రమ్ము నేర్పు.

ఉ. రాజవుకావె ? నీవు కురురాట్కులమందు జనింప లేదె ? యే
యోజ ధరన్ భరించెద వహో ! యని పౌరులునవ్వ, నింతని
స్త్రైజాఁడ వేల వచ్చితి విసీ ! యని నీతఁకు, యుద్ధ మన్నచో
భోజనమో ? యలంకరణమో ? యవరోధవధూవిహారమో ?

ఉ. చంపెదనంచు భీతినడి సాఁకుఁ బాఱెద వేల ? నేను నిన్
జంపమి నిక్కువంబు రిపుదైత్యభుజుండు మదగ్రజుండు నా
యింపఁ బ్రతిజ్ఞ గొంటెఱుఁగవే ? మిము నూర్వుర మొన్న మొన్న నే,
చంపెను మావలెన్ ద్రుపదజన్ గికురించినకీచకావళిన్.

దుర్యో—(సిగ్గువడి నిలుచును.)

భీష్మాదులు—(మరల యుద్ధసన్నద్ధులై శరప్రయోగము నటింతురు)

అర్జు—(ధ్యానమునటించి యమ్ము విడుచును.)

భీష్మాదులు—(అందఱును మూర్ఛ నటింతురు.)

అర్జు—ఉత్తరా నీసహోదరి యుత్తర చెప్పిన పలుకు స్మృతికిం దెచ్చుకొని వీరి యుష్ణీషాంచలమ్ముల నుత్తరించి యిటు తెమ్ము.

ఉత్త—చిత్తము. (దరికరుగఁబోవును.)

అర్జు—(మెల్లఁగా) మాట, ఈమోహనాస్త్రమ్మునకుఁబ్రతి పితామహుండెఱుఁగుఁగాన వతనిదెసకుంబోకుము. తక్కుఁగలజోదు లెఱుంగరు వారలు తెలియగను నాలోన కృతకృత్యుండవై మరలిరమ్ము.

ఉత్త—(తలపాగలకొసలు కోయుట నటించును.)

భీష్మ—(ధ్యానము నటించి కనులువిచ్చును.)

ఉత్త—(పరుగున వచ్చి యర్జునుని నొద్దనిలుచును)

అర్జు—ఇఁకఁ బోదము పద (నిష్క్రమింతురు.)

భీష్మ—(తనలో) అన్నా! కిరీడి యెంతపని చేసినాఁడు? (కోపముతో)

చ. నిలునిలు పార్థ? మోహనము నీవ యెఱుంగుదువే? బలమ్ములన్
గలఁచెద? యుక్తి వమ్మమెయిఁ గల్గునె? దీన యశంబు ధర్మపుం
గలన జయంబొ వేటకాఁడొ గాంచుట యుక్తము కాక నిద్దురన్
సొలసినవారిపైఁ దగునె? శూరతఁ జూపుట నిన్నుఁ బోటికిన్.

(దుర్యోధనుని శిరము చక్కఁగాఁ బరికించి మెప్పుతో)

చ. కరుణయుటన్న నీయదియ కౌరవనాథు శిరంబునిప్పు డు
త్తరుఁడొగి నుత్తరించెనని తత్తరమందితి భ్రాంతికల్మి ని
క్కురువతి కిట్లు చేపడినఁ గుత్తుకలొక్కటఁ గత్తరింపఁడే?
తరతమభావవేది యగు ధర్మజుఁ డమ్మెఁడ వౌదు వర్జునా.

(ద్రోణాదులు మూర్ఛ దలియుదురు)

దుర్యో—(కోపముతో)

శా. ఏఁడీ? ఫల్గునుఁ డేడఁబోయెనొ కదాఁ యిందెందుఁ గన్పట్టఁడే
కూడన్ ముట్టుద మేటికీతడ? పదే గోపాలకుల్ గొల్వ నా
జాడన్ బోయెడి మిన్నకుండ తగునే? శౌర్యమ్ము వమ్మయ్యెనే?
వాడం బాఱినమోముతోఁ బురికిఁ బోవన్ బాడియే యేనికిన్.

భీష్మ—కౌరవేంద్రా! ఎందుకీ పశ్చాత్తాపము?

చ. మనకవమానమా? కడుఁ బ్రమాదము దప్పెను గిరీడి కేవల
మ్మును గరుణాళుఁ డేమిటికి మూర్ఖత నాతనిఁ దూఱఁబోయె? ద
య్యనువునఁ గుత్తుకల్ దునిమెనా? మన మేమగువార మట్టియో
గ్యునికి జయంబు కాక మఱియొక్కనికిన్ జయమబ్బనేర్చునే!

దుర్యో—(లజ్జా దైన్యములను నటించును)

కృపా—(దృష్టినిగిడ్చి) పితామహా! నుశర్మకాఁబోలు ననతిదూరమ్మున నిటువచ్చుచున్నాఁడు. అక్కడివిశేషము లేమైయుండునో?

అశ్వ—ఇక్కడ నింతమంది యోధానుయోధు లుండి యిట్లుజరిగినదికదా? ఇఁక నక్కడ మఱియొకలాగు జరుగునా?

చ. అట శమనాత్మజుండుఁ గవలున్ మఱిమారుతియున్ గడంగిపో
రుటకుఁ దొడంగినన్ బలము రూపఱ బబ్రిమె? మీరలెల్ల బా
సట యొనరింప నేగరె? విచారము తోడఁ బనేమి? పార్థుఁ డె
క్కటిన దిగంతముల్ గెలువఁగా వినమే కనమే తదుద్ధతుల్.

కర్ణ—(తనలో) అక్కటా! మొదట వీరెన్ని వచించిరో దైవమన్నియును ఘటించినాఁడే! (ప్రకాశము)

చ. బవరము సేయ నొక్కఁడు సవ్యసాచియం, బొకటన్ దొలంగు దీ
నివిషయమై విచారణము నెక్కలుపం బని లేదు కానిచో
నెవరు నెఱుంగరే? విజయ మేడ్తెఱ, దైవబలంబు గాక యొ
క్కవిజయుఁడే జయించెననఁగా వశమే? కురునాథ? యింతటిన్.

కృపా—ఒక్కయర్జునుఁడే యొనర్చిన యిట్టి యనేకదుర్ఘటకార్యములు గలవు. ఐనను మనయిప్పటి యాస్థకం దగినప్రసంగ మింతకన్న నుండదు.

సుయో—(పితామహుదిక్కు) సమయభంగమున్ గూర్చి తమయభిప్రాయ మేమని స్థిరపఱచెదరు?

భీష్మ—నాయభిప్రాయ మిదివఱకే విశదీకరించితిని. వలసిన,

ఉ. ధర్మజుఁ డెన్నఁ డేయ్యెడ నధర్మపథంబునఁ గాలు వెట్టఁ డీ
మర్మము నీకుఁ దెలియదు మానవనాథ! తదర్థ మొక్కనిన్
నిర్మలచిత్తు నయ్యెడకు నీవనుపన్ సకలంబు తెల్ల మా
నర్మిలి మీకు వారలకు నాటిఁక నేనియు మేలు భూవరా!

దుర్యో—(తనలో) వారలకును మాకును జన్మాంతరమున నేమోగాని యీజన్మమున మాత్రము సఖ్యముకుదుగదు. (ప్రకాశము) కానిండు పురికిం బోయి యిందుం గుఱించి యోచింతము. (అందఱును నిష్క్రమింతురు)

గద్య.

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వర విరచితం
బగు పాండవప్రవాసమ్మునందుఁ
సప్తమాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవప్రవాసము.

## అష్టమాంకము.

(అంత నర్జునుఁడును నుత్తరుఁడును బ్రవేశింతురు)

ఉత్త—బృహన్నలా! (నాలుక కఱచుకొని) ఇంద్రనందనా! ఈజయము నే నొనర్చినట్లు మాతండ్రిగారికిఁ దెలియఁ జేయింపు మంటివికదా? దానికిం గత మేమి?

అర్జు—ఏమనియా? కొమరుఁడు సంగర మ్మొనర్చ నేగె నని యాయన విని యుండి పదంపడి యొవరివలననో జయము కల్గినదన్న నంతగా సంతసింపఁడు. (చేయిసాఁచి) చూచితివా? యెట్లలంకరించిరో పట్టనము! (విని) ఉత్తరవిజయమంగళమని చాటింపు వినఁబడుచున్నది,

ఉత్త—(నవ్వి) పదంపడి దానికర్థము నిట్లు చెప్పుకో వలయును.

అర్జు—ఎట్లు?

ఉత్త—శ్రేష్ఠుఁడైన విజయుని సంబంధమగు శుభమని.

అర్జు—(పరికించి) కొల్వుకూటముదాఁపునకు వచ్చితిమి. (విని) ఏదో మీతండ్రిగారు బిగ్గరగా నుపన్యసించుచున్నారు.

(అంతట విరటుఁడును బ్రచ్ఛన్నవేషులగు పాండవులు నల్వురును బ్రవేశింతురు)

విర—(కోపముతో)

ఉ. గొల్లలువచ్చి నాకొమరు గొప్పదనంబు నుతింప నేను నూ
రెల్లను జాటఁ బంపఁ దగదే? యొక పేడికతమ్మునన్ జయా
భ్యుల్లసనంబు గల్గెనె? రిపుల్ రథసారథి కోహటింతురే?
నల్లవొ? యిట్టిమాట లనినన్ సహియింపను గాక? యింక నిన్.

ధర్మ—రాజా! కోపింపకుము.

క. కౌరవు లెక్కడ? మిగులఁగ, మారుఁడు పసితనమువాఁడు మనయుత్తరుఁ డ
ప్రారబ్ధసంగర విశే, షారూఢుం డేడ? గెలుచు టది యేడ? నృపా?

కావున నామాట విని బృహన్నలవిజయంబు చాటింప నంపుము.

ఉత్త—(విని) మన మొనర్చినకపటము మీయన్నగారికిని మాతండ్రిగారికిని గలహమున

కుఁ గారణం బగుచున్నయది. మన మిఁకఁ దడయఁ దగదు. పోయి యథార్థము నివేదింతము.

అర్జు—నీవు ముం దరుగుము నీవెనువెంటనే యేనును వచ్చెదను.

విరా—(కోపముతో)

క. పేడిం బొగడఁగ వలదన, నోడవు భయమింత లే దకో! నాయెడ, నీ
జాడ యెఱుఁగంగవచ్చెను, జూదము శిక్షింతునిను నసూయ యడంగన్.

(సారెగొని వేయును)

ద్రౌప—(పటాక్షేపముగా సైరంధ్రీవేషముతోఁ బ్రవేశించి) చీరచెఱఁగున రక్తముఁ దుడుచుట నటించును)

భీము—(క్రోధము సూచించును)

ఉత్త—(తత్తఱముగా వచ్చి) తండ్రీ! యెంతయనుచితము గావించితివి.

ఉ. అమ్మహనీయుఁ డీశ్వరని యాత్మఁ దలంచితి? ధర్మమూర్తి లో
క మ్మఖిలమ్ము నేలఁ గలకార్య విచక్షణుఁ డుత్తమోత్తముం
డిమ్మెయి ధిక్కరింతువె? శుభేచ్ఛులకున్ ద్విజవర్యరక్తపా
తమ్మది శ్రేయమే సకలధర్మవిధిజ్ఞుఁడ విట్లొనర్తువే?

విరా—(వినివిననియట్లు పట్టరాని సంతోషముతో)

ఉ. కౌరవసేన నొక్కఁడఁపఁ గల్గితి వెట్లు? కుమార! యాజిదు
ర్వారులు వార లప్పరశురామవిజేతపితామహుండు, మేల్
భారతవీరులన్ గెలిచి వచ్చితి వెంతయుఁ జాల? నేను స
త్కారము గంటిఁ బుత్రకులఁ గాంచినవారల కెల్ల మేటినై.

ఉత్త—తండ్రీ! పదంపడి సకలమ్మును దెలియనగుం గాని ముం దయ్యనఘుని వేఁడికొని సుప్రసన్నుం జేసికొనుము.

విరా—కుమారా! బృహన్నల యెక్కడ?

అర్జు—(సమీపించును.)

ఉత్త(గౌరవముతో) ఈయనయే.

విరా—(తనలో) ఇతఁడే బృహన్నల యెట్లగును. (సంశయముతో పరికాశము

ఉ. ఆతఁడు పేడి, యీతఁ డనఘాకృతిఁ బొల్చెడిశక్రపుత్రుమంతుఁ డ
త్యాతతపౌరుషంబునకు నాకృతియో యన నొప్పువాఁడు, ప్ర
ఖ్యాతగుణాకరుం డని మొగంబె తగం బలుకం దొడంగె నీ
కీతని సఖ్య మె ట్లొదవె? నేర్పడఁ జెప్పుము నాకుఁ బుత్రకా!

ఉత్త— ఈకథ్మను పిదప విస్తరించి వచించెద. ఇపుడు నూతనప్రాయముగా నిని మతి యొందునదింపక యస్మన్మహానుభావశరణంబు వేఁడికొనుము.

(పాండవులను ద్రౌపదిని గేల నిర్దేశించుచు)

ఉ. ఈయనఘుండు పాండుధరణీంద్రుని యగ్రతనూజుఁ, డాతఁ డ
త్యాయతశక్తి భీముఁ, డితఁ డర్జునుఁ, డయ్యనఘుల్ కవల్, సతీ
గేయచరిత్రి పాండుసుతగేహిని యీయమ యాజ్ఞసేని, వీ
రీయెడ గూఢవర్తనమెయిన్ జరియింతురు సత్యసంధులై.

విరా—(పశ్చాత్తాపముతో తనలో)

ఆ. వె. నను సుశర్మ పట్టుకొని రథమ్ముఁ బెట్టి, నంత గోవ నన్నయాజ్ఞఁ జేసి
విడువఁ జేసినట్టి వీరుండు భీమసే, నుండె సందియం బొకండు గలదె.

నిప్పునఁగప్పిన నిప్పుపగిదినున్న వీరలయెడఁ గడునవజ్ఞ సలిపితిని? యిందుకేమి నిష్కృతి? ఇట్లుగుఁగాక (ప్రకాశము) అనఘాత్మ? నన్ను క్షమించి నాయపరాధమును మఱవవలయు. (పాదములపైఁబడఁబోవును.)

ధర్మ—(పడకుండ లేవనెత్తి)

క నరపాల! యిందు నీత, ప్పరయఁగ లేశంబు గల్గదఖిలమ్మును న
క్కురునాథునిదురితమె నా, దురితమె కావలయు ద్యూతదోషంబగుటన్.

దౌవా—(ప్రవేశించి) జయము జయము దేవా! దుర్యోధన మహారాజుగారి యొద్దనుండి యెవరో యొకరాయబారి వచ్చి ద్వారమున నున్నాడు.

విరా—ప్రవేశపెట్టుము.

రాయ—(ప్రవేశించి నలు దెసలు దిలకించి) ఇందుధర్మరాజుగారెవరో నాకునొకింత తెలుపవలయు.

ఉత్త—(చేతితో) ఆయనయే (చూపును)

రాయ—(వినయముగా) అయ్యా? "మీతమ్ముఁడు ఫల్గుణుఁడు సమయభంగంబొనర్చెఁ గావునఁ దిరిగియు మీ రరణ్యమున యథాపూర్వమ్ముగ వసించి యజ్ఞాతవాసమ్ముఁ గూడ నాచరింపవలయును నఁట. ఈసంగతి మీతో మనవి చేసి మీయభిప్రాయమును దెలిసికొని ర" మ్మని మారాజుగారు నన్నుం బనిచిరి.

ధర్మ—(ధైర్యముగా) సమయభంగము లేశమునుగా లేదనియు, మాయర్జునుని మీరు గుర్తుపట్టుటకుఁ బూర్వదినముననే పదుమూఁడు వత్సరములు నిండెననియు, మీరాజుతో నామాటలుగా ముమ్మాటికిఁ జెప్పుము.

రాయ—చిత్తము (పోవుచుండఁగా)

భీమ—ఓయీ ! మాట.

ఉ. నిండెను వత్సరమ్ము లని నీపతితో నృపుఁ డాడినట్టి లు
ద్దండతఁ జెప్పి పిమ్మట నతం డది వెండియుఁ బృచ్ఛసేయ “ జా
ల్మాండ ? సుయోధనుండ ? యధముండ ? త్రయోదశవత్సరంబులే
నిండుట గాదు నిండె నఁట నీదగునాయువు ” నంచుఁ దెల్పుమీ.

ఇట్లుగూడఁ దప్పక చెప్పుదువుగాక.

ఉ. నిండెను నీదుపాపములు నిండె భవత్పరిపాలనంబును
న్నిండెను నీసహోదరులనిక్కులుం, బెక్కులు సెప్ప నేల తాఁ
బండె నజాతశత్రుని తపంబును ద్రోపది భాగ్యరేఖ భీ
ముండును దమ్ములుం బలుకఁ బూనిన యత్నము నంచుఁ దెల్పుమా.

అర్జు—నే నిట్లంటినని చెప్పుము.

ఉ. నిండినయాయువే మరల నీకు విరాటసుతుం డొసంగ లే
కుండిన బొమ్మబొత్తికల కుత్తరకై తలచీరఁ గోయుచో
దుండగు నెట్లుచంపినను దోసములేదని తోఁచికుత్తుకన్
ఖండన సేయ నిప్పటికి గాఁదగు నుత్తర ముత్తరక్రియన్.

ధర్మ—(శాంతముగా) ఓయీ ! వీరనుభవించిన కష్టంబు లట్లు వీరలం బ్రేరేపుచున్నవి.
తప్పక నావచనంబులు మాత్రము చెప్పుము. పొమ్ము.

రాయ—చిత్తము (నిష్క్రమించును.)

విరా—(వినయముగా) రాజేంద్ర ! నీ వీ సింహాసన మలంకరించి మీతమ్ములందఱి ను
చితరీతి నర్హాసనమ్ముల నుండంజేసి యింతవఱకు మీయెడ నేనొనర్చిన యపచా
రమ్ము మఱవ వలయు. (బలవంతముగా సింహాసనమ్మునఁ గూర్చుండఁబెట్టి భీమాదులఁ
గూడ నుచితాసనమ్ముల నలంకరింపఁజేసి ద్రోవదిదిక్కు) అమ్మా! పాంచాలరాజపుత్రి!

చ. వరవుఁడముం బొనర్చితివి వామవిలోచన ? మద్గృహమ్మునన్
సరిసరి ! యెంతదుష్కృతము సల్పితి మేమును మత్కుటుంబముం
గురుకులవర్ధనీ ! యనుఁగుఁగోడలిఁ గాఁగఁదనూజ నిత్తు న
త్తరన్, గ్రహించి యక్కతనఁ దప్పెడఁ జేయఁ దగమ్ము ! సోదరీ !

ఉ. దుష్టుఁడటంచెఱింగియు వధూమణి ? కీచకునింటికి న్ననున్
శిష్టచరిత్ర నంపిన కుశీల సుదేష్ణ మదీయభార్య యే

కష్టము నందనున్నదియొ ? కాఁగల కార్య మెవండెఱుంగు ? సం
తుష్టమనస్కవై శుభవిధుల్ ఘటియింపుము మాకు నెమ్మియిన్.

ద్రౌప—(గౌరవముతో) అన్నా ! నీతో వియ్యమందుట మాకుఁ బరమప్రియమే తప్పక నీకొమరితను మాసుభద్రకుఁ గోడలింగాఁ గైకొంటిని.

ధర్మ—(తనలో) అగును పాంచాలియూహ కడుఁ జక్కఁగా నున్నయది. ఆకన్నియ యభిమన్యునికే భార్యయగుట కడు నుచితము.

విరా—సోదరీ ! మీకుటుంబములో నెవరికేనియు నాకు సమ్మతమే. ఇప్పటికి నేను ధన్యుఁడను. (ధర్మజునిదిక్కు) రాజేంద్రా ! నేఁటి ఱేపట నీవివాహ మహోత్సవంబు సలక్షణంబుగా నడిపి నన్నుఁ గృతార్థునిం జేయఁగోరెద.

ధర్మ—అవశ్యమును నట్లేజరగును. దీనికింత నొక్కి చెప్పవలయునా ?

విరా—(భీమునిదిక్కు చిఱునవ్వుతో) బావా ? మహాసనమ్మునకుం దగిన మిమ్ము మహానసమ్మున నియమించి తాఱుమాఱొనర్చిన నన్ను మన్నింపవలయు (ధర్మజునిదిక్కు) సకలలోకధురంధరత్వము నహింపఁగల మీకు నేనింతకన్న నేమిప్రియమాచరింతును ! అయిన నిట్లగుఁగాక. (భరతవాక్యము.)

ఉ. ధర్మమునందు నీవలెనె తక్కునృపుల్ చరియింతురు గాక స
త్కర్మములందు నీవలెనె కర్మఠులెల్లఁ జరింతురు గాక నీ
పేర్మిసహోదరుల్ బలెనె పెద్దల బిన్నలు గారవింతురు గా
కోర్మిని నీసతిం బలెనె యుగ్మలు లెల్లనుగొందురుగావుతన్.

గద్య.

ఇది శ్రీకింకవీంద్రఘటాపంచానన విద్వత్కవి బాలక
లానిధి బాలసరస్వతీ శతావధాని తిరుపతివెంక
టేశ్వర ప్రణీతంబగు పాండవప్రవాసమ్ము
నందు సర్వంబును అష్టమాంకము.

సంపూర్ణము.

# శ్రీతిరుపతివేంకటేశ్వరులొనర్చిన తెలుఁగుపుస్తకములు.

| | | |
|---|---|---|
| 1 శ్రవణానందము. | ... ... ... | 0-10-0 |
| 2 పాణిగృహీత | ... ... ... | 0-13-0 |
| 3 లక్షణాపరిణయము. | ... ... ... | 0-6-0 |
| 4 రసికానందము. | ... ... ... | 0-1-6 |
| 5 శుకరంభాసంవాదము. | ... ... ... | 0-3-0 |
| 6 పాండవజననము. | ... | 0-9-0 |
| 7 పాండవప్రవాసము. | ... | 0-12-0 |
| 8 పాండవోద్యోగము. | ... | 0-10-0 |
| 9 పాండవవిజయము. | ... | 0-12-0 |
| 10 పాండవాశ్వమేధము * | ... | 0-12-0 |
| 11 సుకన్య | ... | 0-5-0 |
| 12 పండితరాజచరిత్ర. | ... | 0-10-0 |
| 13 మృచ్ఛకటిక | ... | 0-12-0 |
| 14 ముద్రారాక్షసము. | ... | 0-8-0 |
| 15 అనర్ఘరాఘవము. | ... | 0-8-0 |
| 16 దంభవామనము | .. | 0-10-0 |
| 17 బాలరామాయణము | ... ... ... | 1-0-0 |
| 18 బుద్ధచరిత్ర | ... ... ... | 0-10-0 |
| 19 వేంకటేశ్వరవిలాసము ( చెళ్లపిళ్ల వరసకవిరచితము. ) | ... | 0-10-0 |
| 20 పల్లెటూళ్లపట్టుదలలు ( చక్కనిప్రహసనము. ) | ... | 0-4-0 |
| 21 అపూర్వకవితావివేచనము ( స్కూలుపిల్లల ఫొటోసహితము ) | ... | 0-4-0 |
| 22 విక్రమాంకదే చరిత్ర ( వచనము ) | ... | 0-8-0 |
| 23 కామేశ్వరీశతకము ( సర్వార్థసంయుక్తము ) | ... | 0-2-0 |
| 24 శనిగ్రహము ( ప్రసిద్ధికెక్కినది ) | ... | 0-1-6 |
| 25 నానారాజసందర్శనము ( రాజులరికార్డు ) | ... | 1-0-0 |
| 26 శతావధానసారము | ... ... | 0-12-0 |
| 27 దేవీభాగవతము ( ప్రథమస్కంధము ) | ... | 0-10-0 |
| డిటో ( ద్వితీయస్కంధము ) | ... | 0-6-0 |
| డిటో ( తృతీయస్కంధము ) | ... | 0-12-0 |
| డిటో ( చతుర్థస్కంధము ) | ... | 0-10-0 |
| డిటో ( పంచమస్కంధము ) | ... | 0-11-0 |

(1–5 బ్రాకెట్)

(6–16:) ఈ 5 ను భారతనాటకములు

* 1911 సం॥ బియేకు పఠితము

6 మొ॥ 17 వ౦॥ గల
కునను నాటకములు

తిరుపతి వేంకటేశ్వరులు, శతావధానులు.

కాకినాడ, లేక, బందరు.

## గీరతామ్నాయము.

| | |
|---|---|
| 1 భాగము (అధిక ప్రసంగదమనము.) | 0—10—6 |
| 2. భాగము (గురుదక్షిణ) | 0— 8—0 |
| 3. భాగము (విగ్రహారాధనము.) | 0— 8—0 |
| ఈమూడు నొకసారికొనిన | 1— 4—0 |

## గుంటూరుసీమ.

| | |
|---|---|
| 1. భాగము (పూర్వరంగము) | 1— 0—0 |
| 2. భాగము (ఉత్తరరంగము.) | 1— 0—0 |
| 3. భాగము (వేమవరపుశతావధానము.) | 0—12—0 |
| 1. దేవీ భాగవతము (6 స్కంధము.) | 0—12—0 |
| 2. చంద్రప్రభ చరిత్ర. | 0— 8—0 |
| 3. ఎడ్వర్డు పట్టాభిషేక నాటకము. | 0— 6—0 |
| 4. అష్టకములు. | 0— 4—0 |
| 5. కాశీసహస్రము (సంస్కృతము.) | 0— 8—0 |

## ఇతరకృతములగు చిన్నగ్రంథములు.

| | |
|---|---|
| 1. బిడాలోపాఖ్యానము. | 0— 2—0 |
| 2. సంగదోషము. | 0— 2—0 |
| 3. కవితావివేచనము. | 0— 6—0 |
| 4. అత్యద్భుత విమర్శనము. | 0— 4—0 |
| 5. గురిగింజ. | 0— 1—0 |
| 6. సుమనోవతంసము. | 0— 1—0 |

## స్వకృతములగు చిన్నగ్రంథములు.

| | |
|---|---|
| 1. శృంఖలాత్రుటీకరణము. | 0— 6—0 |
| 2. గ్రామసింహము. | 0— 1—0 |
| 3. కవిసింహగర్జితములు. | 0— 1—0 |
| 4. వైరాగ్యశతకము (అప్పయదీక్షితకృత సంస్కృత శ్లోకసహితము. | 0— 2—0 |

పరా:—ఈపట్టికలో బొరపాటుగాబడిన "దంభవామనము" వెల 0-6-0 గాను దేవీభాగవత చతుర్థస్కంధము వెల 0-9-0 గాను ఎఱుంగఁదగు ఇంతేగాక వ్రాయఁబడియున్న దేవీభాగవత స్కంధములు 6 ను ఒకసారికొనువారికి రు 3-0-0 వెలకే యీయఁబడును.

ఇట్లు

తిరుపతి వెంకటేశ్వరులు, శతావధానులు.

కాకినాడ లేక బందరు.

# ఆర్యపుస్తకాలయము.

## రాజమహేంద్రవరము.

## SUPPLEMENT TO THE ISSUE.

మా కంపెనీలో వావిళ్ళ రామస్వామిశాస్త్రుల్లు అండు సన్సువారిచే ప్రకటింపబడిన సంస్కృతాంధ్ర గ్రంథములున్ను ఆనందాముద్రాక్షరశాలలో అచ్చుబడిన భారతాది యితరగ్రంథములున్ను, స్కూలుబుక్కులున్ను, నాటకములును, వచనకావ్యములును, యింకా యితరములైన పుస్తకములు దొరకును. అన్నియు వి. పి. పోష్టుద్వారా పంపబడును.

ఈక్రిందిధరలలో పోస్టేజీ చేరియుండలేదు. కొనువారే భరించవలయును.

| | |
|---|---|
| శ్రీమద్భాగవతము (శ్రీధరీయ వ్యాఖ్యానసహితము. ... | 8–0–0 |
| మాఘపురాణము ... ... | 1–8–0 |
| వ్రతచూడామణి క్యాలికో ... | 1–0–0 |
| వ్రతరత్నాకరం అరువ్రతములు | 0–6–0 |
| శ్రీమద్రామాయణః మూలంరఫ్ | 1–12–0 |
| డిటో గ్లేజు ... ... | 4–0–0 |
| సుందరకాండ తాత్పర్యం ... | 1–0–0 |
| డిటో మూలంచిన్నసైజు | 0–12–0 |
| భగవద్గీత టీకా తాత్పర్యం ... | 1–8–0 |
| డిటో తాత్పర్యంపట్టుబయిండు | 1–0–0 |
| డిటో తాత్పర్యం అట్టబయిండు | 0–6–0 |
| రఘువంశం అర్థం, ఆకాంక్ష, శబ్ద సమాస విగ్రహాలతో గ్లేజు ... | 5–0–0 |
| గురుబాలప్రబోధిక లింగాభట్టీయం | 2–8–0 |
| అమరంత్రికాండలుటీకా తాత్పర్యం | 1–4–0 |
| డిటో అట్టబయిండు ... | 0–14–0 |
| డిటో మూలం ... ... | 0–6–0 |
| నానార్థరత్నమాల ... ... | 0–12–0 |
| అధ్యాత్మరామాయణంటీకా తాత్పర్యసహితం 2 వాల్యూములు ... | 8–0–0 |
| డిటో మూలం చిన్నసైజు... | 0–12–0 |
| బాలామృతంఅట్టబయిండు... | 0–12–0 |
| డిటో గ్లేజు ... ... ... | 1–0–0 |
| ముహూర్తదర్పణం రఫ్ ... | 0–8–0 |
| డిటో గ్లేజు ... ... | 0–12–0 |
| జాతకచంద్రిక ... ... | 0–8–0 |
| నక్షత్రచూడామణి ... ... | 0–4–0 |

రఘువంశం అర్థం, అకారాంత్యం, రఫ్ 3-8-0
డిటో వ్యాఖ్య రఫ్ ... 0-8-0
డిటో గ్లేజు ... ... 0-12-0
కుమారసంభవము ... ... 0-10-0
మేఘసందేశం రఫ్ ... ... 0-4-0
డిటో గ్లేజు ... ... 0-6-0
తైత్తిరీయ స్మార్త బ్రాహ్మణ నిత్య
కర్మోపకము సస్వరము ... 1-4-0
డిటో కిత్తాకబైండు ... 1-8-0
సంధ్యావందనం సస్వరాంధ్రం 0-3-0
ఆబ్దీక మంత్రం సస్వరాంధ్రం... 0-12-0
రామబ్రహ్మమానసికపూజ 0-1-0
మృత్యుంజయమానసిక డిటో 0-1-0
దేవీఖడ్గమాల ... ... 0-1-0
ఇంద్రాక్షీ శివకవచము ... ... 0-1-0
పితృధర్పణము ... ... 0-1-0
మహాన్యాసము ... ... 0-5-0
రుద్రము పురుషసూక్తము వగైరాలు 0-2-0
ఋగ్వేదాహ్నికము ... ... 0-2-0
ఉత్తరగీత, సటీక, చిన్నసైజు 0-6-0
భర్తృహరి సుభాషితము, ఆంధ్ర
తాత్పర్యసహితం ... ... 0-12-0
డిటో డిటో క్యాలికో ... 1-0-0
శబ్దమంజరి ... ... 0-2-0
సప్తఋషిస్తోత్రం సటీక చిన్నసైజు 0-1-0
నవగ్రహస్తోత్రం ... ... 0-4-0
దేవీమానసికపూజ ... ... 0-1-0
పరమేశ్వరస్తోత్రకదంబం సుద్ధప్రతి 0-6-0
దేవీస్తోత్ర కదంబం ... ... 0-4-0

యజుర్వేద సంధ్యావందనం
పురుషసూక్తం, శ్రీసూక్తము,
ఆంధ్రటీకా తాత్పర్యసహితము
చిన్నసైజున మంచి కాగితముల
పైన ముద్రించినది ... 0-4-0
యాజుషపూర్వ ప్రయోగము
సస్వరము ... ... 1-8-0
స్మార్తానుక్రమణిక సస్వరము 2-8-0
డిటో కిత్తాక 2-12-0
కృష్ణకర్ణామృతం ఆంధ్ర టీకా
తాత్పర్యసహితం ... ... 1-4-0
నీతిశాస్త్రం ఆంధ్రతాత్పర్యము 0-2-0
ప్రాతస్స్మరణ ... ... 0-2-0
దేవీసప్తశతి చక్రాంకికూర్పు ... 0-5-0
మంత్రపుష్పము సటీక ... 0-1-0
సంధ్యావందన భాష్యం 0-9-0
దేవతార్చన చిన్నసైజు ... 0-1-0
సూర్య నమస్కారము 0-1-0
హరిమీడే స్తవము సటీక 0-3-0
సౌందర్యలహరి సటీక ... 0-3-0
బ్రహ్మమేధమంత్రము పంచాశతి
పత్తులు తైత్తిరీయం ... 0-4-0
మంత్రపన్నములుమూలం ... 0-3-0
ఆత్మబోధము సటీక ... 0-4-0
పుష్పబాణవిలాసం వ్యాఖ్య 0-2-0
శ్రీరామస్తవరాజము ... 0-1-0
ఆపస్తంభగృహ్యసూత్రములు 0-2-0
అధ్యాత్మరామాయణకీర్తనలు 0-6-0
బాలరామాయణం సటీక ... 0-2-0

| | | | |
|---|---|---|---|
| విష్ణుసహస్రనామము నామావళి | 0-6-0 | బృహత్స్తోత్రరత్నాకరం 1 భాగం | 1-8-0 |
| రామసహస్రనామం డిటో | 0-4-0 | డిటో 2 భాగం | 1-12-0 |
| శివ ... ... ... ... | 0-3-0 | డిటో 3 భాగం | 2-8-0 |
| అన్నపూర్ణ ... ... ... | 0-3-0 | శ్రీమన్మంత్రరత్నాకరం 1 భాగం | 4-8-0 |
| లక్ష్మి ... ... ... ... | 0-3-0 | శ్రీగాయత్ర్యనుష్ఠానతత్వప్రకాశిక | 1-4-0 |
| ఆంజనేయ ... ... ... | 0-3-0 | కాశీమజిలీకథలు 1 వ భాగము | 1-0-0 |
| సుబ్రహ్మణ్య ... ... ... | 0-3-0 | డిటో 2 వ భాగము | 1-0-0 |
| లలితాసహస్రనామము, త్రిశతి, | | డిటో 3 వ భాగము | 1-0-0 |
| పంచదశీస్తోత్రము వగైరాలు | | డిటో 4 వ భాగము | 1-8-0 |
| నామావళీసహితము, చిన్నసైజు | 0-8-0 | డిటో 5 వ భాగము | 1-8-0 |
| రామకర్ణామృతం ఆంధ్రటీకా | | ఉత్తరకాండానుబంధము | 0-8-0 |
| త్పర్యసహితము ... ... | 1-4-0 | శబ్దరత్నాకరము | 5-0-0 |
| చండికాస్తవం ... | 0-5-0 | శబ్దార్థచంద్రిక | 2-8-0 |
| ఆంధ్రశబ్దచింతామణి ... | 0-1-0 | లక్ష్మీనారాయణీయము | 4-0-0 |

## ఆంధ్రగ్రంథములు

| | | | |
|---|---|---|---|
| భారతము ఆదిసభాపర్వములు | | విజయవిలాసం | 0-4-0 |
| క్యాలికో బయిండు ... | 1-12-0 | డిటో క్యాలికో | 0-8-0 |
| అరణ్యపర్వము ... | 1-12-0 | డిటో సటీక | 1-0-0 |
| విరాటోద్యోగ పర్వములు | 1-12-0 | సారంగధరపద్యకావ్యం సటీక | 0-12-0 |
| భీష్మద్రోణపర్వములు ... | 1-12-0 | శ్రీరామచరిత్ర బమ్మెర పోతనా | |
| కర్ణ శల్య సౌప్తిక స్త్రీపర్వములు | 1-12-0 | మాత్యప్రణీతము | 0-8-0 |
| శాంతిపర్వము ... | 1-12-0 | నీలాసుందరి పరిణయం | 0-4-0 |
| తక్కినపర్వములు ... | 1-12-0 | పారిజాతాపహరణం | 0-4-0 |
| ఆంధ్రభారతము సంపూర్ణప్రతి | | డిటో గ్లేజు | 0-6-0 |
| మూడు వాల్యములు ... | 11-8-0 | డిటో | 0-8-0 |
| భాస్కరరామాయణం ... | 2-8-0 | నర్సభూపాలీయం | 0-8-0 |
| భాగవతము | 8-0-0 | డిటో క్యాలికో | 0-12-0 |
| భాగవతం గ్లేజు ... | 4-0-0 | రుక్మిణీ పరిణయం | 0-6-0 |

| | | | |
|---|---|---|---|
| డిటో కాండువాల్యములు ... | 4-12-0 | అనిరుద్ధ చరిత్ర | 0-8-0 |
| డిటో కాండువాల్యములు అత్యుత్తమ ప్రతి ... | 5-8-0 | డిటో క్యాలికో | 0-12-0 |
| ఆంధ్రరామాయణం వావిలకొలను సుబ్బారావు గారిది ... | 4-8-0 | రాజశేఖర విలాసం | 0-8-0 |
| | | ప్రభావతీ ప్రద్యుమ్నం | 0-8-0 |
| ఉత్తరరామాయణము రఫ్ ... | 1-0-0 | డిటో క్యాలికో | 1-0-0 |
| డిటో గ్లేజు క్యాలికో ... | 1-8-0 | రామాభ్యుదయము | 1-4-0 |
| డిటో ఉత్తమ ప్రతి ... | 2-8-0 | డిటో క్యాలికో | 1-8-0 |
| రంగనాధ రామాయణం ... | 2-8-0 | అచ్చ తెనుగు రామాయణము | 1-4-0 |
| వసుచరిత్ర ... | 2-8-0 | డిటో క్యాలికో | 1-8-0 |
| మనుచరిత్ర ... | 1-8-0 | శృంగార నైషధం | 0-10-0 |
| కళాపూర్ణోదయం ... | 1-8-0 | పంచతంత్రం నారాయణకవి | 0-12-0 |
| రాఘవపాండవీయం ... ... | 1-8-0 | ఆంధ్రభాషార్ణవము | 0-12-0 |
| అప్పకవీయం స్లిప్ ... | 1-4-0 | ప్రహ్లాదచరిత్ర | 0-2-0 |
| డిటో క్యాలికో ... | 1-10-0 | రుక్మిణీ కళ్యాణం సటీక | 0-3-0 |
| హరిశ్చంద్రోపాఖ్యానం ... | 0-8-0 | డిటో క్యాలికో | 0-8-0 |
| డిటో క్యాలికో ... | 0-12-0 | గజేంద్రమోక్షం సటీక | 0-3-0 |
| రసికజన మనోభిరామం | 0-8-0 | డిటో క్యాలికో | 0-8-0 |
| డిటో క్యాలికో | 0-12-0 | మదాలస | 0-10-0 |
| రంగరాయచరిత్ర | 0-8-0 | సుజనరంజని | 0-6-0 |
| డిటో క్యాలికో | 0-12-0 | ఐవన్హో | 0 6 0 |
| కుచేలోపాఖ్యానం సటీక | 0-4-0 | పంచతంత్రం | 0 6 0 |
| భోజరాజీయం | 1 0 0 | పున్నాభాయి | 0 8 0 |
| డిటో ఘుట్టుప్రభుకృతము | 0-6-0 | హేలావతి | 0 4 0 |
| నలోపాఖ్యానం సటీక | 0-6-0 | ప్రభావతి | . 4 0 |
| మొల్లరామాయణం | 0-8-0 | సౌందర్యతిలక | 1 0 0 |
| బాలవ్యాకర్ణం | 0-12-0 | హేమలత | 0 8 0 |
| సులక్షణసారం | 0-8-0 | అహల్యాభాయి | 0 8 0 |
| డిటో క్యాలికో | 0-12-0 | రామచంద్రవిజయం | 0 8 0 |

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రభాషాసంగ్రహం, శేషం | | రాజస్థానకథావళి 1 భాగం | 0 12 0 |
| సాంబనిఘంటు సటీక | 0-12-0 | డిటో 2 భాగం | 0 12 0 |
| వేమనపద్యములు | 0-4-0 | మహాపురుషుల జీవితం 1 భాగం | 0 12 0 |
| డిటో అట్టబయిండు | 0-8-0 | డిటో 2 భాగం | 0 10 0 |
| డిటో బ్రవునుదొరగారి యింగ్లీషు | | డిటో 3 భాగం | 0 12 0 |
| తర్జుమా | 1-0-0 | కళావతీ కళ్యాణం | 0 12 0 |
| సుమతిశతకం సటీక | 0-2-0 | సునీతీదేవి చరిత్ర | 0 4 0 |
| కుక్కుటేశ్వరశతకం | 0-2-0 | సుమిత్రచరిత్ర | 0-4-0 |
| భాస్కరశతకం సటీక | 0-3-0 | మహాపతివ్రతలచరిత్ర 8భాగములు | 1-0-0 |
| మాతృశతకం | 0-1-0 | చంద్రమతి చరిత్ర | 0 5 0 |
| మానసబోధశతకం సటీక | 0-3-0 | సత్యవతి చరిత్ర | 0 5 0 |
| శ్రీరామలింగేశశతకం | 0-2-0 | హరిదాసి | 0 3 0 |
| కవిచౌడప్పశతకం | 0-2-0 | జీవనవేదం | 0 5 0 |
| కుమారీశతకం సటీక | 0-3-0 | రాజరామమోహనరాయలువారి | |
| నృసింహశతకం | 0-2-0 | సందేశం | 0 1 0 |
| శ్రీకాళహస్తీశ్వరశతకం | 0-1-0 | టిప్పుసుల్తాను | 1 4 0 |
| చంద్రశేఖరశతకం | 0-1-0 | రామాయణ సారం | 0 12 0 |
| దాశరథీశతకం | 0-4-0 | బ్రహ్మవిద్యాదర్పణం | 1 0 0 |
| భోగినిదండకం | 0-1-0 | కవిజీవితములు గురజాడ శ్రీరామ | |
| శ్రీశంకరాచార్యచరిత్ర పటముతో | 0-2-0 | మూర్తిగారు | 2 8 0 |
| దాదాభాయి నౌరోజీచరిత్ర | 0-1-0 | ఆంధ్రకవులచరిత్ర కం॥ వీ॥ | 3 0 0 |
| వివేకానందస్వామి జీవితం | 0-1-0 | శ్రవణానందం తి॥ వేం॥ | 0 10 0 |
| శ్రీరామకృష్ణ పరమహంసజీవితం | 0-2-0 | పాణిగృహీత | 0 13;0 |
| అనీబిసెంటు దొరసానిగారిజీవితం | 0-1-0 | నానారాజసందర్శనం | 1 0 0 |
| శ్రీబాలగంగాధరతిలకుచరిత్రం | 0-2-0 | ముద్రారాక్షసం | 0 8 0 |
| సూరత్తుకాంగ్రెస్సు | 0-2-0 | మృచ్ఛకటిక | 0 12 0 |
| రామదాసు చరిత్రం | 0-10-0 | పండితరాయచరిత్ర | 0 10 0 |
| ఆనందమఠ నావలు | 0-12-0 | మాధవీలత | 1 5 0 |
| తారాభాయి డిటో | 0-12-0 | మనోరమ | 1 5 0 |

| | | | |
|---|---|---|---|
| మనోహర డిటో | 0-12-0 | ప్రతాపరుద్రీయం నాటకం | 1 0 0 |
| శ్రీ సీతారామ డిటో | 1-0-0 | సత్యహరిశ్చంద్ర | 0 8 0 |
| పాండవజననం తి॥ వేం॥ | 0 8 0 | [illegible] | 0 5 0 |
| పాండవప్రవాసం డిటో | 0 12 0 | శాకుంతల | 0 12 0 |
| పాండవ విజయం | 0 12 0 | [illegible] నాటకము | 0 10 0 |
| పాండవాశ్వమేధము | 0 12 0 | [illegible] | 0 14 0 |
| పాండవోద్యోగము | 0 10 0 | [illegible] | 0 10 0 |
| లీలావతీ నాటకం | 0 8 0 | [illegible] | 0 8 0 |
| విషాద సారంగధర ధ॥ [illegible] | | [illegible] | 1 0 0 |
| చార్యులుగారు | 1 4 0 | [illegible] | 0 5 0 |
| చిత్రనళీయం | 1 4 0 | హరిశ్చంద్ర [illegible] ప్రథమభాగం | |
| గయోపాఖ్యానం | 0 8 0 | [illegible] గారిచే | |
| ప్రసన్నయాదవం | 0 8 0 | [illegible] | 0 12 0 |
| పారిజాతాపహరణం | 0 8 0 | [illegible] | 0 2 0 |
| అభినవరాఘవము | 0 8 0 | [illegible] | |
| వీరమతి [illegible] గారు | 0 10 0 | [illegible] 1-8 భాగములు | 1 12 0 |
| పుష్పవేణి | 0 10 0 | డిటో 2 భాగం | 1 0 0 |
| రుక్మిణీకళ్యాణం | 0 8 0 | డిటో 4 భాగం | 1 0 0 |
| బాలవితంతు విలాపం | 0 4 0 | డిటో [illegible] భాగం | 0 10 0 |
| స్త్రీధర్మబోధిని | 0 4 0 | యుక్తిచింతామణి | 1 0 0 |
| స్త్రీనీతి కథామంజరి | 0 3 0 | [illegible] శిరోమణి | 1 0 0 |
| రాజశేఖర నోవలు | 0 3 0 | శ్రీయోగివాశిష్ఠసారం | 0 8 0 |
| లలిత | 0 3 0 | సుజ్ఞాన దీపిక | 0 12 0 |
| వీరమతి చక్రనికథ | 0 3 0 | [illegible] | 0 3 0 |
| ద్రౌపది చరిత్ర | 0 3 0 | కపిలసూత్రం | 0 2 0 |
| సీతాదేవి చరిత్ర | 0 4 0 | రామకృష్ణ [illegible] కావ్యం | 0 4 0 |
| పుష్పవేణికథ | 0 1 0 | ఆనందలహరి | 0 4 0 |
| సీతాజననం | 0 1 6 | మాధవనిధానం | 2 8 0 |
| ధనాభిరామం నాటకం | 0 8 0 | గజేంద్రచింతామణి | 2 4 0 |

| | |
|---|---|
| ఉషాపరిణయం | 0 8 0 |
| కన్యాశుల్కం | 0 12 0 |
| రోహిణీసుధాకరవిజయం | 0 12 0 |
| రుక్మాంగద | 1 0 0 |
| బొబ్బిలియుద్ధనాటకం | 0 12 0 |
| పేష్వానారాయణరావు | 0 8 0 |
| విజయబొబ్బిలి. | 0 8 0 |
| జాతకఫలమణిమంజరి 1 భాగం | 0 12 0 |
| మార్చిలుబయుండు | 0 14 0 |
| క్యాలికో | 1 0 0 |
| డిటో 1 పార్టు | 1 4 0 |
| డిటో ఇంగ్లీషు | 0 14 0 |
| వీర్యనష్ట సుఖరోగ చికిత్సాసారం | 1 0 0 |
| కలభాషిణి (చక్రవర్తి నాటకము) కళాపూర్ణోదయము ... కథ 1909 సం॥రం బి. రమే ... శతకము | 0 12 0 |
| వేణీసంహారము (క్రొత్తగా తెనిగించినది) | 0 12 0 |
| బొబ్బిలియుద్ధనాటకము (ప...) | 0 12 0 |
| ప్రద్యుమ్నోపాఖ్యానము (శృంగార ప్రబంధము) | 0 12 0 |
| ఏకావళీ పరిణయము (శృంగార ప్రబంధము) | 0 12 0 |
| గౌతమీ మహాత్మ్యము | 0 8 0 |
| ఆనందోదయము (అచ్చ తెలుగు కావ్యము) | |
| ఆంధ్రవిక్రమోర్వశీయ విమర్శనము | 0 4 0 |
| ఆంధ్ర వేణీసంహార విమర్శనము | 0 4 0 |
| పంచశిఖివివేక సంవాదం | 0 1 0 |
| ఘటికాచల మహాత్మ్యము (తెనాలి రామలింగకవి విరచితము) | 0 8 0 |
| వెంకటేశ్వరీయము (తిరుపతికథ) | |
| కాళహస్తీశ్వర శతకము | 0 1 0 |
| కనకగిరి (నిరోష్ఠ్యపద్యకావ్యము) | 0 8 0 |
| ప్రాంపతీచరిత్రము (వచనకావ్యము) | |
| కీర్తికాంత స్వయంవరము (పద్యము) | 0 5 0 |
| సత్యనారాయణవ్రతోపాఖ్యానము | 0 2 0 |
| సావిత్రీచరిత్రము (మంచికావ్యము) | |
| గజేంద్రమోక్షము (పద్యము) | |
| గృహవ్యావహారము (డిటో) | |
| శ్రీకృష్ణలీలావిలాసము (శృంగారరసము) | 0 4 0 |
| చంద్రాలోకము | 0 2 0 |
| రఘునాథీయము | 0 2 0 |
| కాళిదాస కేరళీ జ్యోతిష గ్రంథం | 0 8 0 |

అచ్చులోనున్నవి.

1 తెనాలి రామకృష్ణచరిత్రము
2 కాళిదాస విలాసము
3 పతివ్రతల చరిత్రము

| | |
|---|---|
| గౌరాంగచరిత్ర 1 భాగం | 1 4 0 |
| రామకృష్ణ పరమహంస పద్యకావ్యం | 0 8 0 |
| స్వయంపాకం | 0 8 0 |
| భక్తియోగము | 1 8 0 |
| కుకారామ్ | 0 8 0 |
| ఆబ్రహాంలింకను | 0 12 0 |
| హిందూమహాయుగము | 1 0 0 |

| | |
|---|---|
| మేఘసందేశము | 1 8 0 |
| రఘువంశము, 6 సర్గలు | 1 8 0 |
| కుమారసంభవము ,, | 1 8 0 |
| అమరుకము—శృంగారలక్ష్యము | 0 12 0 |
| పుష్పబాణవిలాసము ,, | 0 8 0 |
| భర్తృహరిశతకత్రయము—సం. వ్యాఖ్య, తె. సంపూర్ణటీక, లక్ష్మణకవి పద్యములును | 1 8 0 |
| హితోపదేశము—తెనుగు తర్జుమాతో | 1 0 0 |
| పంచతంత్రము—మూలమాత్రము | 1 4 0 |
| దశకుమారచరిత్రం—మూలమాత్రము | 1 0 0 |
| ,, తెనుగుతర్జుమాతో | 1 12 0 |
| విక్రమార్క—చరిత్ర—మూలమాత్రము | 0 8 0 |
| ,, తె. టిప్పణము, తెనుగు తర్జుమాతో | 0 12 0 |
| భోజచరిత్ర—మూలమాత్రము | 0 8 0 |
| ,, తె. టిప్పణము తెనుగు తర్జుమాతో | 1 0 0 |
| బిల్హణచరిత్ర—తె. సంపూర్ణటీక | 0 4 0 |
| రసమంజరి—శృంగార విస్తరము తె. సంపూర్ణటీక | 0 12 0 |
| ప్రియదర్శికా నాటిక—సం. టిప్పణము తె. సంపూర్ణటీక, తె. తర్జుమాయు, పద్యములును | 0 8 0 |
| శబ్దమంజరీతిజంతమంజరులు—ఆంధ్ర వివరణ సమేతము | 0 4 0 |

| | |
|---|---|
| ఆణువ్రతముల కల్పములు | 0 4 0 |
| అమరము పెద్దయక్షరములు, మూలము | 0 4 0 |
| విష్ణుసహస్రనామములు మొదలైనవి | 0 4 0 |
| జీవశాస్త్రము | 1 8 0 |
| రాణీసంయుక్త | 0 12 0 |
| మహమ్మదీయమహాయుగము | 1 12 0 |
| పదార్థవిజ్ఞానశాస్త్రము | 1 5 0 |
| రసాయనశాస్త్రము | 1 4 0 |
| ఆంధ్రులచరిత్ర (మొదటిభాగము) | 1 4 0 |
| విమలాదేవి | 1 2 0 |
| కలరా | 0 6 0 |
| ప్రకృతి శాస్త్రముల ప్రథమ పాఠములు | 1 10 0 |
| భౌతికశాస్త్రప్రథమపాఠములు | 0 9 0 |
| రా. బ. క. వీరేశలింగముగారి స్వీయచరిత్రము | 1 8 0 |
| భౌతికశాస్త్రము | 1 8 0 |
| ఢిల్లీదర్బారు | 1 8 0 |
| దుర్గేశనందని | 1 0 0 |
| వసుమతీవసంతము | 1 8 0 |
| లలితచంద్రహాసము | 0 14 0 |
| మృణాళి | 1 5 0 |
| సీతారామ | 1 8 0 |
| నూర్జహాను | 1 8 0 |
| రాజసింహ | 1 8 0 |

వలయువారు,

ఆర్యపుస్తకాలయము; రాజమహేంద్రవరము.

అని వ్రాసుకొనవలయును.

శ్రీ చింతామణిముద్రాక్షరశాల.—రాజమహేంద్రవరము.